# ప్రాథమిక విద్యలో డిప్లమా (D.El. Ed)

**కోర్సు - 503**

# ప్రాథమిక స్థాయిలో భాషాధ్యయనం

**ఖండం-3**

## తరగతిగదిలో భాషాభ్యసనం

**జాతీయ సార్వత్రిక విద్యా సంస్థ**

A-24/25, ఇన్‌స్టిట్యూషన్ ఏరియా, సెక్టార్-62, నోయిడా

గౌతమ బుద్ధ నగర్, ఉత్తరప్రదేశ్- 201309,

వెబ్‌సైట్ : www.nios.ac.in

# ఖండం-3
# తరగతిగదిలో భాషాభ్యసనం

**ఖండము - భాగాలు**


భాగం - 7 : సాహిత్యం, భాష

భాగం - 8 : తరగతి గదిలో భాషాబోధనా పద్ధతులు

భాగం - 9 : విద్యా సామాగ్రి : కొన్ని కొత్త పరిమాణాలు

భాగం - 10 : మదింపు

## విషయాలు


| క్రమ సంఖ్య | భాగం పేరు | పేజీ నెంబరు |
|---|---|---|
| 1. | భాగం - 7 : సాహిత్యం, భాష | 1 |
| 2. | భాగం - 8 : తరగతి గదిలో భాషాబోధనా పద్ధతులు | 21 |
| 3. | భాగం - 9 : విద్యా సామాగ్రి : కొన్ని కొత్త పరిమాణాలు | 50 |
| 4. | భాగం - 10 : మదింపు | 70 |

నోట్స్

## భాగం - 7 : సాహిత్యం, భాష

**నిర్మాణం**


7.0 పరిచయం

7.1 అభ్యసన లక్ష్యాలు

7.2 సాహిత్య పరికరాలు

7.3 భాషా బోధనలో సాహిత్యం పాత్ర

7.3.1 సాహిత్యం అంటే ఏమిటి?

7.3.2 సాహిత్య రూపాలు

7.3.3 భాషా బోధనలో సాహిత్య ఉపయోగం, చారిత్రక దృష్టి కోణం

7.4 సాహిత్య బోధనా లక్ష్యాలు

7.4.1 తరగతి గదిలో రకాలు

7.4.2 ప్రథమ భాష, ద్వితీయ భాష తరగతిగది

7.4.3 సాహిత్యం ద్వారా వివిధ నైపుణ్యాల అభివృద్ధి

7.5 సాహిత్యం - రకాలు

7.5.1 ప్రాథమిక, ప్రాథమికోన్నత తరగతిలో రూపాలు

7.5.2 తరగతి గదిలో సాహిత్య రూపాలను ఎలా ఉపయోగించాలి

7.5.3 తరగతి గదిలో సమస్యలు

7.6 సారాంశం

7.7 సంప్రదింపు గ్రంథాలు

7.8 భాగాంత అభ్యాసం


## 7.0 పరిచయం

ఈ భాగంలో భాష నేర్చుకోవడంలో సాహిత్యం యొక్క పాత్రను గురించి తెలుసుకుంటాము. పాఠశాలలో, తరగతి గదిలో సాహిత్యం ప్రత్యేక ప్రాథమిక అంశంగా పరిగణించబడుతుందనే విషయాన్ని వివరించడం జరిగింది. భాషకు సంబంధించిన పాఠ్యాంశంలో సాహిత్యం ముఖ్యమైన అంశంగా వివరించారు. కథలు, కవిత్వం, వ్యాసాలు అన్ని పాఠ్యపుస్తకాలలో ఉన్నప్పటికి, సాహిత్యం యొక్క

నోట్స్

ప్రాముఖ్యత ఎంత అనేది వివరించండం జరిగింది. భాషలో సాహిత్యం ముఖ్య పాత్రను పోషిస్తుంది. సాహిత్యం అంటే ఏమిటి? సాహిత్యంను పిల్లలు తరగతి గదిలో ఎలా ఉపయోగించాలో, ఏ లక్ష్యాలను వివరిస్తుందో చక్కగా వివరించడం జరిగింది.

## 7.1 అభ్యసన లక్ష్యాలు

- సాహిత్యంలోని రకాలు, రూపాల గురించి వివరించబడుతుంది.
- భాషా స్వాధీనంలో సాహిత్యం యొక్క పాత్రను విశ్లేషించగలుగుతారు.
- ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయిలో సాహిత్యం యొక్కఎంపిక గురించిన అవగాహన పెంపొందించగలుగుతారు.
- సాహిత్య బోధనలో ఎదుర్కొనే సమస్యలను గుర్తించగలుగుతారు.
- సాహిత్య బోధనలో ఉపాధ్యాయుని పాత్రను వివరించగలుగుతారు.

## 7.2 సాహిత్య పరికరాలు

సాహిత్యంలో ఉపయోగించే భాష, మనం సాధారణంగా వాడే భాషకు పూర్తిగా భిన్నంగా ఉంటుంది. ఎందుకంటే ఇది వివిధ రకాలైన సాహిత్యం, సౌందర్య పరికరాలను వాడుతూ భాషలో సాహిత్యం యొక్క ఆవశ్యకతను వివరించడం జరిగింది. ఇక్కడ మనం కొన్ని సాహిత్య పరికరాల గురించి చర్చిద్దాం.

1. **ఉపమానం :** కొన్ని ప్రత్యేక నాణ్యత గల విషయాల లక్షణాలను పోల్చడానికి ఉపమానంను వాడతారు. ఉపమానం అనేది 4 అంశాలను కల్గి ఉంటుంది. X, Y, Z మరియు అనుసంధాన మూలకం అనే 4 అంశాలను కల్గి ఉంది. ఉదాహరణకు "ఆమె ముఖం చంద్రుని వలె అందంగా ఉంది. ముఖం X, చంద్రుడు Y, అందం Z, వలె అనేది అనుసంధాన మూలకంగా వివరించడం జరిగింది.

2. **రూపకాలంకారం :** రూపకాలంకార ముఖ్య ఉద్దేశ్యం ఒక వస్తువును సంబంధం లేని మరో వస్తువులో గుర్తించడం. ఉదాహరణకు (ఎ) ఒంటెలు ఎడారులలో కనిపిస్తాయి. (బి) ఒంటె ఎడారి ఓడ. (ఎ) లో ఏ రూపకం కనబడదు కాని (బి) లో మనకు ఒక రూపకం ఉంటుంది. అదే ఒంటెను ఎడారితో పోల్చడం అంటే మన మనస్సు ఒంటెను ఎడారితో పోల్చడం జరిగింది. సముద్రంలో ఉండే ఓడను ఎడారిలో ఉండే ఒంటె పాత్ర పోషిస్తుందని ఇక్కడ వివరించడం జరిగింది.

3. **అనుప్రాసలు :** పద్యభాగం లేదా గద్యభాగంలోని ఒక వాక్యంలో మరల మరల వచ్చు హల్లు లేదా అచ్చు శబ్దాన్ని పునారవృతం అయ్యేలా చేసేవి అనుప్రాసలు. ఉదాహరణకు "నేను ఆలోచిస్తున్నాను, నేను అనుకుంటున్నాను, ఇది ఎవరి కలప" అనే దానిని హిందీలో అయితే

"జోగి జంగిల్ జాతే జాతే జగ్ సే జాతా రహా"!

4. **వ్యంగ్యం :** వ్యంగ్యం అనేది X చేత చెప్పబడే Y క్లిష్టతను సూచిస్తుంది. ఒక వ్యక్తి మరోక వ్యక్తిని గాయపరచడానికి లేదా వారికి హాని కల్గించడానికి ఉపయోగిస్తారు. ఉదాహరణకు మీ డ్రైవర్‌ను "మీరు" అని సాధారణంగా పిలువవచ్చు. కాని మీరు మీ డ్రైవర్‌ను "సర్" లేదా "మిస్టర్" అని సంబోధిస్తే అక్కడ వాస్తవానికి భిన్నంగా, వ్యంగ్యంగా సంబోధించడాన్ని సూచిస్తుంది.

5. **పరోక్షం/సూచితం :** మనం మాట్లాడేటప్పుడు లేదా రాసేటప్పుడు మరొకరు, అంటే, సమాన నాణ్యత గల విషయాలతో, అంశాలతో పోల్చడం లేదా చెప్పడం. ఉదాహరణకు "అమిత్ సర్దార్ పటేల్ లాగా బలవంతుడు" అంటే ఇక్కడ "అమిత్ బలవంతుడు" అని కాదు అర్థం, "సర్దార్ పటేల్ లాగా మంచి నాయకుడు" అని అర్థం.

6. **అతిశయోక్తి :** ఒక విషయానికి లేదా ఒక అంశానికి సంబంధించిన విషయాలను కవులు, రచయితలు ఎక్కువ చేసి చెప్పడాన్ని అతిశయోక్తిగా చెప్పవచ్చు. ఉదాహరణకు "ఆ సన్యాసి కొండలు అంత పురాతనమైనవాడు". ఇక్కడ సన్యాసికి కొండలకి ఎలాంటి సంబంధం లేదు. కాని కొండలను సన్యాసితో పోల్చి చెప్పడం జరిగింది.

7. **ప్రాస :** ఒకేలా ఉండే శబ్ధాలని వివిధ వరుసల్లో మరల మరల పునరావృతం అవడాన్ని ప్రాస అంటారు. ఉదాహరణకు ఆంగ్లంలో షేక్స్‌పియర్ రచించిన "సానెట్ XVIII"కు ఈ క్రింది అనువాదం

   వేసవితో నిన్ను నేను పోల్చుకోనా!

   నీవు మరింత సుందరం మరియు సమశీతోష్ణివి

   మే మాసంలోని వేడి గాలులు నన్ను తాకేనా!

   వేసవి రోజుల్లో పగటి సమయం ఎక్కువ ఉండేనా!

8. **మూర్తిమత్వం :** కవులు, రచయితలు ప్రకృతిని గురించి, జంతువుల గురించి, మానవుల గురించి, ఒక ప్రత్యేక ప్రభావాన్ని వివరించడం జరిగింది. ఉదాహరణకు, ఒక కవి ఇలా చెప్తున్నాడు "గాలి నిలబడి నన్ను అడిగింది" అంటే ఇక్కడ "గాలి బలమైనది"గా కవి వర్ణించడం జరిగింది.

9. **చిహ్నాలు :** X, Y అనేవి ఉన్నచో X అనేది 'పావురం' Y అనేది 'శాంతి' పావురాన్ని శాంతికి చిహ్నంగా చెప్తాము. అలాగే 'ఆడమ్ అండ్ ఈవ్' విషయంలో ఆపిల్‌ను చెడుకు చిహ్నంగా వాడతారు.

మీరు ఒక పద్యాన్ని గాని, కథను గాని చదువుతున్నపుడు, ఏఏ సాహిత్య పరికరం ఎలా ఉపయోగపడుతుందో, సాహిత్య పరికరాల ప్రభావం చదివే వ్యక్తిపై ఎలాంటి ప్రభావాన్ని చూపుతుందో పరిశీలించవచ్చు.

నోట్స్

**మీ ప్రగతిని పరీక్షించుకోండి - 1**

1. చిహ్నం, ఉపమానం, రూపకం మధ్య వ్యత్యాసాలను తెల్పండి?

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

2. క్రింది వాటిలో ఏవి రూపకానికి సంబంధించినవి, ఏవి కావో, పరిశీలించండి?

(ఏ) నా ప్రేమ ఎరుపు గులాబిలా ఉంది.

(బి) ఆమె నవ్వు మోనాలిసాలా చాలా అందంగా ఉంది.

(సి) జీవితం ఒక పోరాటం.

(డి) అతడు మొదటి రెండు ఆటలను గెలిచాడు కాని మూడవది ముంచేసింది.

(ఇ) వారి తల్లి బలానికి స్థంబంలా నిలబడింది.

(ఎఫ్) ఆమె ఒక స్థంబంలాగా స్థిరమైనది.

(జీ) ఆమెకు గణితశాస్త్రంలో ప్రావీణ్యత ఉంది, కాని భాషలో లేదు.

3. మీరు చదివిన పద్యాల నుండి వ్యక్తిత్వానికి సంబంధించిన ఉదాహరణలు ఇవ్వండి?

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

4. మీరు చదివిన ఆంగ్ల/హిందీ కవిత యొక్క ప్రాసతో కూడిన విధానాన్ని వివరించండి.

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

5. "సరస్సు" మరియు "అదృష్టం" ఇవి ఆంగ్లంలో సమ ఉచ్చారణ గల పదాలు, ఇలాంటి మరిన్ని ఉచ్చారణ గల పదాల జతలను గురించి ఆలోచించండి?

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

6. స్ట్రాంగ్ మరియు స్ట్రింగ్ హల్లులను ప్రదర్శిస్తుంది. బ్లాంక్ మరియు థింక్ కూడా హల్లులను ఉచ్ఛరిస్తుంది. ఇలాంటి మరో మూడు ఉదాహరణలను తెల్పండి?

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

7. "నీలం నీకు నచ్చిందా" అనే వాక్యంలో వైరుధ్యం ఉందా? లేదా ప్రతిరూపం ఉందా? సరియైన ఎంపికను ఎంచుకోండి.

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

## 7.3 భాషా బోధనలో సాహిత్యం పాత్ర

### 7.3.1 సాహిత్యం అంటే ఏమిటి?

భాషకు సంబంధించిన సాధారణ పదాలను భావ వ్యక్తీకరణతో తెలిపేదే సాహిత్యం. చరిత్ర, భూగోళం, విజ్ఞానశాస్త్రం వంటి విషయాల అంశాలను బట్టి విషయం యొక్క సాహిత్యం మారుతూ ఉంటుంది. ఉదాహరణకు "వంట చేయడం" అనే అంశం ఉంది. దానికి ఒక ప్రత్యేక సాహిత్యం ఉంటుంది. ఒక ప్రత్యేక వంటకాన్ని ఎలా చేయాలి అనేది ప్రత్యేకమైన దశలలో వివరించవచ్చు. అంటే విషయాలకు అనుగుణంగా సాహిత్యం మారుతూ ఉంటుంది.

మనం భాషలో ఉపయోగించే సాహిత్యం చాలా భిన్నమైనది, వైవిధ్యమైనది. భాషలో ఉండే సాహిత్యంలో ఎక్కువ శ్రద్ధ చూపించవలసిన అవసరం ఉంటుంది. అంటే సాహిత్యంతో పదాలకు సంబంధించిన అర్థం అనేది సరళంగా ఉండదు. ఇది కళాత్మకమైనదిగా ఉంటుంది. ఏ భాషకు సంబంధించిన సాహిత్యం అయినా సమాజానికి సమకాలీన అంశాలను ప్రతిబింబించేలా ఉంటుంది. సాహిత్యం, పద్యం, నవల, నాటకం మొదలైనవి ఏవైనా సామాజిక, సౌందర్యాత్మక, సామాన్య పరిమాణు కల్గి ఉంటాయి. ఒక భాషకు సంబంధించిన ఆచారాలు, సాంప్రదాయాలు, సాంఘిక జీవన విధానం, అనే అంశాలను చక్కగా వివరిస్తుంది. భాషా సాహిత్యం అనేది వివిధ అంశాలకు సంబంధించిన సౌందర్యాత్మకత భావోద్వేగాలను కళ్ళకు కట్టినట్లుగా వివరిస్తుంది. శబ్దాల ఎంపిక, పదాల కూర్పు, వాక్య నిర్మాణాల గురించిన శ్రద్ధను తెలియపరుస్తుంది. విశ్వవ్యాప్తమైన పరిమాణంలో సత్యం, విలువలను, సౌందర్య పరిమితిని అన్ని వేళలా మానవాళికి ఉపయోగపడేలా భాషా సాహిత్యం అందిస్తుంది.

వాటిలక్షణాల ఆధారంగా సాహిత్యంను 3 రకాలుగా వర్గీకరించడం జరిగింది. అవి

1. **సమాచార సాహిత్యం :** సమాచార సాహిత్యంలో పుస్తకాల రూపంలో సూచనలతో కూడిన సాహిత్యాన్ని అందించడం జరుగుతుంది. ఉదాహరణకు సర్వవిద్యా సంగ్రహ గ్రంధము, నిఘంటువు, పర్యాయ పదకోశం, ఉచ్చారణ నిఘంటువులు, సూచన పుస్తకాలు, మొదలైన వాటిలో సౌందర్యం, సామాన్య అంశాలకు అవకాశం లేదు, పదాల యొక్క నిజమైన భావనను ఈ గ్రంథాల నుండి పొందవచ్చు.

2. **విమర్శనాత్మక సాహిత్యం :** విమర్శనాత్మక సాహిత్యంలో ప్రతి విషయాన్ని విమర్శనాత్మకంగా వివరించడం జరుగుతుంది. ఈ పద్ధతిలో విషయం యొక్క కారణం, ప్రభావం, స్వభావాన్ని అనేక కూర్పులతో చదివేవారిని ప్రోత్సహించడానికి ఉపయోగపడుతుంది. ఉదాహరణకు తత్వశాస్త్రం, గణిత శాస్త్రం, విజ్ఞానశాస్త్రం

3. **సృజనాత్మక, ఊహాత్మక సాహిత్యం :** సృజనాత్మక ఊహాత్మక, సాహిత్యంలో మానవాభివృద్ధి, సృజనాత్మక సామర్థ్యం యొక్క అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది. కవిత్వం, నాటకాలు, నవలలు, పురాణలు, చిన్న కథలు మొదలగున్నవి ఉదాహరణలు. అక్షరాలను వర్ణించే అవకాశం, భావాలను వ్యక్తీకరించే అవకాశం, విద్యార్థులకు అందిస్తుంది.

ఈ పాఠ్యాంశంలో భాషను నేర్చుకోవడంలో సాహిత్యం యొక్క ఉపయోగం, సహకారం ఎంతగా ఉంటుందో విపులంగా చర్చిద్దాము. భాషా ఉపాధ్యాయునికి భాష, పాఠ్యపుస్తకం అనేవి ముఖ్యమైన, ప్రధానమైన సాహిత్య వనరులుగా చెప్పవచ్చు. సమయం, వనరుల కొరత వలన పాఠశాలలు చాలా తక్కువ స్థాయిలో పాఠ్య పుస్తకాల అదనపు సమాచారాన్ని అందిస్తున్నాయి. కాబట్టి ఉపాధ్యాయుడు సరి అయిన సాహిత్యాన్ని ఎన్నుకోవాలి. సరి అయిన సాహిత్యాన్ని ఎన్నుకోవడంలోని కొన్ని ముఖ్య మార్గదర్శకాలు

1. ఒక వాక్యంలోని పదాల సంఖ్య ఎంత ఉండాలి అనేది జాగ్రత్తగా చూసుకోవాలి. అంటే, అందులో యతి, ప్రాసలు, అలంకారాలు, అనేవి భాషకు సంబంధించి ఎంత సృజనాత్మకంగా ఉపయోగించగలమో చూసుకోవాలి.

2. పుస్తకానికి సంబంధించిన ముఖ్య అంశాలు: ఈ అంది వాటిలో ఏదోఒకదానికి సంబంధించినదేఉండాలి. అది పద్యం గాని, గద్యం కాని, నాటకం కాని, నవల కాని అయి ఉండవచ్చు.

3. పుస్తకంలోని అంశాలు పిల్లలను సంతోషపరిచేలా అలాగే వారికి సౌందర్యాత్మక అనుభవాన్ని పెంపొందించేలా ఉండాలి.

పైన చెప్పిన అంశాలను మాత్రమే ఖచ్చితంగా పాటించాల్సిన అవసరం లేదు. ఇది కేవలం సాహిత్యానికి సంబంధించిన అంశాలు, వాక్యాల విషయంలో మాత్రమే ఉపాధ్యాయుడికి ఉ

పయోగపడుతుంది. అయినప్పటికి మనం మంచి సాహిత్యం ఎలా ఉండాలి అనేది తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అంతేకాకుండా ఎలాంటి సాహిత్యం తరగతి గది బోధనకు అవసరమోకూడా తెలుసుకోవాలి. తరగతి గదిలోని పిల్లల వయస్సును బట్టి ఎలాంటి సాహిత్య అంశాలు బోధించాలో, ఆ వయస్సు పిలలకు ఏ విధంగా బోధిస్తే అర్థమవుతుందో తెలుసుకోని దానికనుగుణంగా భాషా సాహిత్యాన్ని బోధించాలి.

పిల్లల సాహిత్యానికి సంబంధించిన అనేక ఉదాహరణలలో, చిన్న పిల్లలదే ప్రధాన పాత్రదారునిగా చూపించడం జరుగుతుంది. "లిటిల్ రైడ్ రైడింగ్" అనే కథలో, కిడ్నాప్ ట్రెజర్ ఐలాండ్ వంటి నవలా కథల్లో కథ మొత్తం చిన్న పిల్లవాడిని కేంద్రంగా చేసుకొని ఉంటుంది. అలా చిన్న పిల్లలను కేంద్రంగా చేసుకొని చూపించే కథలు, నవలలు చాలా ఉన్నాయి. వాటిలో భాగంగా ప్రేమ్‌చంద్ రాసిన ఈద్గా కొన్ని, జయశంకర్ ప్రసాద్ రాసిన "ఛోటా జాదుగర్" కానీ, జైనేంద్ర రాసిన 'ఖేల్' కానీ, వీటన్నిటిలో కూడా కథ మొత్తం చిన్న పిల్లవాడిని కేంద్రంగా చేసుకొని ముఖ్య పాత్రగా చేసుకొని చెప్పినవే. ఇక్కడ మనం పిల్లవాడిని అర్థం చేసుకోవడం చాలా కష్టం. అందుకని మనం భాషలో ఉపయోగించే సాహిత్యం పిల్లలకు చాలా సులభ స్థాయిలో చేరేలా ఎన్నుకోవాలి.

ఈ పాఠ్యాంశంలో భాషా బోధనలో సాహిత్యం యొక్క ఉపయోగంపై "ఎక్కడ దృష్టి పెట్టడం జరిగింది. అయితే ప్రకటనలు, వ్యంగ్య చిత్రాలు వంటి ఇతర ముద్రణ సామాగ్రి కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది, కాని అది సాహిత్యం కాదు.

### మీ ప్రగతిని పరిశీలించండి?

1. సౌందర్యాత్మక, అసౌందర్యాత్మక సాహిత్యానికి మధ్య వ్యత్యాసాన్ని తెల్పండి?

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................

2. 6-14 వయస్సు గల పిల్లలకు ఎలాంటి సాహిత్యం అవసరం అవుతుంది. దానికొరకు ఎటువంటి వ్రాతపూర్వక సామాగ్రిని అందుబాటులోకి తేవాలి.

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................

3. పిల్లల సాహిత్యమంటే పిల్లలకుసంబంధించిన కథలేనా? మీరుఎలా సమర్థిస్తున్నారో తెల్పండి?

   ..........................................................................................

............................................................................................................................

............................................................................................................................

4. ఈ క్రింది వాటిలో దేనిని సాహిత్యానికి ఉదాహరణగా చెప్పవచ్చు?

(ఎ) వార్తా పత్రిక ప్రకటనలు (బి నిఘంటువు (సి) కేక్ తయారీ (డి) కవిత.

## 7.3.2 సాహిత్య రూపాలు

తరగతిలో గదిలో భాషను అంశాల ఆధారంగా కవిత్వ రూపంలో, కథల రూపంలో, నాటక రూపంలో, స్వీయచరిత్ర రూపంలో, జీవిత చరిత్ర రూపంలో, నవలా రూపంలో వ్యాస రూపంలో, వివరించవచ్చు. దీని ద్వారా జీవితం యొక్క సామాజిక, సాంస్కృతిక, సౌందర్య అంశాలను ఎటువంటి సందేహం లేకుండా పెంపొందించుకుంటారు. సాహిత్యం విభిన్న రకాలను అనుసరించి నైపుణ్యతా స్థాయిలను తెలియపరచవచ్చు.

**నాటకం :** నాటకం అనేది గొప్ప పురుషులకు సంబంధించిన వివిధ ఘట్టాలను ప్రదర్శనా రూపంలో వివరించడం జరుగుతుంది. నాటక రచయిత పని చాలా కష్టం. నాటకంలోని వివిధ పాత్రలను, వివిధ సన్నివేశాలతో వివరించడం జరుగుతుంది. నాటకంలోని పాత్రధారులు, ఆయా పాత్రలలో తమను తాము జీవించేలా, ఊహించి నటించాల్సి ఉంటుంది. ప్రతి నాటకానికి కూడా ఒక ప్రారంభం, ముగింపు ఉంటాయి. నాటకంలోని పాత్రధారులు అనేక రకాల భావాలను, కథకు అనుగుణంగా, నటించాల్సి ఉంటుంది. నాటకాలను పద్యం, గద్యం రెండింటిలో వాడవచ్చు. నాటకానికి ఉదాహరణగా షేక్స్పియర్ హామ్లెట్ చెప్పవచ్చు. ఒక్కొక్కసారి నాటకంలోని పాత్రలు తమలో తామే మాట్లాడుకోవాల్సి వస్తుంది.

**ఏకైక వ్యక్తి నాటకం :** నాటకం యొక్క పూర్తి చర్య ఒకే సమయానికి, ఒకే స్థలంలో చేయవల్సి ఉంటుంది. ఇవి చాలా చిన్నవిగా ఉంటాయి. మరియు ఉత్కంఠను రేపే ముగింపును కల్గి ఉంటుంది. ఉపాధ్యాయుడు సులభంగా నిర్వహించవచ్చు. మామూలు నాటకాల కంటే తక్కువ నిడివి కల్గి ఉంటాయి. మరియు అనేక సెట్లు అవసరం లేదు. పిల్లలు వ్రాయడానికి మరియు వాటిని అమలు పరచడానికి చాలా సులువుగా ఉంటాయి.

**నవల :** నవల అనేది సాధారణంగా చాలా పాత్రలు కల్గిన ఒక దీర్ఘ కథ. నవల అనేది అందులో వ్రాయబడిన స్థలానికి, సమయానికి సంబంధించిన ప్రత్యేక చిత్రాన్ని సూచిస్తుంది. గొప్ప నవలా రచయితలకు ఉదాహరణగా ఈ క్రింది వారిని చెప్పుకోవచ్చు. ఫీల్డింగ్, డికెన్స్, హార్డీ, మేరేడిత్ మరియు జాయిస్. ఈ రచయితలు మానవ జీవిత చిత్రాన్ని కల్లకు కట్టినట్లుగా వివరిస్తారు. నవల అనేది ప్రతి ఒక్కరిని కట్టి బడేసేలా ఉంటుంది.

**కథ :** పాఠ్యపుస్తకాలలో తరుచుగా ఉపయోగించే, అత్యంత ప్రజాదారణ పొందిన సాహిత్య రూపంగా చెప్పవచ్చు ఇది ఒకే కథనానికి సంబంధించింది. కథ అనేది ఎవరైనా ఒక్కతే కూర్చొని

చదువుకోవచ్చు. ఇక్కడ చిన్న చిన్న కథలను వాడవచ్చు. నిర్మాణాత్మక బోధనా పద్ధతులు ఎక్కువగా ఉపయోగిస్తారు. ఆంటన్ చెకవ్, సాకీ, అలెన్ పో ఆర్.కె. నారాయన్ కథలు బాగా ప్రాచుర్యం పొందాయి.

**వ్యాసం :** గద్య రూపంలోని అంశాలను ఒక తార్కిక క్రమంలో అమర్చి, ఆలోచనల ఆధారంగా పొందికంగా వివరించేది వ్యాసం ఏదైనా ఒక విషయంపై జ్ఞానం సంపాదించడానికి వ్రాసేది వ్యాసం

**స్వీయ చరిత్ర :** ఒక వ్యక్తికి సంబంధించిన జీవిత సంఘటనల గురించి తమకు తామే రాసుకునేది. దీనినే ఆత్మకథ అని కూడా అంటారు. దీనిలో ప్రధాన పాత్ర రచయితది మాత్రమే ఉంటుంది. ఒక వ్యక్తి తన గత జీవితం గురించి నివేదకను అందిస్తారు. వారి జీవిత పోరాటాలను హైలైట్ చేసి చూపిస్తారు. ఉదాహరణకు గాంధీజీ రాసిన 'మై ఎక్స్‌పరిమెంట్స్ వితఎ ట్రూత్"

**జీవిత చరిత్ర :** ఒక రచయిత ఇతర వ్యక్తికి సంబంధించిన జీవిత చరిత్రను వ్రాయడం జీవిత చరిత్రను సాహిత్యంలో మైలురాయిగా చెప్పవచ్చు.

**ప్రయాణ చిత్రాలు :** ఒక రచయిత తను ప్రయాణాల్లో చూసిన సంఘటనల గురించి వివరించడం ఆయన చూసిన స్థలాలు, సన్నివేశాలు, పర్యటనలు, కథనం సందర్భంలోని సంఘటనలు అతని అనుభవాలతో ముడిపడేలా ఉంటాయి. ఉదాహరణకు అగ్యే రాసిన ప్రయాణ పుస్తకాలు చాలా ప్రజాదారణను పొందాయి.

**పాత్ర చిత్రణ :** రచయిత ఒక వ్యక్తిని, వస్తువును, స్థలంను, సంఘటనను గురించి వ్రాస్తూ ఉన్నప్పుడు దృశ్యంను ఊహించి చిత్రాన్ని పొందుపరుస్తారు. ఇటువంటి పాత్ర చిత్రణ సాధారణంగా ఊహించబడతాయి.

**జ్ఞాపికలు :** ఒక వ్యక్తి జీవితం గురించి/ఇతర వ్యక్తుల జీవితం గురించిన చరిత్రను సంఘటనల రూపంలో లేదా సన్నివేశ రూపంలో వివరించేది జ్ఞాపికలు. జ్ఞాపికలు అనేది గతంలో ఉండాలి. అంటే జ్ఞాపికలు ప్రస్తుతం గురించి కాని, భవిష్యత్తు గురించి కాని వివరించేదిలా ఉండకూడదు. రచయిత తన సృజనాత్మకతను ఎక్కడా కూడా ఉపయోగించరాదు.

**కవిత :** అనేక విధాలుగా కవితలు మొత్తం సాహిత్యానికి సంబంధించిన సారాంశంగా పరిగణించబడుతుంది. మనం దీనిని సాహిత్యం యొక్క మొదటి రూపంగా ఊహించవచ్చు. రామాయణం, మహాభారత కథలన్నింటిని కవితా రూపంలో వివరించడం జరిగింది. కాళిదాసు, షేక్స్పియర్, డాన్, షెల్లీ, కీట్స్ వీరి కవితలు ఎంతో ప్రాచుర్యం కల్గిఉన్నాయి.

నోట్స్

**మీ ప్రగతిని పరీక్షించుకోండి - 3**

1. ఈ క్రింది దానిలో గద్యం కానిదేది?

   (1) నాటకం (2) నవల (3) పద్యం (4) కథ

2. స్వీయచరిత్ర మరియు జీవితచరిత్ర మధ్య తేడా ఏమిటి?

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................

3. పద్యం యొక్క లక్షణాలు ఏమిటి?

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................

4. కొందరు ప్రసిద్ధ సంక్షిప్త కథా రచయితల పేర్లను వ్రాయండి?

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................

5. నీకిష్టమైన పద్యంతో కొన్ని పంక్తులను రాయండి. రచయిత ఎవరు? ఈ పంక్తుల అర్థమేంటి?

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................

6. కొందరు ప్రసిద్ధ సంక్షిప్త రచయితలను పేర్కొనండి. మీకు నచ్చిన చిత్రం ఉందా? ఆ కథ ఎవరు రాసారు?

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................

## 7.3.3. భాషా బోధనలో సాహిత్యం ఉపయోగం, చారిత్రక దృష్టికోణం

4వ శతాబ్ధం మొదలు 20వ శతాబ్దం వరకు భాషా సాహిత్యంలో ఎన్నో మార్పులు సంభవించాయి. సాహిత్యంలో భాష యొక్క ప్రాముఖ్యతను తెలపడానికి ఫారెన్ భాషను కూడా ఉపయోగించుకోవచ్చు. 1940 నుండి 1960 వరకు సాహిత్యంను ఫారిన్ భాషకు సంయుక్తంగా వివరించినా అంత పెద్ద మార్పు ఎక్కడా ఏమి జరగలేదు. భాషా బోధనలో సాహిత్యం ఉపయోగించిన రోజుల్లో ఎక్కువ వెనుకబడిన కులాల భాషకు సంబంధించిన ప్రాముఖ్యత లేని అంశంగా భాసా బోధన జరిగింది. సాంప్రదాయ పరంగా, భాషా బోధనలో వ్యాకరణాంశాలకు కూడా ప్రాముఖ్యత ఇవ్వడం రానురాను జరిగింది. కాని భాషా బోధనకు సంబంధించిన పుస్తకాల ప్రచురణలో ఎలాంటి నియమ నిబంధనలు లేకుండా విద్యార్థులు జ్ఞానాత్మక అంశాలకుగాని, భాషా సామర్థ్యాలకు గాని ఎలాంటి ప్రాముఖ్యత లేదు. అప్పట్లో ఉపయోగించిన వ్యాకరణ మార్పు పద్ధతి కేవలం బట్టీ విధానంలోనే నడిచింది. కేవలం వ్యాకరణంలో నామవాచకం, క్రియకు మాత్రమే ప్రాముఖ్యత ఇవ్వడం జరిగింది. తర్వాత 1970 – 80 మధ్య కాలంలో కొద్దిగా జ్ఞాన సంబంధమైన భాషా బోధనకు ప్రాముఖ్యత ఇవ్వడం జరిగింది.

విడ్డోసన్ ప్రకారం భాషా శాస్త్రం అనేది 2 స్థాయిలుగా ఉంటుంది. అవి (1) ఉపయోగం (2) వినియోగం. ఉపయోగం అంటే జ్ఞాన నియమాలు అనుసరించడం. వినియోగం అంటే రాబోయే తరానికి జ్ఞాన నియమాలు ఎలా అమలుపరచబడుతున్నాయే తెలియపరచడం. ఈ రోజుల్లో సాధారణంగా సాహిత్యం అనేది భాషను ఎలా ఉపయోగించాలి అనే అంశాన్ని స్పష్టంగా వివరిస్తుంది. సాహిత్యం అనేది భాషకు సంబంధించిన అన్ని రకాల నైపుణ్యాలను పెంపొందిస్తుంది.

ఈ విధంగా 20 వ శతాబ్దం చరమాంకంలో భాషా నైపుణ్యాల అభివృద్ధికి సంబంధించిన ముఖ్యమైన వనరులను గురించి వివరించడం జరిగింది. భాషా నైపుణ్యాల అభివృద్ధి కారణంగా పిల్లల్లో బట్టీ పద్ధతిలో అక్షరాలను గుర్తించడం కాకుండా కథలు, పద్యాల రూపంలో విషయ అవగాహనను పెంపొందిస్తున్నారు.

**మీ ప్రగతిని పరీక్షించుకోండి – 4**

1. సాంప్రదాయ బద్దమైన భాషా బోధన అనేది

   ఎ) బోధనా అర్థాన్ని వివరిస్తుంది

   బి) బోధనా వాఖ్యాన్ని వివరిస్తుంది

   సి) బోధనా వ్యాకరణాన్ని వివరిస్తుంది

   డి) శబ్ధ బోధనను వివరిస్తుంది

2. 20వ శతబ్ధపు చివరలో భాషా బోధనలో సాహిత్యం యొక్క మెరుపు అనేది ఎలా

నోట్స్

పెంపొందించవచ్చు అనేది వివరించండి?

..............................................................................................

..............................................................................................

..............................................................................................

3. భాషా బోధనలో వ్యాకరణ మార్పు పద్ధతిలోని ప్రాథమిక నియమాలను సూత్రాలను వివరించండి.

..............................................................................................

..............................................................................................

..............................................................................................

## 7.4 సాహిత్య బోధన లక్ష్యాలు

సాహిత్యంను తరగతిగదిలో బోధించడానికి అనేక రకాల మార్గాలను ఉపయోగించవచ్చు సాహిత్యంలో ఉపయోగించే బోధనా లక్ష్యాలన్ని కూడా తరగతి గదిలో బోధనా భాషను వివరించడానికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయి.

1) **భాషా రూపం :** ఇది ఒక రకమైన రూపం. సాహిత్యం అనేది ప్రాథమికంగా భాషాభివృద్ధికి మరియు పదాల ఉపయోగం మరియు వాక్య నిర్మాణం మీద దృష్టి కేంద్రీకరిస్తుంది. సాహిత్యం మీద ఆసక్తి లేకపోవడమే ముఖ్యమైన పరిమితిగా చెప్పవచ్చు పిల్లల్లో సాహిత్యం మీద ఆసక్తిని పెంపొందించాలంటే పాఠ్యాంశం చివర్లో పదాల వ్యాకరణం, అంశాలను పొందుపరచాలి.

2) **సాహిత్య రూపం :** ఊహాతీతమైన ఆలోచనలకు సంబంధించిన విషయాలపైన సాహిత్య ఎక్కువగా దృష్టి పెడుతుంది. సాహిత్య రూపం యొక్క ముఖ్య లక్ష్యం సాంస్కృతిక మరియు మానవీయ విలువలను అందరికి అందించడం ఈ విధంగా చేయడం ద్వారా భాషకు సంబంధించిన అన్ని అంశాలలో పిల్లలకు ఆసక్తిని పెంపొందించవచ్చు. వ్యాకరణాంశాలు, వాక్య నిర్మాణంలో ప్రావీణ్యతను పెంపొందించవచ్చు.

3) **వ్యక్తిత్వాభివృద్ధి రూపం :** వ్యక్తిత్వాభివృద్ధి రూపం యొక్క ముఖ్య ఉద్దేశ్యం, పిల్లల వ్యక్తిగత లేదా సమూహాల మానసికాభివృద్ధి సాహిత్యం ద్వారా ఎలా పెంపొందించవచ్చు. తెలియచేయవచ్చు. ఈ రకమైన విధానం ద్వారా సామిత్యాన్ని నేర్పించడం వల్ల మంచి మనుషులుగా రూపుదిద్దుకొని, వారి భావిజీవితానికి కావల్సిన పునాదిని వారే నిర్మించుకోగలుగుతారు.

### 7.4.1 తరగతిగదిలో రకాలు

నోట్స్

సాహిత్య బోధనా లక్ష్యాలు మరియు మోడల్స్ గురించి ఇంతకు పూర్వమే చర్చించాము కాని ఏరకమైన పద్ధతిని తరగతి గదిలో ఉపయోగించాలి. అనేదానికి ఎలాంటి సమాధానం లేదు. ఎప్పుడైనా ఆలోచించిరా! బోధనా భాషను తరగతిగదిలో ఉపయోగించడానికి ఏ రకమైన పద్ధతులు ఉపయోగించాలి. ఎలాంటి భాషను పిల్లలు ఇంటి వద్ద ఆచరిస్తారు. పిల్లలు ఇంటి వద్ద ఆచరించే పద్ధతులకు తరగతి గదిలో ఆచరించే పద్ధతులకు ఎలాంటి తేడా ఉంది. దీని గురించిన జ్ఞానాన్ని ఇంతకు పూర్వమే వివరించడం జరిగింది. ఇంటి వద్ద నేర్చుకొనే భాషకు పాఠశాలలో నేర్చుకునే భాషకు మధ్యగల సారుపత్యపు ఇక్కడ వివరించడం జరిగింది.

సహజ పరిస్థితులతో భాషను నేర్పడం ద్వారా పిల్లలు ఎక్కువ ఆసక్తితో నేర్చుకొనే అవకాశం ఉంటుంది. భాషకు సంబంధించిన క్లిష్టమైన నిర్మాణలను వివరించడానికి సాహిత్య ఉపయోగిస్తారు. అధ్యాపకులు లేకుండా భాషా బోధనలో సాహిత్యంను వివరించుట చాలా కష్టం ప్రాథమిక స్థాయిలో ఉపాధ్యాయుడు నేర్పించే అంశాల ఆధారంగా మొదటి భాష, రెండవ భాష కంటే ఎక్కువ ఆసక్తిని కల్గించేలా ఉంటుంది. రెండవ భాష యొక్క ముఖ్య ఉద్దేశం భాషకు సంబంధించిన నియమాలు నేర్పించకుండా విషయాన్ని వివరించడం జరుగుతుంది. ఈ విధంగా తరగతి గదిలో నేర్పించే సహజ బోధన బలవంతపు బోధనను ప్రోత్సహిస్తుంది. నిజజీవితంలో విద్యార్థి భాషకు సంబంధించిన అంశాలను సాహిత్యం ద్వారా తనంతట తానుగా నేర్చుకోగలుగుతుంది. భాషా బోధన చేసే ఉపాధ్యాయుడు పదాలకు సంబంధించిన అంశాలను సాహిత్య రూపంలో అందించడం ద్వారా విద్యార్థులు భాషను సులభంగా నేర్చుకోగలుగుతారు.

**మీ ప్రగతి పరీక్షించండి - 5**

1. ఈ క్రింది వాటిలో ఏది బిడ్డ తన మొదటి భాషను నేర్చుకోవడానికి ఉపయోగిస్తారు.

   (ఎ) ధూమపాన అమరిక

   (బి) సహజ అమరిక

   (సి) తల్లిదండ్రులు బోధన

   (డి) వాటిలో ఏవి లేవు

2. ద్వితీయ భాషా ఉపాధ్యాయుల లక్ష్యం ఏమిటి?

   ........................................................................................

   ........................................................................................

   ........................................................................................

3. భాషాబోధనలో సహజ మరియు నేర్పించే/నేర్చుకునే అంశాల మధ్య గల తేడాలను తెల్పండి?

   ........................................................................................

....................................................................................................

....................................................................................................

4. వ్యాకరణ అనువాద పద్ధతి అంటే ఏమిటి?

....................................................................................................

....................................................................................................

....................................................................................................

## 7.4.2 ప్రథమ భాష, ద్వితీయ భాష తరగతిగది

తరగతి గదిలో ఉపయోగించే భాషకు మరియు ఇంటి దగ్గర ఉపయోగించే భాషకు మధ్య గల తేడాను మనం ఇక్కడ అవగాహన చేసుకోవాలి. మాతృభాష లాగా మనం ద్వితీయ భాషను పిల్లలకు సులభంగా అర్థమయ్యేలా ఎలా అందించాలి. ఏ భాషనైనా బోధించడానికి సాహిత్యం ఎంతగానో ఉపయోగపడుతుంది. అది మాతృభాషకైనా సరే, ద్వితీయ భాషకైనా సరే ఎంచుకున్న సాహిత్యం సులభమైన పదాలలో ఉపయోగించడం వల్ల సాధారాణ వాక్యాల రూపంలో, నిర్మాణ అమరికలో వివరించడం భాష ద్వారానే సాధ్యమవుతుంది. వ్యాకరణం అనేది భాషా బోధనలో ఉపయోగించడం ద్వారా ఎంత వరకు వివరించాలో స్పష్టంగా వివరిస్తుంది. పిల్లల ప్రజ్ఞాస్థాయిని అంచనా వేయడానికి భాషా బోధనలో ఆసక్తిని పెంచడానికి కావల్సిన అంశాలను ఉపాధ్యాయుడు వివరించాల్సి ఉంటుంది.

చాలా రాష్ట్రాల్లో ఇంగ్లీష్ అనేది మొదటి తరగతి నుండి బోధించబడుతుంది. ప్రథమ భాష/ మాతృభాషా బోధనకు ఉపాధ్యాయుడు శ్రద్ధ వహించాలి. అధ్యయన అంశాలకు సంబంధించిన విశ్లేషణ అనేది ఏ తరగతిలోని భాషా అధ్యయానికి అయినా ఉపయోగించవచ్చు.

సాహిత్యంను భాషలో ఉపయోగించినపుడు దృష్టిలో ఉంచుకోవాల్సిన అంశాలు

1. అధ్యయనానికి సంబంధించిన అంశాలపై పాక్షిక మరియు పూర్తి అవగాహనను పెంపొందించాలి.
2. వ్యాఖ్యరూపంలో పిల్లల అధ్యయన అంశాలపై ప్రతిచర్యను ఇవ్వాలి
3. సృజనాత్మకతకు సంబంధించిన అంశాలకు అవకాశం ఇవ్వాలి
4. విశ్లేషణలో లోపాలపై దృష్టిని కేంద్రీకరించరాదు.

సాహిత్యం మరియు భాష అనేవి రెండు ఒక దానిపై ఒకటి ఆధారపడి ఉంటాయి. సాహిత్యం యొక్క తార్కిక సంబంధంను అంశాల ఆధారంగా ఆలోచనల ఆధారంగా వివరించండం ద్వారా మాతృభాషలోనైనా లేదా ద్వితీయ భాషలోనైనా విద్యార్థులు సులభంగా అర్థం చేసుకోగలుగుతారు.

### 7.4.3 సాహిత్యం ద్వారా వివిధ నైపుణ్యాల అభివృద్ధి

తరగతిగదిలో సాహిత్యం ఎలా ఉపయోగపడుతుందో ఇప్పటి వరకు మనం చర్చించాము. అభ్యాసకుడు భాషకు సంబంధించిన అంశాలను కథల రూపంలో లేదా పద్య రూపంలో సాహిత్యానికి అనుగుణంగా వివరించవచ్చు. ఆసక్తికర మరియు ఉత్కంఠను రేపే కథలు విద్యార్థులలో చదివే అభిరుచిని పెంపొందిస్తుంది. సాహిత్య పరమైన భాషా బోధన అంశాలను నేర్పించడం ద్వారా పిల్లల్లో ఊహాశక్తిని పెంపొందించవచ్చు. పిల్లలు తెలియని అంశాలను అర్థం పదాలకు గల అర్థాన్ని ఊహించగలుగుతారు. వివిధ నైపుణ్యాల అభివృద్ధి వలన నైతిక విలువలను, అధ్యాత్మిక విలువలను సంస్కృతి యొక్క నియమాలను విశదీకరిస్తుంది. సాహిత్యం ద్వారా భాషను నేర్చుకోవడం ద్వారా వ్యక్తిత్వ అభివృద్ధి అవకాశాలను, సాంస్కృతిక సూచనలను తెలియపరచవచ్చు సాంస్కృతిక అంశాలపై పిల్లలో శ్రద్ధను పెంపొందించవచ్చు.

స్కాట్ ప్రకారం సాహిత్యం సౌందర్యాన్ని అద్దం పట్టేదిగా ఉంటుంది. వ్యక్తిగత మరియు సామాజిక సమస్యలను భావనల ఆధారంగా వివిధ నైపుణ్యాల సామర్థ్యాలను వివరించడానికి సాహిత్యం సహాయపడుతుంది. వ్యక్తిగత మరియు సామాజిక సమస్యలను పరిష్కరించడంలో ఉపయోగపడుతుంది. భావోద్వేగ సామర్థ్యాన్ని సాహిత్య పరంగా, సాంస్కృతిక పరంగా విషయాలను వివరించవచ్చు

**మీ ప్రగతి పరీక్షించండి - 6**

1. ఆసక్తికరమైన కథలు ఈ క్రింది వాటిలో వేటిని అభివృద్ధి పరుస్తాయి.

   (ఎ) ఏకాగ్రత (బి) ఊహా నైపుణ్యాలు (సి) ఇమాజినేషన్ (డి) పైవన్నీ

2. పిల్లల సాహిత్యంను అందించడంలో ఉండే ప్రయోజనాలను తెల్పండి?

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................

## 7.5 విభిన్న రూపాల బోధన

ఒక భాషా ఉపాధ్యాయునిగా సాహిత్యపరమైన గ్రంథాలు, కథలు, పద్యలు, వ్యాసాలు ఉపయోగిస్తూ బోధించాల్సిన అవసరం ఏంతైనా ఉంటుంది. పైన పేర్కొన్న వాటిలో ఏ రూపాన్ని ఉపయోగించడానికి ఇష్టపడతారు. పిల్లలు కథను చదవడంలో చూపిన ఆసక్తిని పద్య రూపంలో చదవడంలో చూపించడంలో చూపించలేరు. ఒక వ్యాసం యొక్క ఔచిత్యాన్ని ఎలా వివరించవచ్చు? ఏ రకమైన వ్యూహాలు ఉపయోగించాలి. ఏరకమైన బోధనా పరికరాలు ఉపయోగించాలి. ఈ అంశాలన్నింటిని యూనిట్ ప్రణాళిక మరియు పాఠ్య ప్రణాళిక ద్వారా వివరించవచ్చు.

### 7.5.1 ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత తరగతిగదిలో ఉపయోగించాల్సిన ప్రాథమిక రూపాలు

ప్రాథమిక తరగతి పాఠ్యపుస్తకాలలో కథలు, జానపద కథలు, పురాణాలు, కల్పితాలు, ఇతిహాసాలు, పద్యాలు మొదలైన వాటిని వివరించడం జరిగింది. ప్రాథమికోన్నత తరగతి పాఠ్యపుస్తకాలలో నవలలు, నాటికలు, జ్ఞాపకాలు, జీవిత చరిత్రలు, స్వీయ చరిత్రలు మొదలగున్నవి అంశాలను వివరించడం జరిగింది. పిల్లలకు విషయాలను చిన్న చిన్న కథల రూపంలో వివరించడం ద్వారా ఎన్నో ఉపయోగాలున్నాయి. సరళమైన సాధారణమైన అంశాలను సంక్షిప్త వాఖ్యాల రూపంలో వివరించడం ద్వారా సులభంగా వివరించవచ్చు. ఉన్నత శ్రేణిలోని అంశాలను పదాలను ఎలా లయబద్ధంగా ఉపయోగించాలి. అనే విషయాన్ని వివరించవచ్చు. కవితలు అనేవి ప్రతిలేఖనాలు, అనుకరణలు, ఉపమానములు ఆధారంగా వివరించవచ్చు భాషా నైపుణ్యాల సృజనాత్మకతను వీటి రూపంలో సులభంగా వివరించవచ్చు డ్రామా ద్వారా పిల్లలో వినే నైపుణ్యాలను పెంపొందించవచ్చు. సాహిత్యాన్ని అర్థం చేసుకోవడంతో సందర్భోచిత వాక్య నిర్మాణలను ఉపయోగించడం ఎంతైనా అవసరం ఒక నాటకాన్ని ఉపయోగించినపుడు అందులోని పాత్రలను ఎలా ప్రదర్శించాలో దృశ్య రూపంలో వివరించడం ద్వారా భాగస్వామ్యపు అనుభవాలను చక్కగా వివరించవచ్చు. దీని ద్వారా విద్యార్థులలో ఊహాశక్తిని మరియు సృజనాత్మకను పెంపొందించవచ్చు. సాహిత్యం ప్రాథమిక భాషా నైపుణ్యాల అభివృద్ధికి ఎంతగానో సహాయపడుతుంది. విద్యా ప్రణాళిక లక్ష్యం ప్రకారం పాఠ్యాంశాలను సాహిత్యం యొక్క పలురూపాలను పిల్లలకు అందించవచ్చు. సాహిత్యం ద్వారా ప్రాథమిక భాషా నైపుణ్యాలను అభివృద్ధి పరచవచ్చు. శ్రవణ నైపుణ్యం, పఠన నైపుణ్యం, అంశం యొక్క స్థాయిని భాష ద్వారా సులభంగా వివరించవచ్చు. NCERT వారి హిందీ పాఠ్యపుస్తకం 1వ తరగతికి సంబంధించినది చిన్న చిన్న కథలతో, పద్యాలతో మొదలవుతుంది. దీనిద్వారా పిల్లలలో తగినంత జ్ఞానాభివృద్ధిని ఊహాశక్తిని పెంపొందించవచ్చు. 5వ తరగతి పాఠ్యపుస్తకంలో వివిధ రకాల గద్యానికి సంబంధించిన అంశాలను కవిత్వం రూపంలో నాటకాల రూపంలో వివరించడం జరిగింది. ప్రేమ్ చంద్ రాసిన ఈద్గా వంటి కథలు పిల్లల్లో సున్నితత్వాన్ని అభివృద్ధి చేసేలా ఉన్నాయి. తరగతిగదిలో సాహిత్యాన్ని ఎన్నుకోవడంలో పాఠ్యపుస్తక విశ్లేషణ ఎంతగానో ఉపయోగపడుతుంది.

ప్రాథమికోన్నత స్థాయిలో పిల్లలు బాల్యానికి మరియు యుక్త వయసుకి మధ్యలో ఉంటారు. ఈ దశలో కథలు, కవితలు చిన్న నాటి జ్ఞాపకాలకు సంబంధించిన అంశాలను వివరించేట్లు ఉంటాయి. పిల్లలు వారి భవిష్యత్తును తీర్చిదాద్దుకొనే గొప్ప అవకాశం ఇక్కడ కల్పించబడుతుంది. నాటకాలలో భావ వ్యక్తీకరణ మరియు ప్రదర్శన రెండింటికి తగిన ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుంది. బోధనా భాషకు సాహిత్యం అనేది ఒక మంచి ఉపకరణాలు పనిచేస్తుంది. పైన వివరించిన అంశాలన్ని బాల్యం మరియు కౌమారదశలో మధ్యగల తేడాను ప్రతిబింబిస్తుంది.

నోట్స్

## 7.5.2 తరగతి గదిలో సాహిత్య విధానాలను ఎలా ఉపయోగించాలి

ఈ అంశంలో వివిధ రకలైన సాహిత్యాలను తరగతిగదిలో ఎలా ఉపయోగించాలో వివరిస్తుంది. కథలు, పద్యాలు, నవలలు, నాటకాలు, పాఠ్యపుస్తకాలు, సిలబస్‌లో ఇచ్చిన అన్ని అంశాలను భాషా బోధనలో సాహిత్య విధానాలను తరగతి గదిలో ఉపయోగించవచ్చు.

**కథలనుపయోగించి :** దాదాపుగా అన్ని తరగతులలో భాషకు సంబంధించిన పాఠ్యపుస్తకం చిన్న చిన్న కథలుగా ఉంటాయి ఆ కథలను పిల్లలకు చెప్పడం ద్వారా దాని సారాన్ని పిల్లలకు అందించవచ్చు. ఉదాహరణకు ఒక పెద్ద కథను పిల్లలకు వివరించినపుడు, దాని సారాంశాన్ని వివరించినపుడు కథ వినడానికి ముందు, కథ విన్న తరువాత ఏమి గ్రహించారు అని వ్రాయమని చెప్పాలి. లేదా కథలోని ఒక ప్రత్యేక పాత్రకు సంబంధించిన వ్యక్తిత్వాన్ని వివరించమని అడగవచ్చు పుస్తకంలోని కథలోని పాత్రలను పోషించమని కూడా అడగవచ్చు. ఉపాధ్యాయుడు తరగతిగదిలో కథను వివరిస్తు నిర్ధిష్ఠ సమయంలో కథనాన్ని ఆపివేయవచ్చు. మధ్యలో ప్రశ్నలు అడగవచ్చు. విభిన్న ప్రశ్నలను అడగవచ్చు దానికి అనుగుణంగా విద్యార్థుల సమాధానానికి రాబట్టవచ్చు. ప్రాథమిక తరగతిలో పిల్లలను అడిగే ప్రశ్నలు మౌఖికంగా సమాధానాన్ని అంగీకరించవచ్చు కాని ప్రాథమికోన్నత తరగతిలో పిల్లలను ప్రశ్నలను సమాధానాలు అడగవచ్చు. అక్బర్ – బీర్బల్, తెనాలీ రామకృష్ణ కథలు వంటి జానపద కథలు ఎంపిక చేసుకొని వాటికి అనుగుణంగా పిల్లలచేత చిన్న చిన్న కృత్యాల రూపంలో అంశాలను వివరించవచ్చు.

**కవిత్వం యొక్క ఉపయోగం :** విద్యార్థులకు కవిత్వంను వివరించేటప్పుడు మంచి శృతిని ఉపయోగిస్తు, వ్యక్తీకరణ అంశాలను చక్కగా వివరించారు. పద్యంలో దాగి ఉన్న కథను వ్రాయమని విద్యార్థులను అడిగినప్పుడు పద్యంలో ఏ అంశాలను వివరించారు. ఎందుకు ఈ పద్యం రాయబడింది కవిత్వం యొక్క నిర్మాణాన్ని విద్యార్థులు తిరిగి వ్రాయించడానికి, అర్థాన్ని వివరించడానికి ఉపయోగిస్తారు. విద్యార్థులు కవిత్వాన్ని చదువుతూ, అర్థంచేసుకుంటూ విషయాలను వివరించవచ్చు. కవిత్వం అనేది వినే విధానాన్ని బట్టి సులభంగా అవగాహన చేసుకోవచ్చు.

**నాటకాల ఉపయోగం :** తరగతిలో నాటకాలను ఎలా ఉపయోగించవచ్చు. వివిధ రకాల వ్యక్తులు తమ పాత్రలను ఎలా పోషిస్తారు. నాటకాల ద్వారా సులభంగా భాషను వ్యక్తిపరచవచ్చు. "ఆర్థర్ మిల్లర్, సుఖీ" మొదలైన వ్యక్తులు రచించిన నాటకాలు చదువరులను ఎక్కువ కట్టిపడేసేలా ఉంటాయి. విద్యార్థులు నిస్సందేహంగా భావాలను వివరిస్తూ భావోద్వేగాలను ప్రేరేపిస్తూ నిజ జీవితానికి పాత్రలను అనుసంధానం చేస్తూ అంశాలను వివరించడం జరిగింది. ఈ విధంగా నాటకానికి ఒక వార్తాపత్రిక కటింగ్‌ను, ఒక విషయాన్ని, ఒక చిత్రంను ఉదాహరణగా చెప్పవచ్చు. ఒక మంచి మార్గంలో పిల్లల సామర్థ్యాలను పెంపొందించడానికి వారు జీవిస్తున్న పరిసరాలను అనుసంధానం చేయడంలో వాడడం జరిగింది.

నోట్స్

### 7.5.3 సాహిత్యంలో ఎదుర్కొంటున్న సమస్యలు

సాహిత్యపరమైన అంశాలను సరైన మార్గంలో ఎంచుకోకపోయినప్పటికి, భాషా పరంగా సరిగ్గాపోల్చనప్పటికి పిల్లల ప్రజ్ఞా స్థాయిలో తీవ్రమైన సమస్యలు తలెత్తవచ్చు ఎందుకంటే ఒక అంశానికి సంబంధించి వ్యాకరణం అంశాలను ఏ ఏ పదజాలంతో వివరించాలి అనేది భాషోపాధ్యాయుడికి తెలిసి ఉండాలి. ఏదేని ఒక భాషకు సంబంధించిన విషయాన్ని మరియు రూపాన్ని సరిగ్గా వివరించటన్లయితే సాహిత్యం అర్థరహితమవుతుంది. వివిధ భాషా ఉపాధ్యాయులు వివిధ రకాల సమస్యలను ఎదుర్కొవల్సి ఉంటుంది. ప్రథమ భాషా బోధనలో సాహిత్యం, ద్వితీయ భాషా బోధనలో భాషలో సాహిత్యంకు భిన్నంగా ఉంటుంది. నైపుణ్యం యొక్క స్థాయి, లక్ష్యాలు అనేవి భాషా బోధనలో ఉపయోగించే సామిత్యం మీద ఆధారపడి ఉంటుంది. ఉపాధ్యాయులకు భాషా బోధనలో సాహిత్యం ఎలా ఉపయోగించాలి అనేవి శిక్షణా కార్యక్రమాలు అందించడం ద్వారా సాహిత్య భాషా బోధన సులభతరం అవుతుంది.

**మీ ప్రగతిని పరీక్షించండి - 7**

1. సాహిత్య నైపుణ్యం ద్వారా ఈక్రింది వాటిలో ఏ నైపుణ్యం పెంపొందించవచ్చు.

   (1) పఠనం (2) రాయడం (3) మాట్లాడడం (4) వినడం

2. తరగతి గదిలో భాషా బోధన ద్వారా విద్యార్థులలో ఏ ఏ విలువలను బోధించవచ్చు?

   ........................................................................................

   ........................................................................................

   ........................................................................................

3. ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠ్యపుస్తకాలలో ఉపయోగించే సాహిత్య రూపాలను వర్గీకరించండి?

   ........................................................................................

   ........................................................................................

   ........................................................................................

4. ప్రాథమిక తరగతులలో సాహిత్య రూపాలను వేటి ఆధారంగా ఎన్నుకొంటారు?

   ........................................................................................

   ........................................................................................

   ........................................................................................

## 7.6 సారాంశం

- సాహిత్యం అనేది అన్ని రకాల రచనలను పరిగణలోకి తీసుకుంటుంది. కాని సృజనాత్మక రచన, ఊహాత్మక రచన ముఖ్యమైన భాగాలుగా చెప్పవచ్చు.
- సాహిత్యం రెండు రకాలుగా ఉంటుంది. సృజనాత్మక మరియు అసృజనాత్మక సాహిత్యం సృజనాత్మక సాహిత్యం, సృజనాత్మకతను సానుభూతిని సూక్ష్మత్వాన్ని వివరిస్తుంది. కథలు, పద్యాలు, వ్యాసాలు, చిత్రలు ఉదాహరణలుగా చెప్పవచ్చు కాని అసృజనాత్మక సాహిత్యం అనేది కేవలం సమాచారాన్ని అందించేదిగా ఉంటుంది. వార్తాపత్రికలు, డిక్షనరీ, ఉదాహరణలుగా చెప్పవచ్చు.
- సాహిత్య ప్రధానంగా 3 అంశాలను కల్గి ఉంటుంది. అవి గద్యం, కవిత్వం మరియు నాటకం.
- భాషా తరగతిగది 3 రూపాలను కల్గి ఉంటుంది. అవి భాషా రూపం, సాహిత్య రూపం మరియు వ్యక్తిత్వాభివృద్ధి రూపం.
- భాషను రెండు విధాలుగా నేర్చుకోవచ్చు నియత మరియు అనియత.
- తరగతిలో గదిలో భాషను సాహిత్యరూపంలో వివరించడం ద్వారా పిల్లలల్లో సృజనాత్మకత, విశ్లేషణ, స్వీయ పరిపూర్ణతను పెంపొందించవచ్చు.
- భాషా నైపుణ్యాలైన (పఠనం, లేఖనం, చదవడం, మాట్లాడం) ద్వారా ఇతర భాషా నైపుణ్యాలైన, వ్యాకరణాంశాలను సులభంగా నేర్చుకోవచ్చు.

## 7.7 సంప్రదింపు గ్రంథాలు


- Agnihotri, R. K. (2007). Hindi: An Essential Grammar. London: Routledge.
- Krashen, Stephen D. 1981. Principles and Practice in Second Language
- Acquisition. English Language Teaching series. London: Prentice-Hall International (UK) Ltd..
- Widdowson, H.G. 1990. Aspects of Language Teaching. Oxford: Oxford University Press.
- Working Papers of the Summer Institute of Linguistics, 1997, University of North Dakota Session 1997 Volume 41.1
- ler.letras.up.pt/uploads/ficheiros/6082.pdf10Nov.2011


## 7.8 భాగాంత అభ్యాసం

1. లక్ష్యాల ఆధారంగా వివిధ రకాలైన సాహిత్యలను గురించి వ్రాయండి?

నోట్స్

2. బోధకునిగా సాహిత్య ఉపయోగంలో మీ అనుభవాలను వ్రాయండి
3. తరగతి గదిలో సాహిత్యాన్ని ఎలా ఉపయోగించవచ్చు
4. పురాణ కవిత్వం అంటే ఏమిటి? ఉదాహరణను వివరించండి?
5. భాషా నైపుణ్యాలను గురించి వివరించండి
6. భాషనేర్చుకునేటప్పుడు వివిధ రకాల సాహిత్యాలను ఎలా ఉపయోగిస్తాయి.
7. ప్రాథమిక తరగతిలో విద్యార్థులకు కథలు లేదా కవితాలను ఎంపిక చేసుకొనేటపుడు ఏ విధమైన విషయాలు పరిగణలోకి తీసుకోవాలి.
8. భాషలో సాహిత్యం యొక్క ఉపయోగం చారిత్రక దృక్పథంలో చర్చించండి.

నోట్స్

# భాగం - 8 : తరగతి గదిలో భాషా బోధనా పద్ధతులు

**నిర్మాణం**

8.0 పరిచయం

8.1 అభ్యసన లక్ష్యాలు

8.2 పాఠ్య ప్రణాళిక ప్రాముఖ్యత

8.3 పాఠ్యప్రణాళిక అనగా నేమి?

8.4 పాఠ్యప్రణాళిక అంశాలు

- 8.4.1 ఏమి బోధించాలి
- 8.4.2 ఎవరికి బోధించాలి
- 8.4.3 అభ్యసన మదింపు
- 8.4.4 పాఠ్యప్రణాళిక పరికరాలు

8.5 ప్రణాళికా వ్యూహం

8.6 మాదిరి పాఠ్యప్రణాళికలు

- 8.6.1 తులికా తరగతి గది
- 8.6.2 సాత్పూ కే రానే జంఘల్
- 8.6.3 అక్షర పద్ధతి
- 8.6.4 రాథా తరగతిగది
- 8.6.5 కథా వివరణ పద్ధతులు

8.7 గోడప్రతులు, ప్రకటనలు

8.8 పాఠ్య ప్రణాళికను ఎలా తయారుచేయాలి?

8.9 సారాంశం

8.10 సంప్రదింపు గ్రంథాలు

8.11 భాగంత అభ్యాసం

నోట్స్

## 8.0 పరిచయం

భాష నేర్పడానికి మనం పిల్లలకు అనేక మార్గాలను ఉపయోగిస్తాము వాటితో కొన్నింటిని ఇప్పటికే చర్చించాము. పాఠ్యాంశాన్ని వివరించడానికి వివిధ రకాల ప్రశ్నలకు సమాదానాలు అందించడానికి సమస్యా పరిష్కార పద్ధతులను వివరించడానికి, వివిధ రకాల సర్వేలు నిర్వహించడానికి వివిధ రకాల పద్ధతులను ఉపయోగిస్తాము. ప్రతి వ్యూహం ఒక నిర్దిష్ట భాషకు చెందినది. భాషా బోధనా ఉపాధ్యాయుడు పాఠ్యాంశాలను ఆదారంగా వివిధ రకాల బోధనా పద్ధతులను ఉపయోగించవలసి ఉంటుంది. కొన్ని సందర్భాలలో బోధన చాలా నిర్బంధంగా ఉంటుంది. ప్రకృతిలో జరిగే అంశాలను ఆధారంగా తీసుకొని బోధించడం వల్ల అనుకున్న లక్ష్యాలను సాధించగలము తరగతి గదిలో వివిధ రకాల నూతన పద్ధతులను ఉపయోగించడం ద్వారా అభ్యాస ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేయవచ్చు. అభ్యసనం శాశ్వతంగా ఉండి, ప్రయోగాత్మకతను పెంపొందించేలా ఉండాలి. సమాజం నుండి, పర్యావరణం నుండి అనేక అంశాలను నేర్పించవచ్చు పాఠశాల అనేది నియత విధానంలో పిల్లలకు నైపుణ్యాలు అందించడానికి ఏర్పాటు చేసిన వ్యవస్థగా చెప్పవచ్చు మనం ప్రజా స్వామ్య సమాజంలో నివసిస్తూ ప్రతిబింవంతమైన అంశాలను పిల్లలకు ఒక సరియైన పద్ధతిలో బోధించడం జరుగుతుంది. బోధించడమే కాకుండా బోధించిన అంశాలు పిల్లలు ఎంతవరకు నేర్చుకున్నారు. అని దానికి కూడా వివరణ ఇవ్వవల్సి ఉంటుంది. పాఠశాల విద్యా విధానం పిలల్లో సరియైన బోధనభివృద్ధిని పెంపొందిస్తూ స్వీయ మదింపుకు అవకాశం ఇవ్వడం జరుగుతుంది. తరగతి గది కృత్యాలను సమర్థవంతంగా నిర్వహించడానికి బోధనాభ్యాసన ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించడానికి విద్యా ప్రణాళిక ఎంతగానో సహాయపడుతుంది. పిల్లలు తరగతిగదిలో భాషా బోధన జరగడానికి ముందే భాషకు సంబంధించిన ఎంతో కొంత జ్ఞానాన్ని ఇంటి వద్ద అదించడం జరుగుతుంది. పాఠ్యప్రణాళిక పర్యావరణ అంశాల ఆధారంగా రూపొందించడం వల్ల బోధనాభ్యసన ప్రక్రియ సులభతరం అవుతుంది. ఈ యూనిట్లు వివిధ రకాల బోధనా శైలుల నేర్పించడం జరిగింది.

## 8.1 అభ్యసన లక్ష్యాలు

- బోధనా భాష యొక్క సాంప్రదాయ మార్గాలు ఏమిటి? మరియు వాటి పరిమితులు?
- పాఠ్యప్రణాళిక తయారీ ప్రాముఖ్యత
- పాఠ్యప్రణాళిక అంటే ఏమిటి? పాఠ్యప్రణాళిక గురించిమనం ఎందుకు నేర్చుకోవాలి?
- సమర్థవంతమైన పాఠ్యప్రణాళిక అమలు మరియు మదింపు
- పాఠ్యప్రణాళికా పరిధి మరియు ఆవశ్యకత
- సమర్థవంతమైన పాఠ్యప్రణాళికా తయారీ



నోట్స్

## 8.2 పాఠ్యప్రణాళిక ప్రాముఖ్యత

పాఠ్యప్రణాళికను ఎలా తయారుచేయాలి ఎలా భాషను బోధించాలి అనేది మనం నేర్చుకొని పిల్లలకు బోధించాలి ప్రణాళికావసరం ఏమిటి? ఒక్కొక్కసారి కొంతమంది ఉపాధ్యాయులు తరగతిగదిలో పాఠ్యాంశానికి సంబంధించిన జ్ఞానాన్ని నేర్పిచకుండా భాషా బోధనాంశాలను పిల్లలకు సులువుగా అందించవచ్చు. ఇలాంటి ఉపాధ్యాయులు ఆ తరగతికి సంబంధిచన అంశాలకు సంబంధించిన విద్యార్థుల అవసరాలను తీర్చడం జరుగుతుంది.

పాఠశాల అనేది జ్ఞానానికి సంబంధించిన భిన్న లక్షణాలను సహజ పరిస్థితులలో అందించడం జరుగుతుంది. తరగతిగది బోధన అనేది నిర్మానాత్మక ప్రక్రియ అని తెలుసుకోవచ్చు విద్యార్థుల భాషా నైపుణ్యాలను, జ్ఞానాన్ని స్పష్టంగా అందచేయడానికి పాఠ్యప్రణాళిక ఉపయోగపడుతుంది. ఒక తల్లి ఇంట్లో తన పిల్లవాడికి ఎదైనా భాషను నేర్పిస్తుందో అదే భాషను తన పాఠశాలలో విద్యార్థులకు కూడా అలాగే నేర్పిస్తుంది. భాషా బోధన చాలా క్లిష్టమైనది వాక్యనిర్మాణం, వ్యాకరణం, పదజాలం పదాల అమరికలు ఇవన్ని సందోర్భచితంగా ఎలా మార్చాలో వివరిస్తుంది. భాషను బోధించడానికి ఒక ఖచ్చితమైన ప్రణాళిక అవసరమవుతుంది. అభ్యసన ప్రక్రియ అనేది సమర్థవంతంగా జరగడానికి ఖచ్చితత్వం పరిపూర్ణతను పెంపొందించడానికి భాషా నైపుణ్య అభివృద్ధి సాంఘీక స్థాయిలో వ్యక్తిగత స్థాయిలో భాషా నైపుణ్యాలను పెంపొందించడానికి పాఠ్యప్రణాళిక అవసరం ఎంతైన ఉంటుంది.

**మీ ప్రగతిని పరీక్షించుకోండి – 1**

1. భాషను నేర్పించడానికి ఇంటిలో అందించే అవకాశాలు, పాఠశాలలో అందించే అవకాశాలలో పోలిస్తే

   (ఎ) తక్కువ  (బి) ఎక్కువ  (సి) సమానం  (డి) ఏదీకాదు

2. పర్యావరణం నుండి పిల్లవాడు జ్ఞానాన్ని నిర్మించాడు ఈ వాక్యాన్ని తగు ఉదాహరణలలో వివరించండి?

   ........................................................................................................

   ........................................................................................................

   ........................................................................................................

3. తరగతి గదిలో భాషా బోధనకు ప్రణాళికావసరం ఏమిటి?

   ........................................................................................................

   ........................................................................................................

   ........................................................................................................

నోట్స్

## 8.3 పాఠ్యప్రణాళిక అంటే ఏమిటి?

తరగతి గదిలోని ఒక పరిస్థితి ఆధారంగా పాఠ్యప్రణాళికను అవగాహన చేసుకుందాం "మహిమ' అనే ఒక ఉపాధ్యాయురాలు రాజస్థాన్‌లోని కోట్టా అనే గ్రామీణ ప్రాంతాల్లో 25 మంది విద్యార్థులకు ఉన్న పాఠశాలలో పనిచేస్తున్నారు. ఆమె 5వ తరగతిలోని 16వ పాఠ్యాంశానికి (జపాన్) అనేది పాఠ్యంశం పేరు అది NCERT పుస్తకంలోనిది ఆ పాఠ్యాంశం జపాన్ దేశానికి సంభోదించిన సంస్కృతి మరియు పండుగల గురించి వివరించడం జరిగింది. ఆమె తన తరగతిని ముందుగా పాఠ్యాంశాన్ని బిగ్గరగా చదవడంతో ప్రారంభించింది. పిల్లలందరూ ఆమె చదివే అంశాలను ఒక్కొక్క వాఖ్యంగా గమనిస్తు ఉంటారు. రెండు పాఠాలు చదివిన తర్వాత ఆమె చదవడం ఆపివేసి ఆ రెండు పాఠాల సారాంశాన్ని వివరించడం జరిగింది. పిల్లలందరు శ్రద్దగా వినటున్నట్లు ఏ మాత్రం లేదు. ఆమె మళ్ళీ కూడా అదే పద్ధతిని కొనసాగించింది తరగతిగదిలో ఎలాంటి కృత్యానికి ప్రాముఖ్యత లేదు. అందరూ బోరుగా తరగతిగదిలో కూర్చొని ఉన్నారు. రకరకాల చిత్రాలు తయారుచేయడం ప్రారంభించారు. కొంతమంది పిల్లలు పూలకుండీని తయారు చేసారు ఇంకొందరు బొమ్మలను తయారుచేస్తున్నారు.

ఆ విధంగా చెప్పడం పూర్తి అయిన తర్వాత, ఆమె నిలబడి నల్లబల్ల మీద క్లిష్టమైన పదాలను రాయడం ప్రారంభించింది. పిల్లలు ఆ పదాలను తన పుస్తకాలలో రాసుకుంటు ఉన్నారు. తరగతిగది సమయం పూర్తి అయిన తరువాత మహిమ అనే ఉపాధ్యాయులు రెండు రోజుల తర్వాత క్లిష్ట పదాలకు సంబంధించిన పరీక్షను నిర్వహించడం జరిగింది. విద్యార్థులు పరీక్షలో విజయం సాధించలంటే ఆ పదాల అర్థాలను అలాగే పిల్లలు పరీక్షలో రాయవల్సి ఉంటుంది.

**మీ ప్రగతిని పరీక్షించుకోండి - 2**

1. మహిమ ఉపయోగించిన బోధనా పద్ధతిని అంచనా వేయాలంటే స్కోరు 10 లక్షనాల ఆధారంగా మీరు ఏ ఏ అంశాన్ని ఎన్ని మార్కులు ఇవ్వదలచారు?

- తరగతి భాగస్వామ్యం ( )
- శిశు కేంద్రీకృత బోధన ( )
- సందోర్భోచితంగా అంశాల వివరణ ( )
- బోధనా తయారీ ( )
- విషయావగాహన ( )
- స్వీయ అభ్యాసనా పరిధి ( )

## 8.4 పాఠ్యప్రణాళికా అంశాలు

పాఠ్యప్రణాలికను ప్రభావవంతంగా తయారుచేయడానికి ఈ క్రింది అంశాలను దృష్టియందు ఉంచుకోవాలి

ఏమి బోధించాలి

- పాఠాన్ని బోధించడానికి తనను తాను ఎలా సిద్ధం చేసుకోవాలి
- ఎలా బోధించాలి
- ఎలాంటి బోధనోపకరణాలను ఉపయోగించాలి
- విద్యార్థులు నేర్చుకున్నారా/లేదా ఎలా తెలుసుకోవాలి
- తయారుచేసిన ప్రణాళిక సరిగ్గ లేకపోతే ఏ ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలి.

ఇవన్ని ఒకరకమైన తాత్కాలిక అంశాలు పాఠ్యప్రణాలికా తయారీలో పైన వివరించిన వాటితో పాటు ఇంకా ఏమైనా అంశాలను చేర్చాచ్చా అనేది వివరించాల్సి ఉంటుంది.

### 8.4.1 ఏమి బోధించాలి

ఎప్పుడైతే మనం విద్యార్థులను పూర్తిగా అర్థం చేసుకుంటామో అంటే వారి స్థాయిని, లక్షణాలను అప్పుడే మనం సమర్థవంతమైన ప్రణాలికను తయారుచేయగలము తరగతి గదికి వెళ్ళడానికి ముందు విద్యార్తికి ఎంతవరకు తెలుసా, ఇంకా నేర్పించాల్సింది ఏమిటి అనేది ఒకసారి పరిశీలించుకోవాలి ఒక తగరతికి సంబంధించి ఏమి బోధించాలి అనేది ఆ తరగతికి సంబంధించిన పాఠ్యపుస్తకం ఆధారంగా వివరించవచ్చు. ఏమి నేర్పించాలి, ఎలా బోధించాలి అనే అంశాలను దృష్టిలో పెట్టుకొని వివరించడం జరుగుతుంది. ఒక పాఠ్యపుస్తకంలో 20 అంశాలుంటే (20 పాఠ్యాంశాలుంటే) అన్నింటిని బోధించాల్సిన అవసరం ఉంటుంది. ఒక వేళ అందులో 12 మాత్రమే బోధించాలి అనుకుంటే వాటికి తగిన వివరణను ఇస్తూ ఆ 12 టిని సమర్థవంతంగా ఎలా బోధించాలి అనేది ముందుగా ప్రణాలిక వేసుకోవాలి ఇక్కడ కోర్సుకు సంబంధించిన ఖచ్చితమైన ఫలితాలను కూడా తెలుసుకోవాలి. అంటే వీటిని బోధించడం ద్వారా అనుకున్న లక్ష్యలను అనుకున్న విధంగా సాధించగలమా లేదా అనేది పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది.

### 8.4.2 ఎవరికి బోధించాలి

మనం పిల్లలను బాగా అర్థం చేసుకున్నప్పుడే సమర్థవంతమైన పాఠ్యప్రణాలికను తయారు చేసుకోగలుగుతాము. ఆమె తరగతిగదిలో ప్రవేశించిన తరువాత ఏమి బోధించాలి, అప్పటి వరకు తను తెలుసుకొన్ని అంశాలు ఏమిటి అనేది ఒకసారి తెలుసకోవాలి ఏ పాఠ్యాంశాన్ని బోధిస్తూన్నప్పటికి విషయానికి సంబంధించిన స్పష్టతను అందించవల్సి ఉంటుంది. ముందే మనం ప్రణాళికను

నోట్స్

తయారుచేసుకోవడం వలన ఏ ఏ అంశాలను బోధించవచ్చు. పాఠం చివర సూచించాల్సిన కృత్యాలు ఏమిటి అనేది తెలుసుకోవచ్చు ఉదాహరణకు మనం "దీపావళీ" పండుగ ప్రాముఖ్యతను వివరించాల్సినప్పుడు ముందు మనం విద్యార్థికి పండుగ గురించి ఏమి తెలుసా అనేది తెలుసుకోవాలి భాషకు సంబంధించి ఉపయోగించిన సంక్లిష్టతనం స్పష్టంగా వివరించాలి పిల్లవాడికి అందించే భాషను ప్రథమ, ద్వితీయ, తృతీయ భాషా అంశాలను చక్కగా వివరించాలంటే ఏ అంశాల బోధన ఎంత వరకు ఉపయోగపడతుంది అనేది వివరించారు. పాఠశాలలో ఒక విద్యార్థి హిందీని ప్రథమ భాషగా ఎంపిక చేసుకుంటారు. అక్కడ 90% కంటే ఎక్కువ మంది పిల్లలు హిందీ మాట్లాడేవారు ప్రథమ భాషా బోధన ఆధారంగా ద్వితీయ తృతీయ భాషా బోధనకు ఎంతగానో ఉపయోగపడుతుంది. పాఠ్యప్రణాళిక అనేది అభ్యసకుడి అంశాలను పరిశీలించేలా ఉంటుంది. పిల్లలకు బాల్యంలోని సొంత భాషను ఎలా ఉపయోగించాలి అనేది నేర్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## 8.4.3 అభ్యసన మదింపు

పిల్లలను నిరంతర మదింపు చేయడం వలన ఆసక్తిని పెంపొందింపచేయవచ్చు తరగతి గదిలో పాల్గొనడం వలన ప్రతిస్పందన తెలుస్తుంది. విద్యార్థుల అభ్యాసనా స్థాయిని తెలుసుకోవచ్చు మనం సరిగ్గా బోధించడం లేదు అని అనిపించనపుడు మార్చుకోవాల్సిన అంశాలను ముందుకు తెలుసుకోవాలి. అంటే అంశాల బోధన సక్రమమైన పద్ధతిలో ఉండాలంటే ఎలాంటి వివరణ ఇవ్వాలి, ఉపయోగించాల్సిన కృత్యాలను పాఠ్యాంశాలకు అనుగుణంగా ఉపయోగిస్తున్నాను! లేదా అనేది తెలుసుకోవాలి అలాగే మంచి అవసరమైన ఎలాంటి కృత్యాలను ఉపయోగించాలి మనం ఎలా ప్రణాళిక రూపొందిచుకున్నాము అనే దానికంటే ప్రణాళికను ఎలా అమలుపరుచాము అనేది ముఖ్యమైన అంశంగా చెప్పవచ్చు ఇది కేవలం సమగ్ర మూల్యాంకనం ద్వారా మాత్రమే సాధ్యపడుతుంది.

## 8.4.4 ఎలా బోధించాలి

ఒక ప్రత్యేక తరగతి గదిలోని విద్యార్థులకు బోధనాభ్యసన ప్రక్రియ ఎలా ఉండాలి అనేది ముందుగా ప్రణాళిక వేసుకోవడం ద్వారా మనం అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చు. ఉదాహరణకు ఒక తరగతగదిని 5/10 మంది విద్యార్థులను ఒక గ్రూపుగా విభజించి కృత్యాలు నిర్వహించవచ్చు. మంచి ప్రణాళిక సిద్ధం చేసుకున్నప్పుడు ఉపాధ్యాయుడు మంచి అంశాలను తక్కువ సమయంలో వివరించే అవకాశం ఉంటుంది. ఎంత సమయంలో అయితే బోధించాలను కుంటాయో అంతే సమయంలో ఖచ్చితంగా పూర్తిచేయాలి తరగతి గది కార్యకలాపాలను వినూత్న మార్గాల ద్వారా సులభంగా పూర్తిచేయవచ్చు ఇక్కడ భాషా ఉపాధ్యాయుడు ఉపయోగించే అంశాలపై స్పష్టత కల్గి ఉండాలి వ్యక్తిగత మరియు సమూహపు కార్యలాపాలను నిర్వహించే విధంగా బోధన జరగాలి బోధన మొదలుపెట్టే సమయానికి అన్ని బోధనోపకరణాలను సిద్ధం చేసుకొని ఉండాలి. పాఠ్యప్రణాళిక, కృత్యాల ఉదాహరణలు పటాలు, చిత్రాలు, వర్క్‌బుక్స్ అన్నింటిని సిద్ధంగా ఉంచుకోవాలి. పదాలకు సంబంధించిన కార్డులు, చిత్రాలకు సంబంధించిన కార్టులు ఎక్కువగా ఉపయోగించడం ద్వారా బోధన సులభతరం

అవుతుంది. వివిధ మార్పులు చేయడానికి వాటిని అమలు పరచడానికి వీలుగా బోధనా ప్రణాళికను తయారుచేయాలి.

**మీ ప్రగతి పరీక్షించండి - 3**

1. పిల్లల యొక్క అభ్యాసనం ప్రధానంగా ఈక్రింది వాటితో దేనిపై ఆధారపడుతుంది.

   (ఏ) టీచర్  (బి) తల్లిదండ్రులు  (సి) విద్యార్థి  (డి) కరికులం డెవలపర్లు

2. తరగతిగది పరిమాణం మరియు ప్రమాణాలను గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతవరకు ఉంటుంది?

   ...............................................................................................

   ...............................................................................................

   ...............................................................................................

3. పాఠ్య ప్రణాళిక యొక్క ఆవశ్యకతను తెలియచేయండి.

   ...............................................................................................

   ...............................................................................................

   ...............................................................................................

4. ప్రాథమిక తరగతిగదిలో పిల్లల స్థాయికి అనుగుణంగా భాషను ఎలా ఉపయోగించాలి?

   ...............................................................................................

   ...............................................................................................

   ...............................................................................................

## 8.5 ప్రణాళిక వ్యూహాలు

పిల్లలు ఎక్కువ సమయం పాఠశాలలో గడపడం జరుగుతుంది. అందుకని పాఠశాలలో ఉపాధ్యాయులు విస్తృతమైన ప్రణాళికలు ఉపయోగించడంతో పాటు, సంపూర్ణమైన వార్షిక డైరీని సిద్ధం చేసుకోవాల్సి ఉంటుంది. బోధనాభ్యసన అనేది విద్యా విషయక పరోగతిని మరియు పరిపాలనను నిర్వహించే మార్గంగా ఉంటుంది. ఉపాధ్యాయులు కష్టపడి పనిచేసి బోధనాభ్యసన ప్రక్రియను విజయవంతం చేయాలి. ఇక్కడ ఉపాధ్యాయుల రోజువారి నివేదికలు/వారానికి సంబంధించిన నివేదికల ఆధారంగా బోధనాభ్యసన ప్రక్రియ నిర్వహించవలసి ఉంటుది. నిర్ధిష్ఠ అభ్యసన లక్ష్యాలను గుర్తించకపోతే అభ్యసన నిరూపయోగంగా జరుగుతుంది. పాఠ్యపుస్తక రచయితలు, ఉపాధ్యాయులు కల్సి పిల్లల సామర్థ్యాన్ని పెంచే మార్గదర్శకాలను సూచిస్తుంది. వారి అభిరుచి ఆధారంగా ప్రణాళికను

తయారుచేసుకొని నూతన పద్ధతులను అన్వేషిస్తూ నిజజీవితం వినియోగం యొక్క ఆవశ్యకతను వివరించే విధంగా ఉంటే బోధనాభ్యసన ప్రక్రియ ప్రభావంతంగా ఉంటుంది. ఒక పాఠాన్ని ఎలా ప్రారంభించాలి అనే దానికి ఖచ్చితమైన సమాధానం లేదు. పిల్లల మానసిక స్థాయి ఆధారంగా ఉత్సుకత ఆధారంగా ప్రణాళికా అనేది ఉండాలి కాని మార్కుల కోసం ఉండకూడదు. ప్రణాళిక అనేది తెలుసుకోవాలనిపించే విధంగా స్పష్టం చేసే విధంగా ఉండాలి. పిల్లలు వారి స్వంత నిర్ణయాలు తీసుకునే అవకాశాన్ని ఉపాధ్యాయుడు కల్పించాలి. పిల్లలు తప్పుగా సమాధానం చెప్పినపుడు వ్రాసినపుడు కొట్టడం. తప్పు అని (×) వ్రాయడం చేయకూడదు. తప్పుగా ఎందుకు సమాదానం వ్రాసాడో విశ్లేషించి మరోసారి ఆ పొరపాటును చేయకుండా చూడాలి. లోపాలను విశ్లేషించాలి బాలల జ్ఞానం అనేది పునాది నుండి అభివృద్ధి చెందించాలంటే తప్పులను సరిదిద్ది విషయాలను నేర్పించాల్సిన అవసరం ఎంతైన ఉంటుంది.

**మీ ప్రగతిని పరీక్షించండి - 4**

1. సాధారణంగా ఉపాధ్యాయులు ............ మరియు తయారుచేయడం గురించి వివరిస్తారు.
2. విద్యార్థి కేంద్రీకృత పాఠ్య ప్రణాళికలో ముఖ్యమైన అంశాలను వ్రాయండి.

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................
3. సమర్ధవంతమైన అభ్యాసనం కోసం ఎటువంటి ప్రణాళికను తయారుచేసుకోవాలి.

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................
4. అన్వేషణాత్మక దృష్టితో ఆలోచిస్తూ పాఠాన్ని ప్రారంభించే ముందు తయారుచేసే ప్రణాళిక ఎలా ఉండాలని అనుకుంటున్నారు?

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................

## 8.6 మాదిరి పాఠ్య ప్రణాళికలు

ఇక్కడ మనం కొన్ని మాదిరి పాఠ్యప్రణాళికల గురించి చర్చిద్దాం. పాఠ్యప్రణాళికలను విభిన్న సందర్భాలలో విభిన్న అంశాల ఆధారంగా మార్చుకునే అవకాశం ఉంటుంది. ఉపాధ్యాయుడికి మాదిరి

పాఠ్యప్రణాళికలు ఎంత వరకు ఉపయోగపడతాయి. ఏవిధంగా సహాయపడతాయి అనేది మనం ఇక్కడ తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది. పాఠ్యప్రణాళికలు అనేది విద్యార్థి సాధించాల్సిన బోధనా లక్ష్యాలను సులభంగా వివరించానికి సహాయకారిగా ఉంటాయి.

## 8.6.1 మాదిరి ప్రణాళిక – తులికా తరగతి గది

2వ తగరతి బోధించే ఉపాధ్యాయురాలు (తులికా)చే రూపొందించబడిన పాఠ్యప్రణాళిక. ఆమె తయారుచేసిన ప్రణాళికను పరిశీలిద్దాం.

బీహార్‌లోని గ్రామీణ ప్రాంతం అయిన కళ్యాణ్పుర్‌లో ఉన్న ప్రాథమిక పాఠశాలలోని ఉపాధ్యాయురాలు, తులికా పాఠశాలకు ఒకవైపు గ్రామం, మరోవైపు అడవి ఉంది. అక్కడి ప్రజల ప్రధాన వృత్తి వ్యవసాయం అక్కడ నివసిస్తున్న ప్రజలు ఆక్రమణకు గురవడం వల్ల కొందరు ప్రజలు పట్టణంలో రిక్షానడుపువారుగా, వడ్రంగుగా వివిధ వృత్తి పనులు చేసుకుంటూ, వారానికి ఒకసారి ఇంటికి వెళుతూ ఉండేవారు. కొంత మంది పిల్లలు తమ తల్లిదండ్రులతో పొలం పనులకు వెళ్ళేవారు. మరి కొంతమంది తోబుట్టువులను చూసుకుంటూ, వంట పనులు చేస్తూ ఉండేవారు. ఎక్కువ మంది పిల్లల తల్లిదండ్రులు నిరీక్షరాస్యతను కల్గి ఉన్నారు. పిల్లలకు కావల్సిన పుస్తకాలు, వార్తా పత్రికలు అందిస్తూ ఉండేది తులికా. తూలికా బోధించే తరగతిలో 30 మంది విద్యార్థులున్నారు. వారు ఇంట్లో మాట్లాడే వాడుకభాష బోజ్పూర్, కానీ, వారికి బోధనా భాష హిందీ. హిందీకి సంబంధించిన వర్ణమాలను వ్రాయడం, అక్షరాల సహాయంతో పదాలను చదవడం చేయగలరు. కాని వారు ఇచ్చిన కథల పుస్తకాలను స్పష్టంగా చదవలేరు మరియు అర్థం చేసుకోలేరు అలాంటి ఒక కథను పిల్లలకు చెప్పాలనుకుంది. ఆ కథ పేరు "సచ్చామిత్ర" బీహార్ విద్యా బోర్డ్‌కు సంబంధించిన 2వ తరగతి పాఠ్యపుస్తకంలోని 10వ పాఠం.

తూలికా "సచ్చామిత్ర" కథను బోజ్పూరిలో, హిందీలో మాట్లాడుతూ కథను బోధించాలనుకుంది. ఆమె కథను బోధిస్తూ పిల్లలను సమాధానాలు చెప్పమని కొన్ని ప్రశ్నలను అడుగుతూ ఉండేది వాటికి సమాధానాలను బోజ్పూరిలోని చెప్పమని చెప్పింది ఆమెకు ఒక ఆలోచన కల్గింది పిల్లలందరిని చిన్న చిన్న గ్రూపులుగా విభజించి వారికి తెల్సిన, అర్థమైన కథను మరొకరికి చెప్పమంటూ అనడం వలన వారు మరింత ఆసక్తిగా నేర్చుకోగలుగుతారు. అనుకుంది. అంతేకాకుండా భాషకు సంబంధించిన శ్రవణం, పఠనం, లేఖనం, వంటి నైపుణ్యాలను అర్థవంతమైన విధానంలో పిల్లలకు అందించవచ్చు అని ఆలోచించగలిగింది. ఈ విధంగా చేయడం ద్వారా భాషను నేర్పించడంలో అభివృద్ధిని సాధించవచ్చు. వాఖ్యాల అమరిక, పదాల కలయిక, వ్యాకరణ అంశాలను సులభంగా నేర్పించడానికి వీలవుతుందని ఆశించింది. "సచ్చామిత్ర" అనే కథ ఇద్దరు మిత్రుల గురించి వివరించింది. ఇక్కడ ఇద్దరు మిత్రులు ఇంటికి తిరిగి వస్తున్నప్పుడు ఒక ఎలుగుబంటిని చూసారు. ఇక్కడ తూలికా ఆలోచన ఏమిటంటే కథను వివరించడానికి ఆమె పిల్లలకు జంతువుల రకాల చర్చించడంతో పాటు పర్యావరణంలో జంతువుల పాత్ర ఏమిటి అనేది చెప్పాలనుకుంది. అలా ఆమె ఆ కథను రోజుకు 35 ని॥ల చొప్పున

చెప్తూ వారం రోజులో కథను చెప్పడం పూర్తి చేసింది. ఆమె తరగతి గదికి వెళ్ళిన ప్రతిసారి 2/3 సార్లు కథను చదివేది. ఆమె సాధించాలనుకున్న బోధనా లక్ష్యాలు.

- ♦ బొమ్మలు వేసే కృత్యాలతో పిల్లలను నిమగ్నం చేయడం
- ♦ తరగతిగదిలో ప్రతి ఒక్కరికి కథ గురించి మాట్లాడే అవకాశం కల్పించడం
- ♦ చిత్రాల గురించి మాట్లాడి అవకాశాన్ని కల్పించడం
- ♦ పిల్లలు తయారుచేసిన జంతువుల బొమ్మల పేర్లను వ్రాయమనడం
- ♦ కథకు తగిన ముగింపును ఊహించమనడం
- ♦ పరిసరాలలో మీరు చూసిన జంతువుల గురించి చర్చించమనడం

ఆమె తన పాఠ్యప్రణాళికను రోజువారిగా ఈ క్రింది విధంగా వివరించింది.

**మొదటి రోజు :** మీకు బాగా తెలిసిన కొన్ని జంతువుల పేర్లను వ్రాయమనడం

**విధానం :**

- మీరు మీ చుట్టు ఉన్న ప్రాంతంలో చూసిన జంతువుల పేర్లను వ్రాయమని అడుగుతారు.
- మీకు బాగా ఇష్టమైన జంతువులను బొమ్మలను గీచి అది మీ చుట్టు ఉన్న పరిసరాలలో ఎక్కడ చూసారో చెప్పమనడం
- పిల్లలందరు గీసిన, చూసిన, జంతువుల పేర్లను బోర్డు మీద వ్రాస్తూ వాటి అరుపులను తెలుసుకొనే ప్రయత్నం చేయడం

**రెండవ రోజు :** పిల్లల్లో అంచనా నైపుణ్యాలను అభివృద్ధి పరచడం.

**విధానం:**

- కొంత కథను పూర్తిచేసిన తరువాత పిల్లలను విడిచిపెట్టడం
- దాని ఆధారంగా వారు తయారుచేసిన మిగాతా కథకు గల సంకేతాలు అందించడం.
- సంకేతాల ఆధారంగా కథను ఊహించడం
- అన్ని అంశాలను బోర్డు మీద వ్రాయడం

**మూడవ రోజు :** పిల్లల నైపుణ్యాల ఆధారంగా కథను పూర్తిచేయుట.

**విధానం:**

- ఒకసారి కథను పూర్తిగా, బిగ్గరగా పిల్లలకు చదివి వినిపించడం చేయడంతో కష్టమైన పదాలను బోర్డు మీద వ్రాయడం.





- వ్రాసిన పదాలను నోటు పుస్తకాలలో కాపీ చేసుకోమనడం.
- ఎక్కువ సార్లు పునారవృతం అయిన పదాలను గమనించడం.

పిల్లలతో భాషా ప్రయోగ ఆటను ఆడించడం.

**నాల్గవరోజు :** కథ ప్రారంభాన్ని చదవటం, కఠిన పదాలకు అర్థాలను సందర్భాను సారంగా అర్థాలను గ్రహించమని కోరింది.

**ఐదవ రోజు :** పదాల ఆధారంగా కథ చివరన ఉన్న కృత్యాలు పిల్లలతో చేయించింది.

**ఆరవ రోజు :** పాఠ్యాంశం చివరన ఇచ్చిన అన్ని కృత్యాలను పిల్లలతో కలిసి పూర్తి చేయించడం.

**సారాంశం, విశ్లేషణకు చెందిన రోజువారీ ప్రణాళికా విశ్లేషణ**

**మొదటి రోజు**

తూలికా వారు పరిసరాలలో చూసే జంతువుల గురించి మాట్లాడడంతో తన బోధనను ప్రారంభించింది. ఆ పదాలన్నింటిని బోర్డు మీద వ్రాసారు. బోర్డు మీద వ్రాసిన పదాలను పిల్లలు తమ నోటు పుస్తకాలలో వ్రాసుకున్నారు. ఆమె అలా మొదట పెంపుడు జంతువులతో ప్రారంభించి, అడవి జంతువుల వరకు వివరిస్తూ వెళ్ళింది. పిల్లలు వ్రాసుకోవడం పూర్తి అయిన తరువాత, పిల్లలతో కలిసి ఒక ఆటను ఆడడం ప్రారంభించింది. ఆ ఆటలో భాగంగా నేను ఏదైతే శబ్దం చేస్తానో, ఆ శబ్దం ఏ జంతువుకు సంబంధించిందో చెప్పమని అడిగింది. అలా చెప్పిన సమాధానాలను మళ్ళీ బోర్డు మీద వ్రాసింది. వాటిని కూడా నోట్‌బుక్‌లో రాసుకోమని చెప్పింది. మొదట రాసిన జంతువులలో, ఇష్టంగా చెప్పిన జంతువులు ఏవైతే ఉన్నాయో, రెండింటిని జతపరచమని చెప్పింది. ఆ విధంగా తరగతి గదిలోని పిల్లలందరి చేత కృత్యం నిర్వహిస్తూ పిల్లలను భాగస్వామ్యం చేసింది.

**రెండవ రోజు**

తులీకా కథలోని మూడు పాత్రల మీద దృష్టిపెట్టారు. ఆ పాత్రలకు సంబంధించిన చిత్రాలను చూపిస్తూ వాటి గురించి పిల్లలను వివరించమని అడిగింది. అప్పుడు పిల్లలు ఇలా చెప్పడం ఆరంభించారు. అడవిలో ఇద్దరు పిల్లలు నిల్చొని ఉండగా ఒక ఎలుగుబంటి అక్కడ కొచ్చింది ఒక బాలుడు చెట్టు మీద కూర్చొన్నాడు. మళ్ళీ పిల్లలను ఇంకా మీరు ఏమి గమనించారు చెప్పమని అడిగింది. అంటే, అక్కడ పిల్లలు ఏమి చేస్తున్నారు, ఎలుగుబంటి ఏమి చేస్తుంది, అనేది చెప్పమని అడిగారు. మీరు చిత్రాల్లో చూసిన బొమ్మల గురించి కథలను తెలుపమని అడిగింది ముందు, పిల్లలు సందిగ్ధంలో పడ్డా, పిల్లలు వారి ఊహాలకు తగిన విధంగా కథలను చెప్పడం ప్రారంభించారు. కథలు చెప్పిన పిల్లలను ప్రోత్సహిస్తూ మెచ్చుకోవడం జరిగింది. తులికా పిల్లలకు చెప్పింది నేను కథ చదువుతున్నప్పుడు నాతో పాటు మీరు కూడా గట్టిగా చదవండి అని చెప్పింది. ఆమె కథను చదువుతూ ఉన్నప్పుడు చదివే అంశాలను ఒకసారి గట్టిగా, ఒకసారి నెమ్మదిగా చదువుతూ ఉంది. తరగతిగదిలో ఉన్న సగం మంది పిల్లలు తులీకాతో పాటుగా చదవుతూ ఉన్నారు. మిగిలిన పిల్లలు చదవకపోయిన,

కనీసం కథను శ్రద్ధగా వింటూ ఉన్నారు. ఆమె తరగతిగదిలోని పిల్లలను గ్రూపులుగా విభజించారు, అది ఎలా అంటే తక్కువ శ్రద్ధ చూపే పిల్లలను, తెలివిగల పిల్లలను కలిపి గ్రూపులుగా విభజించారు. ఆమె కథ చెప్పడం ఆపేసింది ఎక్కడంటే ఆ ఇద్దరూ మిత్రులు ఎప్పుడైతే ఎలుగుబంటిని కలుసుకున్నారో అంత వరకు చెప్పి ఆపేసింది ఏమి జరిగి ఉంటుంది! ఎప్పుడైతే ఆ ఇద్దరు పిల్లల అడవిలో ఎలుగుబంటిని చూసారో అప్పుడు ఏమి జరిగి ఉంటుంది. ఊహించమని అడిగింది. పిల్లలు, వాళ్ళు ఏదైతే ఊహించారో అది చెప్పారు. ఏ యే పిల్లలు కథ గురించి చెప్పారో వారి పేర్లను బోర్డు మీద వ్రాసారు.

**మూడవ రోజు**

ఈ రోజు తులీకాస్ కథను మళ్ళీ గట్టిగా చదువుతూ ఉంది. ఇంతకు ముందూ ఎప్పుడూ అయితే ఎక్కడ ఆపేసిందో, అక్కడ వరకు చదివి ఆపేసింది మళ్ళీ ఇంతకు ముందులాగే కథ యొక్క ముగింపును ఊహించమని చెప్పింది విదరణాత్మక రీతిలో కథలోని పాత్రలను విశ్లేషించింది ఆమె పిల్లలను కొన్ని ప్రశ్నలు అడిగారు. ఇద్దరు స్నేహితుల ప్రవర్తన ఎలా ఉంది? స్నేహంలో ఏమి జరుగుతుంది? నీవు నీ స్నేహితుని స్థానంలో ఉంటే ఏం చేస్తావు లాంటి ప్రశ్నలను అడిగించారు.

ఆ తరువాత బోర్డు మీద “బాలు” అని వ్రాసి ఆ కథలోని, మీ పుస్తకంలో ఎక్కడైతే “బాలు” ఉందో అక్కడ సర్కిల్ చేయమని చెప్పింది. తరువాత ఆ కథలోని ఎన్ని సార్లు “బాలు” అనే పదం పునారవృతమైనదో చెప్పమని అడిగింది. అలా ఇదే పద్ధతిని “గువాన్” “ముర్ధా” అనే పదాల విషయంలో కూడా ఉపయోగించడం జరిగింది.

పదాలను గుర్తించే ఆట పూర్తి అయిన తరువాత, ఆమె “బేదియా ఆయా” అనే మరొక ఆటను ప్రారంభించింది. ఈ ఆటలో భాగంగా అందరూ పిల్లలను చనిపోయిన మనిషిలాగా, మరియు ఒక పిల్లవాడు బేదియాలాగా నటించడం, అంటే ఎవరైతే వాళ్ళను పట్టుకోవడానికి వచ్చారో ఇక్కడ బేదియా చేయాల్సిన పని ఏంటంటే చనిపోయిన శవాలను తాకకూడా చుట్టూ తిరగడం ఎవరైతే చనిపోయిన శవాలులాగా నటిస్తారో, వాళ్ళు శిలలుగా కదలకుండా నేలమీద ఉండడం అది ఎలా అంటే కళ్ళు మూసుకొని కదలకుండా ముఖం పెట్టి ఉండడం. ఎవరైనా కళ్ళు తెరవడం కాని లేదంటే నవ్వడం కాని లేదంటే శిలలగా ఉన్న వారు కదలడం కాని చేస్తే ఆటనుండి బయటకు పంపేవారు.

పిల్లలందరు ఆట ఆడడం ప్రారంభించారు. ఒకసారి పిల్లలకు ఆట అర్థమైతే వారు శ్రద్ధగా ఆట ఆడతూ ఉన్నారు. పిల్లలందరు నేలమీద ఒకరి తర్వాత ఒకరు కదలకుండా పడుకోవడం ప్రారంభించారు. అందులో సగం మంది పిల్లలు మధ్యలో కళ్ళు తెరచి చూడడం, నవ్వడం చేస్తున్నారు. మొదటి రౌండులో, చాలా తొందరగా గేమ్ పూర్తయింది. కొన్ని రౌండ్స్ తర్వాత ఆట గురించిన మొత్తం జ్ఞానం తెలిసింది. అప్పుడు అనుకున్నారు. పిల్లలు ఇది ఆడడం అంత సులభంకాదు అని.

**నాల్గోరోజు**

నాల్గోరోజు తులీకాస్ కష్టమైన పదాలు చెప్పడంతో కథ ప్రారంభించింది, ఆమె పిల్లలను అడిగింది కథలో కష్టమైన పదాలను గుర్తించమని చెప్పింది. పిల్లలు గుర్తించిన కష్టమైన పదాలన్నింటిని



నోట్స్

తులీకాస్ బోర్డు మీద వ్రాసింది. బోర్డు మీద వ్రాసిన పదాలకు సంబంధించిన అర్థం తెలిసినట్లయితే ఆ అర్థాలతో వాక్యాలను వ్రాయమని పిల్లలను ప్రోత్సహించింది. తరువాత కష్టమైన పదాలకు అర్థాలు చెబుతూ వాటికి కూడా వాక్య నిర్మాణం విద్యార్థులతో చేయించింది.

**ఐదవ రోజు**

తులికాస్ పిల్లలలో కలిసి పాఠ ముగింపులో ఉన్న అభ్యాసాలన్నింటి పూర్తి చేయించింది. అందులో భాగంగా ఒక అభ్యాసంలో గమ్మత్తైన పదాల అమరిక ఇవ్వడం జరిగింది. ఎలా అంటే ఉదాహరణకు కురీసీ మరియు "కితాబు" ఈ రెండు పదాలనుండి ఒక కొత్త పదాన్ని రాయమని అడిగింది. పిల్లలు ఆలోచిస్తూ ఉన్నారు. ఆమె వారికి ఇలా వివరించింది. "సీతా" అలా ఆలోచించి వ్రాయమని చెప్పింది. పిల్లలందరికి చెప్పిన ఉదాహరణ బాగా అర్థమవడం వలన అన్ని ఉదాహరణలు పూర్తి చేస్తున్నారు. అందులో కొందరు తొందరగా పూర్తిచేస్తే కొందరు నెమ్మదిగా చేస్తున్నారు. తొందరగా పూర్తిచేసిన వారిని మరొక అభ్యాసానికి సంబంధించిన అంశాలను పూర్తి చేయమని చెప్పింది. తరువాత ఆమె పిల్లలకు మరొక కృత్యం గురించి వివరించసాగింది. ఇది కాస్త కష్టమైన అభ్యాసం ఇక్కడ అక్షరాలను వెతకడంతో పాటు వాటితో కొన్ని వాక్యాలను రూపొందించాలి. అది అలా పిల్లలచేత అన్ని పూర్తి చేయిస్తుంది. పిల్లలను ప్రశ్నలు అడుగుతూ, తరువాత తులికాస్ అసంపూర్ణ వాక్యాలను బోర్డు మీద వ్రాయడం ప్రారంభించింది. పిల్లల్లో చాలా మంది మౌఖికంగా సమాధానం ఇవ్వగా కొద్ది మంది మాత్రం నోటుబుక్‌లో రాసుకుంటూ సమాధానాలు ఇచ్చారు. ఇలా తరగతిలోని పిల్లందరి చేత ఈ అభ్యాసం చేయించింది.

**ఆరోవ రోజు**

ఆరవరోజు తులీకాస్ వాక్యాలకు సంబంధించిన అభ్యాసాలతో తరగతిగదిని ప్రారంభించింది. మొదటిగా ప్రశ్నా సమాదానాల రకం అభ్యాసం చేయించింది. పిల్లలచేత ప్రశ్నలకు సమాధానాలు చెప్పించడానికి పిల్లలను ప్రోత్సహించింది. అందులో కొద్దిమంది సరిగా సమాధానాలు చెప్పారు. కొద్ది మంది చెప్పలేదు. పిల్లలు చెప్పిన సమాధానాలను మరల తరగతిగదిలో చర్చించింది. ఖచ్చితమైన సమాధానాలను బోర్డు మీద వ్రాస్తూ ఉంది. ఈ విధంగా అన్ని ప్రశ్నలకు సమాధానాలు తెలిపింది. తులికాస్‌లో తరగతిగదిలో తిరుగుతూ ఎంత వరకు పిల్లలు వ్రాస్తూన్నారు, లేనిది గమనిస్తూ ఉంది. తరువాత తను 4వ అభ్యాసంలోని ఇచ్చిన పదాలలో సొంత వాక్యాల నిర్మాణానికి వెళ్ళింది. ప్రతి పదానికి తగినవన్ని ఉదాహరణలు ఇస్తూ పిల్లలకు అర్థమయ్యేలా సొంతవాక్యాల గురించి చెప్పింది. కొద్ది మంది పిల్లలు చాలా కష్టపడ్డారు. వాళ్ళకు మళ్ళీ వివరిస్తూ వ్రాయించింది. తరగతిగదిలోని పిల్లలందరు కనీసం 5 వాక్యాలకు సొంత వాక్యాలు వ్రాసారు. ఇంటిపని ఇచ్చే సమయానికి 3 పదాలు మిగలడంతో వాటిని ఇంటిపనిగా పిల్లలకు ఇచ్చింది.

నోట్స్

**మీ ప్రగతిని పరీక్షించండి - 5**

1. తులీకాస్ తరగతి గది పరిమాణం ఎంత?

   (ఎ) 10 (బి) 20 (సి) 30 (డి) 40

2. తులీకాస్ ఎందుకు పిల్లలను జంతువులకు సంబంధించిన చిత్రాలను గీయమని చెప్పింది బొమ్మలకు సంబంధించిన చిత్రాలు ఉపయోగించకుండా?

   ..............................................................................................

   ..............................................................................................

   ..............................................................................................

3. తులీకాస్ ఎందుకు పిల్లలకు కొన్ని తెలియని జంతువుల పేర్లను గురించి కూడా అడిగింది.

   ..............................................................................................

   ..............................................................................................

   ..............................................................................................

4. తులీకాస్ కథ మొత్తం పూర్తిగా చెప్పకుండా ముగింపును ఊహించమని పిల్లలను ఎందుకు అడిగింది?

   ..............................................................................................

   ..............................................................................................

   ..............................................................................................

5. తులీకాస్ 3వ రోజు వరకు మొదటి సగం కథనే ఎందుకు పునారవృతం చేసింది?

   ..............................................................................................

   ..............................................................................................

   ..............................................................................................

6. మీరు తులీకాస్ తరగతిగదిలోని పిల్లలకు గార్డియన్‌గాని, తల్లిదండ్రులుగాని అయి ఉంటే ఆమె ఉపయోగించిన పాఠ్యప్రణాళిక కాలాయాపాన అయిందని మీరు ఆమెను ఎలా స్వీకరించేవారు

   ..............................................................................................

   ..............................................................................................

   ..............................................................................................

నోట్స్

### 8.6.2 మాదిరి ప్రణాళికా 2 "సాత్పురాఘనే అడవి"

హీనా పద్యభాగానికి సంబంధించిన ఒక ప్రణాలికను తయారుచేసుకుంది. భోపాల్ నగరానికి దగ్గర్లో ఉన్న మంగోల్‌పూరీ పాఠశాలలోని 5వ తరగతి విద్యార్థులకు హిందీ టీచర్‌గా "హీనా" పనిచేస్తుంది. అక్కడి ప్రజలందరూ చిన్న చిన్న గుడెసెలలో నివసిస్తూ ఉంటారు. ఆ ప్రాంతానికి సరి అయిన త్రాగునీరు కాని, మురుగు నీటి వ్యవస్థకాని, విద్యుత్ సదుపాయంకాని, సరియైన రహదారులు కాని లేవు. పిల్లలు చదువుకోవలంటే వీధి దీపాల క్రింద కూర్చొని చదువుకోవాల్సిందే అక్కడి ప్రజలలో ఎక్కువ మంది నిరక్షరాస్యులు, కొద్దిమంది మాత్రమే 5వ తరగతి వరకు చదువు కున్నారు. అక్కడి ప్రజల ప్రధాన వృత్తి రోజు వారీ కూలీ, ఆటోరిక్షా నడపడం, ఇంట్లో పనిమనిషి లాగా ఉండేవారు. పాఠశాలకు వెళ్ళి చదువుకునే పిల్లలు చాలా మంది వాళ్ళ తల్లులకు ఇంటి పనులలో సహాయపడేవారు. హీనా తరగతి గదిలో మొత్తం 25 మంది విద్యార్థులు ఉన్నారు. అక్కడి పిల్లలు ఎక్కువగా హిందీ మాట్లాడుతూ ఉన్నారు. మధ్య మధ్యలో ఉర్దూ, గొండి, మాల్వీ భాషలను ఉపయోగిస్తుంటారు. చాలా మంది పిల్లలకు సరిగా చదవడం కూడా రాదు. ఎవరికైతే కాస్త చదవడం వస్తుందో వాళ్ళ కూడా చాలా తక్కువ వడితో పదాలను నెమ్మదిగా పలుకుతూ చదువుతూ ఉంటారు. ఉదాహరణకు సా .......... త్పూ..............రా ............. కే ..........గా .......నే ...........జం .........గ ................ల........... ఇలా చదువేవారు.

"సాత్పూరాఘనే జంగిల్" అనేది మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని దట్టమైన అటవీ ప్రాంత గురించిన చర్చికు సంబంధించినది హీనా గట్టిగా పద్యాన్ని రెండు మూడు సార్లు చదివింది. ఆమె మధ్యప్రదేశ్‌లోని సార్పూరా అడవి ప్రాంతాన్ని చూపించడానికి మ్యాప్‌ను బోధనోపకరణంగా ఉపయోగించారు. ఆమె 4 రోజులు చెప్పడానికి ప్రణాళికను సిద్ధం చేసుకుంది. ఆమె లక్ష్యాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

- అడవికి సంబంధించిన తమ అనుభవాలు వ్యక్తపరచడం
- గ్రూప్ డిస్కషన్ పద్ధతిని తరగతిగదిలో ఉపయోగిస్తూ పద్యం చదవడంలో ప్రోత్సహించడం.
- పద్యాన్ని లయబద్ధంగా చదవడంతో మరియు భాషను నేర్పిచడంలో సహాయం చేయడం
- పిల్లలలో పద్యం రాయించడం మరియు నేర్పించడం

**ఆమె తయారుచేసుకున్న రోజు వారీ ప్రణాళిక**

**మొదటి రోజు**

- అడవికి సంబంధించిన అనుభవాలను పంచుకోవడం.
- వివిద మార్గాలలో "సాత్పూరాను" వివరించండం
- ఆత్మ విశ్వాసంతో పిల్లలను పద్యం చదివించడం
- జంతువల్ల పేర్లను పిల్లలు తెలుసుకునేలా చేయడం, హిందీలో మరియు తమ వాడుక భాషలో

నోట్స్

**రెండవ రోజు**

- పద్యం చదువుతూ కష్టమైన పదాలను తెలుపమనడం
- చర్చ ద్వారా పద్యం యొక్క ఉమ్మడి అవగాహన అభివృద్ధి
- సమ్మేళన పదాలను గమనించమనడం

**మూడవ రోజు**

- చర్చ పద్ధతి ద్వారా పద్యం యొక్క సమగ్ర భావం తెలుపడు
- అనుభావాల ద్వారా తరగతి గది పరిస్థితులను కల్పించడం
- పిల్లలతో కలిసి పద్యం వెనుక భాగంలోని ముగింపు అభ్యసనాలు పూర్తిచేయడం

**నాల్గోరోజు**

- పిల్లల చేత కృత్యాలు చేయించడం
- సొంత మాటలలో సమాధానం రాబట్టడం
- లయబద్ధమైన పదాలను గుర్తించడం

**రోజువారి పాఠ్యప్రణాలికా విశ్లేషణ**

**మొదటి రోజు**

"హీనా" మొదటిరోజు తన తరగతిని ఈ విధంగా ప్రారంభించింది. మీలో ఎంత మంది అడవిని చూసారు. అడవి గురించి మీకు తెలిసిన విషయాలను హిందీలో మాట్లాడమని అడిగింది. ఆమె వ్రాయడం ప్రారంభించింది, ఏవైతే అంశాలు అడవిని గురించి పిల్లలు వివరించారో, వాటిని, అంటి అడవిలో ఉండే పక్షులు, జంతువులు గురించి, ఏదైతే బోధనా భాష హిందీగా ఉందో, భాషలో పిల్లలను చెప్పమని కోరింది. అలాగే ఆమె పిల్లలను ప్రోత్సహిస్తూ ఉంది. జంతువుల పేర్లను చెప్పమంటూ, అలాగే ఆమె మ్యాప్‌ను ఉపయోగించి మధ్యప్రదేశ్‌లోని "సాత్పూరా" ప్రాంతాన్ని గుర్తించమని చెప్పింది. ఆ తరువాత ఆమె పద్యాన్ని వివరించడం మొదలుపెట్టింది. ఆ రోజు, ఆమె పద్యాన్ని ఎలా చదవాలో చెప్పు పిల్లలచేత ఒకరితర్వాత ఒకరిని చదవమని ప్రోత్సహించింది. చదవడం ప్రారింభించి రెండు పంక్తులు చదివిన తర్వాత, ఒక పిల్లవాడిని లేపి చదవమని అడిగింది. అడవిలో ఉండే క్రూర జంతువుల గురించి పిల్లల ఊహలను చర్చ పద్ధతిలో పద్యంలో వివరించడం జరిగింది.

**రెండవ రోజు**

రెండవరోజు "హీనా" పద్యానికి సంబంధించిన విరణను ఇవ్వడం ప్రారంభించారు. పద్యం మొత్తాన్ని పూర్తిగా చదివి వినిపించారు. ఆ తరువాత ఆమె పద్యంలోని 3 పంక్తులను చదివి వాటి ఆధారంగా ప్రశ్నలను తయారుచేయమని చెప్పించి మధ్యమధ్యలో పిల్లలకు అర్థంకాని కొత్త పదాలకు

అర్థాలు చెపుతూ వాటితో వాక్యం నిర్మాణం చేయించడం చేసారు. పిల్లలకు ఆ విధంగా అభ్యాసాలను పూర్తి చేయించారు.

**మూడవ రోజు**

చర్చా పద్ధతిలో బిగ్గరగా చదువుతూ పద్యాన్ని అర్థమయ్యేలా తరగతిని కొనసాగుతుంది. పిల్లలచేత తమంతట తామే పద్యం చదివిస్తూ వారికి కఠినమైన పదాలకు అర్థాలను తెలుసుకొని ప్రయత్నం చేయమని చెప్పింది. అలా పిల్లలందరి చేత పద్యం చదివిస్తూ తరగతిగదిలోని అందరిని ప్రోత్సహించింది. మధ్యమధ్యలో పిల్లలను ప్రశ్నలు అడుగుతూ చర్చను కొనసాగించింది. ఇద్దరిని, ముగ్గరిని లేచి పద్యం మొత్తాన్ని చదివించింది. ఆ తరువాత బోర్డు మీద రెండు హెడ్డింగ్స్‌తో రెండు గీతలను గీసింది అది ఎలా అంటే “ముజే జంగిల్ అచ్చా లగ్తా హై” “ముజే జంగిల్ అచ్చా నహీ లగ్తా హై” అలా పెట్టేసి అటు, ఇటు, వాటికి సంబంధించిన అంశాలను వ్రాయమని చెప్పింది. చెప్పిన అంశాలను వరుసగా బోర్డు మీద రాసింది ఆ తర్వాత పద్యంలోని భావంను పేరా వ్రాయమని అడిగింది. అలా తరగతిగదిలో చుట్టూ తిరుగుతూ పిల్లలను చేత సమాధానాలు వ్రాయించింది.

**నాల్గో రోజు**

హీనా నాల్గోరోజు, తను గత మూడు రోజులుగా ఏమి నేర్పించాలో అవన్ని మళ్ళీ ఒకసారి పునారావృతం చేసింది. తర్వాత ముగింపు అభ్యాసాలను చేయించింది. చిన్నపాటి చర్చ తర్వాత పిల్లలందరూ ప్రశ్నాలన్నింటికి తగిన సమాధానాలు చెప్పడం ఆరంభించారు. కొన్ని లయబద్ధమైన పదాలు చెప్తూ వాటికి అనుగుణంగా కొన్ని పదాలు చెప్పమని అడిగింది. కొద్ది మంది పిల్లలు అభ్యాసాలను సరిగా చేయలేకపోయారు. వారికి తగిన మార్గదర్శకాన్ని అందిస్తూ పూర్తి చేయించింది. ఒక రోజు మీరు అడవిలో ఉంటే ఏమి చేస్తారో ఒక పేరాగా వ్రాయమని అడిగింది. పిల్లలు వ్రాయడం ప్రారంభించారు. ఎవరికైతే అనుమానాలు ఉన్నాయో వాటికి సమాధానాలు చెప్తూ ఒకసారి తరగతి గదినంతటిని చుట్టేసింది.

**మీ ప్రగతిని పరీక్షించండి - 6**

1. హీనా తయారుచేసుకున్న పాఠ్యప్రణాళిక ప్రకారం ఏ రోజు పిల్లల చేత వ్యాయామానికి సంబంధించిన అభ్యాసాలు పూర్తిచేయలనుకుంది?

   (ఏ) మొదటిరోజు (బి) రెండవరోజు

   (సి) మూడవ రోజు (డి) నాల్గోరోజు

2. భాషా తరగతి గదిలో మ్యాప్‌ను చూపించడం యొక్క ప్రాముఖ్యత ఏమిటి?

   ..........................................................................................

   ..........................................................................................

నోట్స్

................................................................................................

3. హీనా తరగతి గదిలో పద్యానికి సంబంధించిన అర్థాన్ని సరిగ్గా వివరించినట్లయితే హీనా బోధనకు మీరిచ్చే రేటింగ్ ఎంత? మీ సమాదానాన్ని సమర్థించుకోండి.

................................................................................................

................................................................................................

................................................................................................

4. "ఒక వేళ మిమ్మల్ని ఒంటరిగా అడవిలో వదిలివేస్తే" అనే లాంటి ప్రశ్నను అడిగితే మీరు పిల్లలలో ఎలాంటి అభ్యాసన నైపుణ్యాన్ని పెంపొందించినట్లవుతుంది?

................................................................................................

................................................................................................

................................................................................................

5. పిల్లలను స్వతంగా ప్రశ్నలకు సమాదానాలు వ్రాయమని చెప్పడం ఎంత వరకు సరియైనది అంటారు? వివరించండి?

................................................................................................

................................................................................................

................................................................................................

### 8.6.3 అక్షర పద్ధతి

లోకేష్ అను అతను ఢిల్లీలోని దేవ్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో 1వ తరగతికి బోధించే ఉపాధ్యాయుడు పాఠశాల అనేది నగరంలోనే ఉంది కాని ఆ పాఠశాలలో చదువుకునే పిల్లలందరూ తక్కువ, ఆర్థిక స్థాయి కల్గిన పిల్లలుగా చెప్పవచ్చు. చాలా మంది పిల్లల తల్లిదండ్రులు కార్మిక వర్గాన్నికి చెందిన వారుగా చెప్పవచ్చు. అంటే వారు నివసించడానికి వారికి సొంత ఇల్లు కూడా లేదు అని చెప్పవచ్చు. వారు ఒక స్థలంలో నివసిస్తు ఉన్నప్పుడు అక్కడ ఏమైనా నిర్మాణ పనులు జరుగుతూ ఉంటే అక్కడ నుండి వేరొక స్థలానికి మారవలసి వచ్చేది. అలా వారు పనికోసం ఒక నగరం నుండి మరొక నగరానికి మారుతూ ఉండేవారు. ఆ విధంగా జరగడం వల్ల పిల్లలు ఒకే చోట స్థిరంగా చదువుకోవడానికి కుదరకపోయేది. 3 లేదా 4 నెలలు, లేదంటే ఒక సం॥ వరకు మాత్రమే ఒక పాఠశాలలో చదివేవారు ఈ కారణం చేత హాజరు రేటు అనేది వీరికి చాలా తక్కువగా ఉంటుంది.

లోకేష్ తరగతిగదిలో 15 మంది విద్యార్థులున్నారు. ఇంకొక 5 గురు నమోదుకాని పిల్లలున్నారు. వారు ఆ 15 మంది పిల్లల యొక్క సోదరులు సోదరీమణులు తరగతిగదిలో పిల్లల వయస్సు 11/2

సంవత్సరాల నుండి 5/6 సంవత్సరాల వరకు ఉన్నారు. వారందరూ ఆ తరగతి చెందిన పిల్లలు కారు, కాని మొత్తం పిల్లల శ్రద్ధ లోకేష్ తీసుకోవాల్సి ఉండేది. తరగతిగదిలో సరిపడా బెంచీలు కూడా లేవు. కొద్ది మంది పిల్లలు రగ్గుల మీద మరికొందరు తమ ఇంటి నుండి తెచుకున్న చాపల మీద అలాగే నేల మీద కూర్చొనేవారు.

లోకేష్ తరగతిగదిలో హిందీ అక్షరాలు నేర్పిచాలి; ముందుగా లోకేష్ పిల్లలను, మీరు తరగతిగదిలో చూసిన ప్రతి వస్తువు పేర్లు చెప్పమని అడిగారు. అవి ఏంటంటే ఫ్యాన్లు, చైర్లు, నోటుబుక్స్ మొదలగున్నవి. చెప్పమని అడిగారు అతను తయారుచేసుకున్న ప్రణాళిక 4 రోజులకు సంబంధించినదిగా చెప్పవచ్చు.

**తను తయారుచే చేసుకున్న బోధనా లక్ష్యాలు**

- సందర్భోచితంగా అక్షరాలను బోధించుట
- కథా పూరణ పద్ధతి ద్వారా అక్షారాలను నేర్పించుట
- పిల్లల అభిప్రాయాలను చర్చించుట
- పదజాలంను పెంపొందించుట

రోజువారీ ప్రణాళిక ఈ క్రింది విధంగా ఉంది

**మొదటి రోజు**

'ర' అనే అక్షారాన్ని పరిచయం చేయడం

**రెండవ రోజు**

"క" అనే అక్షరాన్ని పరిచయం చేయడం

**మూడవ రోజు**

"స" మరియు "ల" అనే అక్షరాలను పద్యంలో ఎక్కడ వచ్చాయో అక్కడ ఉపయోగించడం

**నాల్గోరోజు**

అక్షరాల ఆధారంగా పదాలను వ్రాయడం నేర్పించడం

**సారాంశం మరియు రోజు వారీ ప్రణాళికా విశ్లేషణ**

**మొదటి రోజు**

క్రీడా విదానంలో "ర" అనీ అక్షారాన్ని పరిచయం చేయాలనుకున్నాడు పిల్లలను అడిగారు, మీలో ఎవరి పేరు "ర" అనే అక్షరంతో మొదలవుతుందో వారి పేర్లను చెప్పమన్నారు. వారి పేర్లన్నింటిని బోర్డు మీద వ్రాస్తూ "ర" అనే అక్షరాన్ని సర్కిల్ చేయమని అడిగింది. ఆ తర్వాత అతడు ఒక బాక్సు

నోట్స్

ఇచ్చి దానిలో ఏవైతే 'ర' అనే అక్షరంతో మొదలయ్యే వస్తువులు ఉన్నాయో గమనించమని చెప్పారు. అవి ఏంటంటే ఉదాహరణకు రుమాల్, రిక్షా, రేడియో, కర్ర, ఇలాంటి పదాలు ఆ బాక్సులో ఉన్నాయి. ఈ విధంగా అతడు 'ర' ఈ అక్షరాన్ని పరిచయం చేయడం జపరిగింది. పిల్లల చేత 'ర' తో మొదలయ్యే రెండు పదాలను వ్రాయమని అడిగారు.

**రెండవ రోజు**

రెండవ రోజు 'క' అనే అక్షరాన్ని పరిచయం చేయాలనుకున్నాడు ఏదైతే 'ర' అనే అక్షరం నేర్పించడానికి ఉపయోగించిన క్రీడా విధానాన్ని ఉపయోగించారు. అప్పుడు మళ్ళీ బాక్సును వాడుతూ "క" అనే అక్షరంతో ప్రారంభం అయ్యే పదాలను వెతకమని చెప్పాడు అలా పిల్లలు చెప్పిన అన్ని పదాలను బోర్డు మీద వ్రాసారు 'ర' విషయంలో ఎలా అయితే చేసిందో అలా "క" అనీ అక్షరాన్ని నేర్పించారు.

**నాల్గోరోజు**

పిల్లలు నాలుగు అక్షరాలను గుర్తించే విషయాలను నాల్గోరోజు వివరించారు ఇది వాళ్ళకు పునర్విమర్శ తరగతిగదిలాగా ఉపయోగించడం జరిగింది పిల్లలు చెప్పిన 4 అక్షరాలను ఉపయోగించి పదాలు వ్రాయడం గురించి వివరించారు. అక్కడ 4 బాక్సులను పిల్లలకు ఇచ్చేసి పిల్లలందరి చేత 4 అక్షరాలను వివరించారు. చివరగా పిల్లలకు "సల్వార్" అనే పదాన్ని ఇచ్చి అది అక్కడున్న నాలుగు బాక్సులలో ఎక్కడ ఉందో గమనించమని అడిగారు. లోకేష్ పిల్లలందర్ని చర్చా పద్ధతి ద్వారా పిల్లలచేత సరియైన సమాధానం చెప్పించే పద్ధతిని నేర్పించారు.

**మీ ప్రగతిని పరీక్షించండి - 7**

1. లోకేష్ నాల్గో రోజు ప్రణాళిక ఏమిటి?

   (ఎ) "స" అనే అక్షరం　　(బి) "ప" అనే అక్షరం

   (సి) "ద" అనే అక్షరం　　(డి) పాఠ్యాంశ పునిర్విమర్శ

2. లోకేష్ అక్షరాలు నేర్పించడంలో ఖచ్చితమైన విదానం ఉపయోగించాడా? అవును అయితే ఎందుకో వివరించండి?

   ..............................................................................................

   ..............................................................................................

   ..............................................................................................

3. "సల్వార్" అనే పదాన్ని వివరించడానికి లోకేష్ ఉపయోగించిన మ్యాజిక్ బాక్స్ పద్దతి సరియైనదా? అలా చేయకుండా నేరుగా సమాధానం చెప్పుంటే బాగుండేదా?

   ..............................................................................................

   ..............................................................................................

   ..............................................................................................





### 8.6.4 మాదిరి పాఠ్యప్రణాళిక - తరగతిగది - రాధా

రాజస్థాన్‌లోని అటారు బ్లాక్‌లోని ప్రాథమికోన్నత తరగతికి రాధా ఉపాధ్యాయులుగా పనిచేస్తుంది. ఆమె ఆంగ్లం బోధించే ఉపాధ్యాయురాలు అక్కడి పిల్లలు అటుగ్రామీణ ప్రాంతం మరియు పట్టణ ప్రాంతంలోని పిల్లలందరూ ఉంటారు. చాలా మంది తల్లిదండ్రులు వ్యవసాయం మరియు కిరణ షాపుల్లో, చిన్న చిన్న హొటల్‌లో, చెప్పుల షాపుల్లో పనిచేస్తున్నారు. పాటశాలకు సక్రమంగా వచ్చే పిల్లలలో సక్రమంగా వచ్చే పిల్లల తల్లిదండ్రులందరు వ్యవసాయం చేసుకునేవారు బడి మధ్యలో మానేసే పిల్లల హాజరు శాతం రాధా తరగతిగదిలో ఎలా ఉంటుందంటే ఎప్పుడైతే వ్యవసాయానికి సంబంధించిన పనులు జరుగుతాయో ఒక సంవత్సరంలో అప్పుడు హాజరు శాతం తక్కువగా ఉండేది.

రాధా తరగతిగదిలో 41 మంది పిల్లలున్నారు. ఆమె 8వ తరగతికి బోధిస్తుంది. ఆమె అవకాశం దొరికితే పద్యం చెప్పడం ప్రారంభించేది ఆమె పద్యం చెప్పడానికి తనకు తగిన ప్రణాలికను రూపొందించింది. ఆ ప్రణాళికా లక్ష్యాలు

- పిల్లలను చర్చ ద్వారా పద్యం చెప్పించడం
- పద్యానికి సంబంధించచిన మానసిక చిత్రాన్ని పిల్లలో ఏర్పరచడం
- చర్చా పద్ధతి ద్వారా భాషా నైపుణ్యాల అభివృద్ధి
- ఆంగ్ల పద్యాలు నేర్చకోవడంలో పిల్లల ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడం

**మొదటి రోజు**

- వర్షానికి సంబంధించిన చర్చను మరియు అనుభవాలను తెలియపరచడం
- పద్యాలను వల్లె వేయిస్తూ తరగతిగది కృత్యాలు చేయించుట
- చర్చా పద్దతిలో పద్యం యొక్క అర్థాన్ని చర్చించడం
- గ్రూప్ యాక్టివిటి పద్ధతిన కఠినమైన పదాలకు అర్థాలను వెతకమనడం

**రెండవరోజు**

చిత్ర రూపంలో పద్యంలోని విభక్తులకు ఒక అంశాన్ని ఊహించుట

పద్యం యొక్క నేపథ్యంను చర్చించమనడం

**మూడవరోజు**

పద్యంలో వచ్చిన విశేషణాలను గుర్తించమనడం

**నాల్గోరోజు**

పాటం చివరన అభ్యాసాలు చేయించడం

**విశ్లేషణ ఆధారంగా రోజు వారీ ప్రణాలిక**

**మొదటిరోజు**

మొదటి రోజు తరగతిగదిలో రాధా వర్షానికి సంబంధించిన అనుభవాలను పిల్లలకు ప్రశ్నా సమాధాన పద్ధతిలో చర్చించారు ఆ తరువాత ఒక క్రీడా కృత్యాన్ని ప్రారంభించింది. ఆకృత్యంలో భాగంగా "వర్షం" అనే పదం విన్న వెంటనే వాళ్ళ బుర్రలో వచ్చిన కదలిక ఒక పిల్లవాడిని లేపి మొత్తం పద్యాన్ని వివరించమని చెప్పారు. ఇంకోకరిని లేపి పద్యానికి సంబంధించిన కృత్యాలు చేయమని చెప్పారు. పద్యాన్ని అర్థం చేయడంలో కృత్యాలను తరగతి గదిలో వివరించారు.

**రెండవ రోజు**

వారి గ్రామాలకు సంబంధించిన చిత్రాలను గీయమని రెండవరోజు పిల్లలకు చెప్పారు. మొత్తం గ్రామాన్ని గీయడంలో ఎవరైతే ఇబ్బందులు పడుతున్నారో వారికి తగిన మార్గదర్శకత్వాన్ని అందించారు. కాని పిల్లలకు చాలాకష్టం అయింది. అపుడు తను మీరు ఇంటి నుండి పాఠశాలకు వెళ్ళే దారికి సంబంధించిన రూట్ మ్యాప్ సంబంధించిన లాండ్ మార్కును రాయమని అడిగింది. ఒక పెద్ద గుడిసెను చెట్లు, చిన్న చిన్న రోడ్లతో ఉన్న వాటిని గీసారు. గుడిసెలకు బెట్లకు, ఉపయోగించాల్సిన విభక్తులను ఆమె వివరించారు. అలా ఆమె విభక్తులకు సంబంధించిన కృత్యాలను పిల్లలు చేత చేయించారు అలా చేయించే సమయంలో పిల్లలు "ఆరౌండ్" మరియు "బిహైండ్" అనే విభక్తులను ఎలా వాడాలో తెలియలేదు. కాని రాధా టీచర్ తగిన ఉదాహరణలో ఆ విభక్తులను ఎలా వాడాలో తెలియచేసారు. ఆవిధంగా రెండవరోజు తరగతి ముగిసింది.

**మూడువ రోజు**

రాదా మూడవ రోజు పిల్లలను పద్యం చదవమంటూ కొన్ని అంశాలను వివరించమని కోరింది, అది కూడా ప్రశ్నా సమాధాన పద్ధతిలో "గార్డెన్" అనే ఒక పదాన్ని బోర్డుమీద వ్రాసి దానికి సంబంధించిన విభక్తులను ఇలా చెప్పారు. గ్రీన్, హ్యాజ్, మరియు బిగ్, అలా మనం నేర్చుకున్న పద్యంలో ఉన్న విభక్తులను గుర్తించమని అడగారు. అలాగే వాటితో కొన్ని పదాలను తయారుచేయమని అడిగారు. అలా పిల్లలకు పద్యానికి సంబంధించిన పూర్తి భావం తెలిసింది.

## నాల్గోరోజు

రాధా అభ్యాసాలు చేయించడం ప్రారంభించారు ఏవైతే ప్రశ్నలకు సమాదానాలు తెలియవో వాటిని గట్టిగా చదవడం ప్రారంభించారు. ఆ ప్రశ్నాలకు వాడుక భాషలో మరియు హిందీలో కూడా వివరించారు. పిల్లలు చెప్పిన సమాధానాలను బోర్డు మీద వ్రాయడం ప్రారంభించారు. ఆ తరువాత వాటిని ఆంగ్లంలోకి అనువదించారు. చివరకు పిల్లలు ఆ అభ్యాసం లోని అన్ని ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకునేలా పిల్లలను ప్రోత్సహించారు.

నోట్స్

**మీ ప్రగతిని పరీక్షించండి - 8**

1. రాధా ఏ విషయాన్ని బోధిస్తుంది.

   (ఎ) హిందీ (బి) ఇంగ్లీష్

   (సి) సామాన్యశాస్త్రం (డి) గణితం

2. రాధా చివరి రోజు ప్రశ్న జవాబులు రాయించేటపుడు వేరే ఏదైనా భాషను ఉపయోగించారా? అవును అయితే వివరించండి?

   ......................................................................................................

   ......................................................................................................

   ......................................................................................................

3. 3వ తరగతి కోసం ఒక పాఠం ప్రణాళిక చేయండి.

   ......................................................................................................

   ......................................................................................................

   ......................................................................................................

### 8.6.5 ప్రభావవంతమైన పాఠ్యప్రణాళికకు కథ చెప్పుట అనే వ్యూహం

కౌశల్ 5వ తరగతి విద్యార్థులకు పరిదాబాద్‌లో హర్యానాలో ఆంగ్లం బోధించును అతను 25 మంది జుట్టు పిల్లలకు బోధించును వారంతా దిగువ మధ్య తరగతి కుటుంబాలకు చెందినవారు ఎక్కువ శాతం తల్లిదండ్రులు రోజూ వారి కూలీలు కొంతమంది రోడ్డు మీద పళ్ళు విక్రయించేవారు పిల్లలు ఇంట్లోని రోజూవారి పనులు చేసి మరియు వారి తోబుట్టువలును చూచుకొని పాఠశాలకు వస్తారు.

హార్యానా బోర్డు 9వ తరగతి పాఠ్యపుస్తకములోని 9వ పాఠము ఈ రోజు చెప్పదలచెను ఈ పాఠమున నరేంద్ర అనే బాలుని యొక్క బాల్యము గురించి వుండును అతను చివరికి సంఘములో ఒక గొప్ప వ్యక్తి కౌశల్ తరగతి గదికి వెళ్ళెముందు ఒకసారి పాఠమును చదువుకొనెను.

#### మొదటి రోజు

కౌశల్ పిల్లలను వాళ్ళ బాల్య లేదా చిన్ననాటి అనుభవాలను ఒకరితో ఒకరు పంచుకొనమనెను అంతేగాక వాళ్ళు సరదాగా గడిపిన సంఘటనలు, వాళ్ళు పొందిన శిక్షలను చర్చించుకోమనెను అతను పిల్లలోని బిడియమును పోగొట్టుటకు తన చిన్ననాటి విషయములను వర్ణించెను అతను ఆ విధమూగా చేయుటవలన పిల్లలో బిడియముపోయి వారి చిన్న నాటి అనుభవములను తొటి పిల్లలతో పంచుకొనిరి కౌశల్ పాఠ్యంశములోని పాఠ్యవిషయమును బిగ్గరా చదవసాగెను వారిలో చాలా మందికి ఇంగ్లీషు చదువుటరాదు చదవగలిగిన వారు కూడా ఏదో ఒకటి రెండు పదములను అవి కష్టము మీద చదువును కౌశల్ పాఠ్యాంశమును వివిధ కృత్యములతో వివిద స్వరములతోను చదివెను ఆ

సమయంలో ప్రాంతీయ భాషనుపయోగించి పాఠ్యాంశమును బాగుగా వివరించెను కౌశల్ నరేంద్ర యొక్క బాల్యమునకు సంబంధించి మూడు పేరాలను చదివిను అప్పుడు అతను పిల్లలను నరేంద్ర ఎటు పిల్లవాడుఅని అడిగెను తిరిగి మరల కథను చదివెను పిల్లలు నరేంద్రను గురించి వాళ్ళకు తోచిన అభిప్రాయములను గూర్చి మాట్లాడుకొనుట సాగించిరి ఈ విధమైన వివరణ మరియు చర్చల తదుపరి కౌశల్ బోర్డుమీద ఈ క్రింది నివ్వబడిన ప్రశ్నల లిస్టు వ్రాసెను.

పేరు ..............................................................................................

వయస్సు ..............................................................................................

తల్లిపేరు ..............................................................................................

మీ తల్లి ఏమి చేయును ..............................................................................

తండ్రి పేరు ..........................................................................................

మీ తండ్రి ఏమి చేయును ............................................................................

నీ కేమి ఇష్టం .......................................................................................

నీ కేమి అయిష్టం ...................................................................................

అప్పుడు కౌశల్ పిల్లలను పాఠ్యంశములోని నరేంద్రకు సంబంధించిన ప్రతి విషయమును కనుగొని ఆ విషయమును ఒక క్రమబద్ధముగా వ్రాయమని మొదటి అభ్యాసము కింద నిచ్చెను అంతేగాక వాళ్ళతోటి పిల్లలతో మాట్లాడి వారి స్నేహితులతో కలిసి అందర్ని ప్రశ్నలకు సమాధారాలు వ్రాయమని అడిగారు. అమ్మాయిలు, అబ్బాయిలు ముందుగా ఒకరితో ఒకరు మాట్లాడడానికి సంశయించినా తరువాత వారు మాట్లాడారు.

**రెండవ రోజు**

కౌశల్ మొదటి రోజు చేసిన కృత్యాల గురించే మాట్లాడుతూ ఉన్నారు. ఈ తరువాత వాడుక భాషలో కథ మొత్తం చదివాడు క్లిష్ట పదాలను అలాగే చదువుతూ వెళ్ళాడు ఆ తరువాత తరగతివిని పిల్లలను 4 గ్రూపులుగా విభజించారు. నరేంద్ర గురించి చర్చించమని అలాగే కొన్ని పాయింట్లో వ్రాయమని చెప్పారు. కౌశల్ పిల్లలకు చెప్పారు, ఎవరితోనైనా మాట్లాడేటపుడు చాలా మృదువుగా మాట్లాడాలి అని చెప్తూ తరగతిగదిలో అటు ఇటూ తిరుగుతూ ఉన్నారు.

**మూడవ రోజు**

గ్రూపు యాక్టివిటి ద్వారా ఇచ్చిన కృత్యాలను పిల్లలు చేసారు. కౌశల్ వారికి మార్కులు ఇస్తూ వాళ్ళ ప్రతిభా ఆధారంగా గ్రూపులకు లేటింగ్ ఇచ్చారు. ప్రతి గ్రూపు నుండి ముఖ్యమైన అంశాలను తీసుకొని బోర్డు మీద వ్రాసారు. అలా చర్చిస్తూ తరగతి గది సమయం పూర్తయ్యే వరకు వారు మొత్తం కృత్యాలు చేస్తూ ఉన్నారు.





**నాల్గోరోజు**

కౌశల్ చివరిలో అధ్యాయం వెనకాల ఉన్న అన్ని ప్రశ్నలకు పిల్లలకు నుండి సమాదానాలు రాబట్టే పనుల్లో ఉన్నారు. మొత్తానికి పిల్లలు అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాసారు. వాటిన్నింటిని కౌశల్ బోర్డుమీద వ్రాసారు. ఈ విధంగా అతను చర్చా పద్ధతి ద్వారా అన్ని కృత్యాలు పూర్తిచేసారు.

**మీ ప్రగతిని పరీక్షించండి - 9**

1. కౌశల్ రెండవ రోజు కథను చెప్తున్నపుడు ఏ భాషను ఉపయోగించారు?

   ఎ) స్థానిక భాష నుండి పదాలు బి) ఇంగ్లీషు పదాలు

   సి) ఉర్దూ పదాలు డి) హిందీ పదాలు

2. ఎందుకు కౌశల్ పిల్లలను నరేంద్ర గురించి వ్రాయడం ఆపించి ఒకరి, గురించి మరొకరు వ్రాయండి అని ఎందుకు చెప్పారు?

   ........................................................................................................

   ........................................................................................................

   ........................................................................................................

3. ఎందుకు తరగతిని 4 గ్రూపులుగా విభజించారు

   ........................................................................................................

   ........................................................................................................

   ........................................................................................................

4. సమర్థవంతమైన అభ్యాసనంలో బృంద కృత్యం ఎలా ఉపయోగపడుతుంది?

   ........................................................................................................

   ........................................................................................................

   ........................................................................................................

5. తరగతిగదిలో చర్చా పద్ధతిలో చెప్పడం ద్వారా తరగతి అంతా గందారగోళంగా మారింది? కౌశల్ ఉపయోగించిన పద్ధతి సరియైనదేనా?

   ........................................................................................................

   ........................................................................................................

   ........................................................................................................

## 8.7 పోస్టర్లు మరియు ప్రకటనలు

సమర్థవంతమైన పాఠ్యప్రణాళికకు ప్రకటనలు, పోస్టర్లు చాలా ముఖ్యం జీవితానికి, పర్యావరణానికి సంబంధించిన అనేక అంశాలు వాటి ద్వారా సులభంగా వివరించవచ్చు. వీటిని మనం అధికారంగా బోధనాపకరణాలు అని అనుకోలేము. కాని వీటి గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం ఇవి చాలా చిన్న విషయాలు అయినప్పటికి, పిల్లలకు సులభంగా వివరించవచ్చు మనం వివిధ రకాల సైన్ బోర్డులు, పోస్టర్లు మరియు ప్రకటనలు చూస్తూ ఉంటాము. అవి షాపులకు, ఆఫీస్‌లకు, మార్కెట్‌లకు సంబంధించినవి చాలా తక్కువ అక్షరాస్యత ఉన్నవారు కూడా వాటిని చూడగానే అర్థమయ్యేలా ఉంటాయి. అలాగే కావల్సిన సమాచారాన్ని ప్రజలకు సులువగా చేర్చుకోగలము ఇలాంటి విషయాలు పిల్లలులో చదివే నైపుణ్యాలను పెంపొందిస్తాయి.

పోస్టర్లు ప్రకటనలుగా మనం అనేక రకాలుగా ఉపయోగిస్తాము. మీరు మీ పిల్లలకు చెప్పండి వివిధ అంశాలకు సంబంధించిన పోస్టర్లు సైను బోర్డు మరియు ప్రకటనలు పిల్లలకు ప్రాజెక్టుల రూపంలో ఇవ్వవచ్చు వివరణ, ప్రదర్శన, చదువే నైపుణ్యాలను పెంపొందించడానికి పోస్టర్లును వాడతారు.

ప్రాథమిక తరగతి గదిలో ఉదాహరణకు 3వ తరగతిలో చిత్రాలకు సంబంధించిన పదాలను ఒక క్రమపద్ధతిలో రాయగలరు సైన్ బోర్డు అంటే ఏమిటి? ఆ బోర్డులో ఏమి వ్రాసింది దాని మీద ఉన్న బొమ్మలు దేనిని సూచిస్తాయి. లాంటి ప్రశ్నలను పిల్లలకు అడగవచ్చా అలాగే సొంత పదాలతో సందేశాలను వ్రాయడానికి పిల్లలను ప్రోత్సహించాలి.

**మీ ప్రగతిని పరీక్షించండి - 10**

1. మన పరిసరాల ఆధారంగా పోస్టర్లు, ప్రకటనలు ఎలా రూపొందించవచ్చు

   ఎ) కష్టగా　　　　బి) అకర్షణీయం కాని మార్గాలుగా

   సి) సులభమైన మరియు ఆకర్షణీయమైన మార్గాలుగా

   డి) బోరింగ్ మార్గాలుగా

2. 5వ తరగతి పాఠ్య పదానికి ఎలాంటి పోస్టర్లు తయారుచేయవచ్చు?

   ..............................................................................................

   ..............................................................................................

   ..............................................................................................

3. మీరు మీ ప్రాంతంలో చూసిన 20 పోస్టర్లు జాబితాను రూపొందించండి.?

   ..............................................................................................

   ..............................................................................................

.....................................................................................

4. తరగతిగదిలో పోస్టర్లు ప్రకటనల ప్రాముఖ్యత ఏమిటి?

.....................................................................................

.....................................................................................

.....................................................................................

5. 1వ తరగతికి కొన్ని ప్రకటనల ఆధారంగా పాఠ్యప్రణాళికను తయారుచేయండి?

.....................................................................................

.....................................................................................

.....................................................................................

## 8.8 పాఠ్య ప్రణాళిక ఎలా తయారుచేయాలి

తరగతిగదిలో రెండు ముఖ్యమైన అంశాలున్నాయి. ఒకటి ఉపాధ్యాయుడు రెండు విద్యార్థి బోధనలో భాగంగా జ్ఞాన సముపార్జన చేయడం జరుగుతుంది. వాటితో పాటు ముఖ్యమైన అంశాలు పాఠ్యపుస్తకాలు, పాఠ్యాంశాలు, పరీక్షలు, అలాగే తల్లిదండ్రుల ఆలోచనలను అంచనా వేయడం పాఠ్య ప్రణాళిక తయారీలో పైన చెప్పిన విషయాలన్నింటిని గుర్తు పెట్టుకోవాలి పిల్లలకు బోధించడానికి మంచి ప్రణాళిక తయారుచేసుకోవాలి.

ఉపాధ్యాయుడికి ప్రణాళిక తయారీలో లక్ష్యాలు సాధించడంతో పాటు సర్దుబాటు మార్చే విధాలుగా ప్రణాళిక తయారుచేసుకోవాలి ముందుగా లక్ష్యాలు తయారుచేసుకోవాలి. వాటికి అనుగుణంగా ప్రణాళిక తయారుచేసుకోవాలి. ఒక పాఠ్యప్రణాలిక ఎలా తయారుచేయల్లో చూద్దాం.


ఒక ప్రాథమిక పాఠశాలలో భాషోపాధ్యాయుడు 3వ తరగతి విద్యార్థులకు ఒక పరీక్షను నిర్వహించెను. ఆ పరీక్ష ఏమనగా పుస్తకములో నుంచి ఒక కథను చెప్పడం ఆ తరగతి గదిలో 30 మంది విద్యార్థులు కలరు. ఒక్క మయాంక్ తప్ప అందరూ తిరిగి కథను చెప్పారు. ఎక్కువశాతం విద్యార్థులు 10కి 6 మార్కులు పొందగా, ప్రకృతి మాత్రం అత్యధికంగా 10కి 8 మార్కులు సాధించెను. కాని మయాంక్ మాత్రం 10కి 2 మార్కులు మాత్రమే సాధించగల్గెను. ఉపాధ్యాయుడు మయాంక్ యొక్క మార్కులను తరగతి గదిలోని విద్యార్థులకు చెప్పగా, వారంతా అతనిని చూచి హేళనగా నవ్వుట, ఎగతాళి చేయుట జరిగినది. మయాంక్‌కి మాత్రం తనకు ఎందుకు తక్కువ మార్కులు వచ్చినవన్న విషయము అవగాహన కాలేదు. అతను అందరూ చెప్పినట్లు గానే కథను చెప్పెను. అతను తరగతి గదిలో నిశబ్ధంగా కూర్చిండిపోయెను, సంతోషము లేకుండా వుండెను. తదుపరి అతను ఉపాధ్యాయుని తనకు అందరి కంటే తక్కువ మార్కులు రావటానికి గల కారణమేమని ప్రశ్నించెను. అప్పుడు ఉపాధ్యాయుడు అతనితో “నేను పుస్తకములో వున్న కథను మాత్రమే చెప్పమన్నాను, కానీ, నీ మనసుకి తోచిన కథను కాదు కదా?” అని ప్రశ్నించెను. దీని తరువాత మయాంక్ తరగతి గదిలో నిర్వహించు ఏ విధమైన కృత్యములలోను ఉత్సాహముగా పాల్గొనలేదు సరికదా ఆ పాఠనాలకు హాజరవుటకు కూడా ఇష్టపడలేదు. మయాంక్ తల్లిదండ్రులకు అతనిని పాఠశాలకు పంపుట అనునది కష్టమైన కృత్యముగా అనిపించినది.

**ఉదాహరణ-2**

ఇది కూడా భాషా తరగతిలోని 3వ తరగతి విద్యార్థులకు నిర్వహించబడిన పరీక్ష. ఉపాధ్యాయుడు విద్యార్థులను ఆవు గురించి 5 వాక్యాలను చూచిగానీ సొంతంగా గానీ తమ నోటు పుస్తకము లో వ్రాయమని చెప్పెను. ఆ వ్యాకాలు–

1. ఆవు మనతల్లి.
2. ఆవుకి నాలుగు కాళ్ళు కలవు.
3. ఆవు పచ్చ గడ్డి తినును.
4. ఆవు పాలు ఇచ్చును.
5. ఆవు పేడతో పిడకలు చేయుదురు.

మరలా ఆ ఉపాధ్యాయుడు ఈ వాక్యాలు గుర్తుంచుకొని పరీక్షలో వ్రాయమనెను, వాక్యమునకు ఒక మార్కు ఇవ్వబడునని చెప్పెను. ఎవరైతే ఈ 5 వాక్యములను సరిగా వ్రాయుదురో వారికి 5 మార్కులు ఇవ్వబడునని చెప్పెను.

ఉపాధ్యాయుని ఆధ్వర్యంలో, వారి అదేశం ప్రకారం, తరగతి గదిలోని పిల్లలంతా 5 వ్యాక్యాలనూ చేసుకొని, గుర్తుంచుకొని, ఉపాధ్యాయుడు ఇచ్చిన క్రమములో వాక్యాలు రాయుట జరిగినది. కాని

నీలమ్ మాత్రము ఆ 5 వాక్యములను వారి ఆదేశాలను భిన్నంగా వ్రాయుట జరిగినది. ఆ 5 వాక్యములు ఈ క్రింది విధముగానున్నవి.

1. ఆవు మన తల్లి.
2. ఆవుకు నాలుగు కాళ్ళు కలవు.
3. మా ఇంట్లో చాలా ఆవులు ఉన్నాయి.
4. ఆవు పాలు మాకు డబ్బు తెస్తుంది.
5. జీదూ వాళ్ల ఆవుకు ఆవు దూడ కలదు.

చాలా మంది పిల్లలకు 5కు 5 మార్కులు వచ్చినవి. నీలమ్ 5 వ్యాకములను దోషము లేకుండా వ్రాసినప్పటికి 2 మార్కులు మాత్రమే వచ్చినవి.

ఇవి కేవలం రెండు ఉదాహరణలు. ఈ విధమైన మదింపు నిజానికి ఒక ప్రమాణమునకు లోబడి వాటికి ప్రతినిధిగా వుండును. సాధారణంగా మన దేశంలో ఈ విధమైన పద్ధతిని మదింపు కొరకు ఉపయోగిస్తారు. ఈ రకమైన మదింపు పిల్లలలో అందోళన, అభద్రత, ఉద్రిక్తత, అవమానించబడ్డాను అనే భావనలకు దారి తీయును. పాఠ్యా పుస్తకములోని అంశాలను బట్టీ పట్టి గుర్తుంచుకొనుట, వల్లె వేయుటవంటివి నిజానికి భాషా సామర్థ్యమును మదింపు చేయుట కాదు. మదింపు అనునది నిజానికి పిల్లల యొక్క ఊహా, సృజనాత్మకతకు స్థానాన్ని కలిగి వుండాలి.

ప్రస్తుత పరిస్థితులలో అన్ని సందర్భాలలో పిల్లలను మదింపు చేయడం ఒక అవసరమైన అంశంగా పరిగణించడం జరుగుతుంది. మదింపు అనేది నిర్ణయించిన సమయంలో, నిర్ణయించిన అంశాల ఆధారంగా జరుగుతుంది. మౌఖిక పరీక్షలు ఎప్పుడైనా పెట్టుకోవచ్చు. కానీ రాత పరీక్షలు ఒక ప్రత్యేక సమయంలో, అంటే, కేటాయించిన సమయంలోనే పూర్తి చేసుకోవాలి. పిల్లల్లో రాత పరీక్ష అనగానే ఒక రకమైన భయం కలుగుతుంది. దానిని దూరం చేసే ఉద్దేశ్యంతోనే ఈ మదింపు అనే అంశాన్ని ప్రారంభించారు. అంటే రాత పరీక్షలకు చెప్పేవారు ఒకరు, ప్రశ్నాపత్రం తయారుచేసేవారు ఒకరు, మూల్యాంకనం చేసేవారు ఒకరు, అవడంతో పిల్లల్లో ఎంతో కొంత సందిగ్ధత ఏర్పడుతుంది.

**మీ అభివృద్ధిని పరీక్షించుకోండి -1**

(1) ప్రస్తుత మదింపు వ్యవస్థ, పిల్లల్లో సాధ్యంకాని స్థితి ఏది?

(ఎ) ఉద్రిక్త స్థితి

(బి) అభద్రతాస్థితి

(సి) అందోళన, అవమాన స్థితి

(డి) ఆనంద స్థితి

నోట్స్

(2) మీరే ఉపాధ్యాయులైతే మయాంక్ సమాధానమును ఎలా మదింపు చేసేవారు?

..........................................................................................

..........................................................................................

..........................................................................................

(3) నీలమ్ తక్కువ మార్కులు పొందుటకు గల కారణములను గురించి ఏమని ఆలోచిస్తారు? సవివరముగా వివరించండి.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

## 10.3 ఎందుకు మదింపు?

మదింపు అనునది ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఉపయోగపడు ఒక సాధనం. ఈ మదింపు వలన ఒక వైపు పిల్లాడి యొక్క సామర్థ్యాలు, ఏమి చేయగలడు, వయసు అవసరాలు, అభ్యసన వేగము, ఆ పిల్లవాడియొక్క ప్రస్తుత అభ్యసన స్థాయి, మొదలైనవి. తెలుసుకొనుటకు, ఇంకొక వైపు ఉపాధ్యాయునకు, ఒకొక్క పిల్లవాడికి, ఏ విధమైన పనిని ఇచ్చి అభ్యసనను మెరుగు పరచవచ్చును అనే విషయ అవగాహన పొందుటకు ఉపయోగపడును.

మదింపు అనునది కేవలం మార్కులు ఇచ్చుటకు మాత్రమే చేయకూడదు. ఎవరు ఎన్ని మార్కులు పొందారు అన్న విషయము ముఖ్యంకాదు. మదింపు అనునది ఎప్పటికీ పిల్లల సాధనా సోపానంలో అత్యధిక సాధనా స్థాయి నుంచి అతి తక్కువ సాధనా స్థాయిలోని శ్రేణి స్థానమును కల్గి వుండుట కాదు (దురదృష్టవశాత్తు సామాన్యంగా మనము మదింపును ఈ విధముగా చేయుచున్నాము). మదింపు యొక్క ముఖ్య లక్ష్యమేమనగా, ఉపాధ్యాయుడు తన బోధనాభ్యసన ప్రక్రియలోని ఖాళీలను కనుగొని వాటిని తన తదుపరి తరగతి గదిలో ఏ విధమైన బోధనాభ్యసన ప్రక్రియ ద్వారా పూరించవచ్చు అనే విషయ నిర్ధారణకు ఉపయోగపడుట. మదింపు అనునది పిల్లవాడు తనలోని మార్పును, ప్రగతిని, తనంతటతాను గుర్తించి, అవగాహన చేసుకొని, దాని గురించి మాట్లాడగల్గుటగా భావించవచ్చును. మదింపు అనునది పిల్లవాడి యొక్క అవసరాలు, వాటిని తీర్చుటకొరకు దోహదపడుచర్యలు, వారి నైపుణ్య స్థాయిలు మెరుగు పరచుటకు వినియోగించబడు విధి విధానాలను గూర్చి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు చెప్పగలుగుట.

**మదింపు :** ప్రస్తుత పరిస్థితులలో సాధారణంగా మదింపు అనునది పిల్లవాడు ఉత్తీర్ణత పొందినాడా లేక అనుత్తీర్ణత చెందినాడా అని తెలుపుటకు, లేదా, ఎన్ని మార్కులు పొందినాడు అనే విషయముపైనే నొక్కి చెప్తున్నది. కాని దాని పరిధి మాత్రము తక్కువగాలేదు.

ప్రస్తుత పరిస్థితులలో సాధారణంగా మదింపును విద్యార్థులు పరీక్ష పాస్ అయ్యారా లేదా విఫలమైనారా అను విఫలమైనారా అను విషయమును వాళ్ళు సాధించిన మార్కుల ఆధారముగా తెలుపుట జరుగుచున్నది. కాని దీని పరిధి అనుకున్నంత తక్కువగా మాత్రము లేదు. మదింపు ప్రక్రియలో పిల్లల సాధనాస్థాయిని మదింపు లేము స్థాయికన్నా బోధనాభ్యసన ప్రక్రియను ఏ విధమైన పరిశ్రమల ద్వారా ఎక్కువగా ప్రభావిదము చేయవచ్చు. అన్న విషయ అవగాహన మీద దృష్టి నిలుపవలెను. ఉదాహరణకు భాషా పండితుడు మదింపు చేయుచున్న అతను / ఆమె విద్యార్థి ఏ మేరకు చదవగల్గుతున్నాడు అని మాత్రమే చూడను. అతను ధారళంగా లేదా అనర్గళంగా చదువగల్గుతున్నాడా లేదా తప్పులతో మధ్య, మధ్య అవరోధముతో చదువుచున్నాడా అని గమనించును మరియు వినుట యందు అతను ఏ మాత్రం అవగాహనను కల్గి వున్నాడు అంతేకాక ఏ స్థాయిలో ఏ విధమైన ఆత్మ విశ్వాసంతో తన భావాలను వ్యక్తీకరించుచున్నాడు. అతను / ఆమె బావాలను ఏ విధమైన వ్రాత ద్వారా వ్యక్తీకరించ కల్గుతున్నాడు అతని పద జాల సామర్థ్యం, వాక్య నిర్మాణంపై నియంత్రణ స్థాయి ఏమిటి? మదింపు అను అనది అభ్యసన వేగము, దిశ ఏ విధముగాన్ననవి అను విషయము అవగాహన చేసుకొనుటకు దోహదపడును. ఉదాహరణకు ఒక విద్యార్థి సరిగా పఠించలేకపోయిన దానికిగల కారణమేమిటి? అతను అక్షరములను గుర్తించు సామర్థ్యము బలహీనముగా నున్నదా? అతనికి పద జాలము చదువుట యందు సామర్థ్యం తక్కువగా వుందా? లేదా అభివృద్ధి చెందలేదా వాక్యములను చదివి అర్థము చేసుకొను సామర్థ్యము లేదా? లేదా అతను పదము తర్వాత పదము చదువుట అను అలవాటు ద్వారా అవగాహన సామర్థ్యము అసమర్థతకు దారి తీసినదా? ఈ పై సమాచారమంతయు విద్యార్థి యొక్క అభ్యసన సామర్థ్యమును ఖచ్చితముగా మదింపు చేయుటకు దోహదపడును.

మనము ఇప్పుడు పిల్లల యొక్క భాషా సామర్థ్యమును మదింపు చేయుటకు వారి పఠన సామర్థ్యమును గూర్చి మాట్లాడుట జరిగెను. ఈ సమాచారము నూతన జాగ్రత్తగా రికార్డు చేయాలి. మదింపు సమయంలో పిల్లవాని సామర్థ్యమును అంచనా చేయుట కొరకు ఒక వివరణాత్మక వాఖ్యా వ్రాయాలి. మరియు ఈ వాక్యలు మరి అంత వివరముగా వుండవలసిన అవసరము లేకపోయినప్పటికి ఆవాఖ్యాలు మాత్రము చాలా స్పష్టముగా వుండవలెను. ప్రతి వాఖ్యాంను పరిశీలించినప్పుడు ఆ వాక్య ఆధారముగా పిల్లవాని స్థాయిని వివరణాత్మకముగా విశదీకరించగలగునట్లు వుండవలెను. ఉదాహరణకు ఒకటవ తరగతిలో చేరిన విద్యార్థి యొక్క వాఖ్యనమును చూచినట్లయిన ఆ వాఖ్యానము చాల పరిమితముగాను, అసంపూర్తిగాను వున్నది. “జయ పుస్తకముల యందు అభిరుచి కనబరుచుచున్నది”.

ఈ వాక్యము యొక్క మూలము ఈ విధముఇాగా వ్రాయవచ్చు. జయ పుస్తకముల యందు ఆసక్తి కనబరిచినది. పఠన మూలము ద్వారా పుస్తకములను చూచి సుదీర్ఘ విరామము కొరకు ఎదురు చూచినది. అప్పుడు ఆమె ఒక పుస్తకమును తీసుకొని ఆ పుస్తకములలోని చిత్రములను ఒకదాని తర్వాత ఒకటి సుదీర్ఘ సమయం కేటాయించి చూచినది. ఇది జంతువులపై ఒక పుస్తకము. ఈ అంచనా పిల్లవాడి యొక్క ప్రవర్తనను చూపిస్తుంది. మరియు దానిని గురించి వివరించును అంతియే కాక వాస్తవానికి జరిగిన విషయమును వివరించును. ఇది కేవలము ఒక అభిప్రాయముకాదు. మనము

సుమారు ఇటువంటి వాఖ్యానాలు 4 - 8 వున్నప్పుడు కనీసము 2-4 నెలల వ్యవధిలో ఉన్నప్పుడు మనము ఆ పిల్లవాడి యొక్క భాషా సామార్థ్యాభివృద్ధిని సవివరము కొంతమేరకు అంచనా వేయగలము. ఈ వాఖ్యానాలు ఏ విధముగా వుండవలెనంటే బోధనా అభ్యసనం ప్రక్రియలో ఆ పిల్లవాడు ఏమి నేర్చుకోగల్గినాడు అన్న విషయము స్పష్టత కల్గి వుండవలెను. ఈ విధమైన వాఖ్యానాలు ఆ పరిస్థితుల యొక్క వాస్తవాలు తెలియచేయుట వలన అభ్యసనము ముందుకు సాగుటకు మార్గము చూపించును. ఉదాహరణకు చదవుట నేర్చుకొను సమయములో కష్టాలు తెలుసుకొనుట వలన దానిని అధిగమించుటకు పరిష్కారాలను కనుగొనవచ్చును. ఒక పిల్లవాడు చదువుటను అభ్యసించవలెనన్న మనము వాటికి తగిన కార్యకలాపాలను సిద్దము చేయవలసి వుండును మరియు ఇతర వ్యాయామాలు లేక ఇతర పద్ధతులను వినియోగించి విద్యార్థి పఠన శక్తిని అభ్యసించును అనే విషయమును తెలుపును. ఈ విధమైన మనము విద్యార్థి యొక్క సొంత ప్రథమ అభ్యసన స్థితిని మరియు తదుపరి అభ్యసనస్థితితో మాత్రమే సరిపోల్చివలెను కాని ఏ ఇతర పిల్లల పనితీరు లేదా పురోగతికి పోలికలేదు. ప్రతి యొక్క పిల్లవాడికి నేర్చుకోవడానికి వారిదైన శైలి వుండి మరియు వారి నేర్చుకొను సమయము వేరే వారిలో భిన్నముగా వుండును. కొంతమంది విద్యార్థులు పఠనము, అవగాహన, మాట్లాడుట వంటివి తేలికగా అభ్యసించినప్పటికి క్లిష్టమైన భావనలను నేర్చుకొనుటకు సమయము తీసుకొందురు. మనము ముఖ్యముగా గమనించవలసిన అంశమేమిటనగా విద్యార్థులనందరి ప్రోత్సహించుట అనునది చాలా అవసరము అంతేకాని ఎవరైన సులభముగా, త్వరగా నేర్చుకొందురో వారికి మాత్రమే బోధించుట కాదని, కనుక మదింపు అనునది ఒక షాట్ ఉద్యోగముకాదు లేదా 3 లేదా 4 నెలల కొకసారి నిర్వహించు ప్రక్రియ కాదు. ఇది జీవితకాల ప్రక్రియ.

**మీ ప్రతిభను పరిశీలించండి - 2**

1. మదింపు చేయునప్పుడు మనమేల గుర్తు చేసుకోవాలి? ఒక దానిని మాత్రమే టిక్ చేయండి.

   (ఎ) విద్యార్థి అభ్యసన పురోగతిని మునుపటి స్థాయి అభ్యసనతో సరిపోల్చండి.

   (బి) ఒక పిల్లవాని అభ్యసన పురోగతిని వేరొక పిల్లవాని అభ్యసన పురోగతితో పోల్చండి.

   (సి) ఒక పిల్లవాని యొక్క అభ్యసన పురోగతి శీఘ్రంగా ఎక్కువ అభ్యసించు పిల్లవాని యొక్క పురోగతితో పోల్చండి.

   (డి) ఒక పిల్లవాని యొక్క పురోగతి త్వరగా మాట్లాడుట వచ్చిన పిల్లవాని యొక్క పురోగతితో పోల్చండి.

2. మదింపు ప్రకియ విద్యార్థి కేంద్రీకృతముగా ఎందుకుండవలెను? ఈ విధమైన పక్రియ వలన కలుగు ప్రయోజనములు ఏమిటి?

   ..............................................................................................

   ..............................................................................................

..........................................................................................

3. మదింపు ఏ విధముగా బోధనా మరియు అభ్యసన ప్రక్రియలో అనుసంధానించబడింది. దీనిపై మీకు గల భావాలను వ్రాయండి?

..........................................................................................

..........................................................................................

..........................................................................................

4. మీరు ఒక పిల్లవాని యొక్క పఠనా సామర్థ్యమును గురించిన వాఖ్యానము చదివినారు. ఇప్పుడు మీరు అదే విధముగా వ్రాయడం అనే సామర్థ్యాన్ని పరిశీలించి వర్ణించడానికి ఒక వాఖ్యను మరియు మీ వాఖ్యాను వివరించుటకు గల మూలమును వ్రాయండి.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

## 10.4 భాషా మదింపులో అంశాలు

సరైన వ్యాకరణం మరియు సరైన ఉచ్ఛారణ లేదా సరైన పదాల ఉపయోగం రచనలో నవ్యత, స్వచ్ఛమైన మరియు ఖచ్చితమైన భాషనుపయోగించిన దానిని స్వచ్ఛమైన ఖచ్చితమైన భాష అని పిలుస్తారు. వేరొక విధముగా విద్యార్థి చదువుట, మాట్లాడుట, భావ వ్యక్తీకరణ వంటి అంశాలకు ధారళత అందురు దీనిలో మనము ఎక్కువగా సందర్భమునకు మరియు అర్థమునకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చును అంతేగాని వ్యాకరణ దోషాలకు ప్రాధాన్యత ఇచ్చుట లేదు.

ప్రాథమిక దశలో మదింపు సరళత మీద దృష్టిని కేంద్రీకరించును. ఖచ్చితత్వము, నవ్యత తర్వాత రావచ్చును.

మదింపు ద్వారా విద్యార్థి యొక్క భాషా సామర్థ్యములను తెలుసుకొనవచ్చును. మదింపు ప్రక్రియ ప్రారంభం ముందు మదింపు చేయువారు గమనించవలసిన అంశము ఏమనగా అభ్యాసకునకు వివిధ పునరావృత కార్యక్రమాలను అందించబడినవా లేదా లేకపోయినచో మదింపు అనునది అర్థవంతములేని ప్రక్రియగా రూపొందును. ఈ విభాగములో సామర్థములను విభజించి వర్ణించుట జరిగినది. ఈవిధముగా చేయుట వలన ఒక స్పష్టతకలుగును. మనము ఈ కార్యక్రమాల నిర్వహణ ద్వారా మదింపు చేయవచ్చును. ప్రతి ఒక్క నైపుణ్యమునకు వేరైన కార్యక్రమము యొక్క ఆవశ్యకత లేదు. ఒక కృత్యము ద్వారా మూడు, నాలుగు లేదా అంతకన్నా ఎక్కువ సామర్థ్యములను మదింపు చేయవచ్చును. మనము మదింపు చేయవలసిన ప్రధాన సామర్థ్యములు ఈ క్రింద విధముగా వుండను.

### 10.4.1 వినడం, మాట్లాడడం

పిల్లలు చూసిన ఒక చిత్రాన్ని వర్ణించగలగాలి, అంటే, వారు చూసిన చిత్రానికి సంబంధించిన అంశాలను తమ వాడుక భాషలో వ్యక్తపరచగలిగాలి. తాము స్వేచ్ఛగా విన్న వాటి అభిప్రాయాలను ఇవ్వగలగాలి. అది ఉపన్యాసాలు కావచ్చు, సంభాషణలు కావచ్చు, చర్చలు కావచ్చు. సరియైన పదాలు ఉపయోగిస్తూ, ప్రశ్నలకు సమాధానాలు చెప్తు, సమాచారాన్ని ఇవ్వాల్సి ఉంటుంది. తెలిసిన విషయాల గురించి, ప్రజల గురించి, వివిధ అంశాల గురించి మాట్లాడే స్వేచ్ఛ ఇవ్వాలి.

### 10.4.2 అవగాహనా పఠనం

పదాలకు, వాక్యాలకు సంబంధించిన నూతన అంశాలను ఎప్పుడైతే సరిగా గ్రహిస్తామో అప్పుడే విషయం అవగాహన అవుతుంది. ఇక్కడ ఉన్న ప్రధాన సమస్య అవగాహన లోపం. ఏదైనా ఒక సందర్భానికి తగిన అంశాలను పఠిస్తున్నపుడు, తెలిసిన అంశాల అధారంగా కొత్త పదాలను నేర్పించాలి. పిల్లవాడు విన్న అంశాల ఆధారంగా కొత్త పదాలను, వాక్యాలను చదవగలగాలి. చిత్రాలు, కథలకు సంబంధించిన అంశాలను చూసి, వాటి అధారంగా కొన్ని వాక్యాలను రాయగలగాలి. అదేవిధంగా ఆ పదాల ఆధారంగా సొంతంగా వాక్య నిర్మాణం చేయగలగాలి.

### 10.4.3 లేఖనం

లేఖనం అనేది చాలా ముఖ్యమైన భాషా సామర్థ్యంగా చెప్పవచ్చు. మనం పిల్లల రాసే సామర్థ్యాన్ని అంచనా వేసేటపుడు, అభ్యాసకులు అక్షరాలను సరిగా రాయగలుగుతున్నారా, లేదా, అనేది ముందుగా తెలుసుకోవాలి. పిల్లల్లో లేఖనా సామర్థ్యాలు ఎంత వరకు ఉన్నాయో తెలుసుకొని వారికి తగిన పరిపుష్టిని అందించాలి. ఒక పదం రాయడం నేర్పించినపుడు ఆ పదంలోని అక్షరాలు, ఒత్తులు, గుణింతపు గుర్తులు సరిగా ఉపయోగించారో లేదో తెలుసుకోగలగాలి. రెండు, మూడు వాక్యాలలో సరియైన పదాలు, అక్షరాలు ఉపయోగించే విధంగా ఉండేలా చూసుకోవాలి. వారికి అర్థవంతమైన పదాలను రాయగలమని పిల్లలను ప్రోత్సహించవచ్చు.

### 10.4.4 వ్యక్తీకరణ

అభ్యాసకుడి అభ్యసనను సామర్థ్యాల ప్రకారం, విషయాలను లేదా ఒక కార్యక్రమానికి సంబంధించిన చిత్రాలను చూపించి, తదనంతర చిత్రాలను రూపొందించి, వాళ్ళు చూసింది, వాళ్ళకు అర్థమైన అంశాలను తమ స్వీయ అనుభవంలో, స్వీయ భాషలో వ్యక్తీకరణ చేసేలా ఉండాలి. ఒక పద్యం చదివి అది ఎంతవరకు అర్థమైనదో వ్యక్తీకరణ చేయడం చాలా ముఖ్యం. అలాగే ఒక కథ విన్నాక దానిలో అర్థమైన నీతి ఏమిటి అనేది తెలుసుకొనేలా భావ వ్యక్తీకరణకు ప్రాముఖ్యతను ఇవ్వాలి. మట్టితో లేదా ఇతర సామాగ్రి వస్తువులు తయారు చేయడంపై అంచనా వేయగలగాలి. అంటే బొమ్మలు తయారుచేస్తూ, కథలు చెబుతూ వాటికి సంబంధించిన అంశాలను వ్యక్తీకరించగలగాలి.

**మీ ప్రతిభను పరిశీలించండి - 3**

1. 'స్పష్టత' అనగానేమి?

   (ఎ) వాక్యాలను స్పష్టంగా పలకటం

   (బి) తప్పులు లేకుండా వ్రాయటం

   (సి) తనకు అనుకూలంగా భాషించటానికి, పఠించడానికి, లిఖించడానికి

   (డి) వ్యాకరణ నియామాలను స్పష్టం చేయడం

2. అవగాహనా పఠానాన్ని మదింపు చేయుటకు ఎటువంటి కార్యక్రమాలను రూపొందించాలి.

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................

3. శ్రవణ, భాషణ సామర్థ్యాలను మదింపు చేయునప్పుడు ఎటువంటి అంశాలను దృష్టిలో ఉంచుకోవాలి.?

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................

## 10.5 భాషాభ్యసనలో మదింపు పద్ధతులు

భాషా మదింపు లేదా మౌఖిక పరీక్ష ఆధారంగా ఉంటుంది. ప్రశ్నాపత్రంలో పాఠ్య పుస్తకంలోని అంశాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. కాని భాషా అవగాహన, భాషా సామర్థ్యమునకు అంతగా ప్రాధాన్యత నివ్వలేదు క్రొత్తగా రూపొందించబడిన మదింపు పద్ధతులలో మౌఖిక వ్యక్తీకరణ, ఉహా, పరిశీలన వంటి మొదలైన మదింపు విధానాలను కల్గి ఉంది. జాతీయ విద్యాప్రనాళిక చట్రము 2005 కూడా మదింపు విధి విధానాల మార్పు యొక్క ఆవశ్యకతను నొక్కి వక్కాణించి చెప్పెను. భాషాపరంగా ఈ క్రింది విధమైన మదింపు సాధానాలు కలవు.

### 10.5.1 మౌఖిక పరీక్షలు

మౌఖిక పరీక్ష అధికారిక మరియు అనధికారంగా వుంటుంది. వివిధ అంశాలను గూర్చి పిల్లలలో మాట్లాడుట, ప్రశ్నలను అడుగుట, సమూహ చర్చలను వ్యవస్థీకరించుట, వారికి పాత్రపోషణ చెయ్యమనుట లేదా మూకాభినయం వంటివి బోధనాభ్యసన పద్ధతులలో భాగంగా చేర్చబడివున్నవి. ఈ విధానమున పిల్లలలోని భాషా సామర్థ్యములను మదింపు చేయవచ్చును. అంతేకాక ఈ క్రింద విధములైన నియత కృత్యములను కూడా మదింపు సాధనములుగా ఉపయోగించవచ్చును.

నోట్స్

**ప్రశ్నా సమాధాన కాలము / సెషన్ :** ఈ విధానములో పిల్లలను ఒక ప్రశ్నకు సమాధానం సమావేశం ద్వారా తీసుకుంటారు. ప్రారంభములో ప్రశ్నలన్నికూడా సమాధానం అందించేటట్లు వుండాలి. ప్రశ్నలన్ని వారి రోజువారి జీవితం వారి అనుభవం, వారి అభిరుచులు, మరియు వారి అవసరాలు వంటి మీద ఆధారపడి వుండవచ్చు. ఈ కృత్యములో ఉపాధ్యాయుడు పిల్లలకు చాలా అవకాశాల్నొచ్చి వారి ఆలోచనలకు పదునుపెట్టెవిగా వుండాలి ఈ విధమైన ప్రశ్నలను రూపొందించుటకు ఉపాధ్యాయునకు సరియైన ప్రశ్నల తయారి విధానమునమందు తగిన సామర్థ్యము కళను కల్గి వుండవలెను. ఈ ప్రశ్నా సమాధాన సమయమును పిల్లలలోని పదజాల సామర్థ్యము, ఉచ్ఛారణ, వ్యాక్య నిర్మాణ సామర్థ్యమును మదింపు చేయవచ్చును.

**కథ చెప్పుట:** కథ చెప్పటం అనేది పిల్లలు ఆమె / అతడు చదివిన లేదా వినిన కథను తిరిగి అతను / ఆమె సొంత పదములలో చెప్పుట. కథ చెప్పుట అనునది కూడా మదింపు విధానములో ఒక ముఖ్య సాధనము. ఈ కథ కూడా అతను / ఆమె చేత కొంత భాగము సృజనాత్మకతో సృష్టించినదై వుండవచ్చును. మనము ఈ లక్ష్యమును దృష్టిలో వుంచుకొని మదింపులో వారు కథ చెప్పునపుడు భావ్యవక్తీకరణ ప్రదర్శన, సంఘటనలు గుర్తుంచుకొనే విధానము వంటి అంశాలు మదింపులో సూచికలుగా భావించవచ్చును.

**ప్రకాశ పఠనము:** బిగ్గరగా చదివి వినిపించే సామర్థ్యమును అంచనా వేసేటప్పుడు ఉచ్ఛారణ మరియున్నతి ప్రకారం స్పష్టం కొన్ని పదాల ఉద్ఘాటన సహా అర్థానికి అర్థం కూడా మదింపు చేయబడతుంది. ఈ విధమైన నికషలో పాఠ్య పుస్తకంలో వివిధ భావోద్వేగాలను తెలియచెప్పె అంశాలు. పెద్ద లేదా చిన్న సంభాషణ భాగాలు, నాటకం యొక్క ఒక భాగము లేదా పాఠ్య పుస్తకములో ఒక భాగము బిగ్గరగా పఠించమని నికషలో బాగంగా ఇవ్వవచ్చును. ఒక పిల్లవాడు ఉచ్ఛారణ దోషాలులలోను వ్యక్తీకరణ సరిగా చేయ లేకుండాను ప్రశ్నార్థకపు మరియు, ఆశ్చర్యామర్థకపు గుర్తులలోను పడిచుచున్నప్పటికి అతనికి అంతరాయము కల్గించరాదు. అట్లు చేసినతో అభ్యాసకుడిలో భయము, అప్రమత్తతను సృష్టించుటయే పఠానాస్తకి యందు అభిరుచి లేకుండాపోవును.

అతను స్పష్టముగా, భావవ్యక్తీకరణతో పఠించుటకు ఏమి చేయవలెననది ఉపాధ్యాయుడు వినియోగించు మార్గ నిర్దేశం మీద ఆధారపడి వుండును. సరియైన ఉచ్ఛారణతో మరియు సరిగ్గా మాట్లాడే విద్యార్థుల యొక్క పఠనమును చూసి, విని లేదా చదివిన వాటి వివరణము ద్వారా వారి లోపభూ ఇష్ట పఠనమును చక్కదిద్దవచ్చును. భాషా సామర్థ్యమునకు ముఖ్య అంశము వివరణ మొదట్లో ప్రాథమిక తరగతులకు అభ్యాసకుడు ఒక చిత్రాన్ని లేదా ఒక వస్తువును లేదా కొన్ని తెలిసిన కృత్యములను ఇచ్చి వాటిని వివరించమని చెప్పవచ్చును. ప్రారంభ దశలో వివరణ అనునది ఒక వ్యాకముతో మొదలు పెట్టవచ్చు.

**మీ ప్రగతిని పరీక్షించుకోండి - 4**

1) ఒక పిల్లవాడు సరిగా ఉచ్ఛారణ చేయలేకపోయినా? ప్రశార్థకపు మోహంతో ఉన్నా? ఆశ్చార్యార్థకం మెహం కల్గి వున్నా, ఉపాధ్యాయుడు ఏమి చేయవలెను.

ఎ) వెంటనే అంతరాయం కల్గించాలి.

బి) ఉచ్చారణ దోషాలు సరిదిద్దవలెను

సి) అదే పదాలు / ధ్వని ఉచ్చారణ చాలాసార్లు పఠించునట్లు చేయుట

డి) తక్షణమే అంతరాయం కల్గించకుండా వుండుట

2) ప్రశ్నోత్తర కాలములోని ప్రశ్నలు ఏ స్వభావంతో ఉండాలి?

.....................................................................................

.....................................................................................

.....................................................................................

3) ఈ క్రింద నివ్వబడిన చిత్రము ఒక ఆట స్థలము. ఈ చిత్రము / పటంను చూచి వ్రాయండి బావి గురించి 2వ తరగతి మరియు 5వ తరగతి విద్యార్థులు ఏమని చెప్తారు?

.....................................................................................

.....................................................................................

.....................................................................................

### 10.5.2 పరిశీలన

మీరు ఒక తరగతి గదిలో బోధిస్తున్నపుడు అనధికారికంగా అభ్యాసకుల ప్రతి స్పందనలను గమనిస్తూ ఈ పరిశీలనలను రికార్డుచేయవలెను ఈ రికార్డు భాషాను ఆ స్వేచ్ఛగా భావ వ్యక్తీకరణను మదింపు చేయుటకు సహాయకారిగా నుండును. మదింపులో భాగంగా మార్కులు లేదా గ్రేడ్ ఇచ్చుటకు బదులుగా 3 లేదా 5 పాయింట్ స్కేల్‌ను ఉపయోగించవచ్చును. ఆ పట్టిక క్రింది విధానమున ఉండును.

| వివరణ | 1 | 2 | 3 | 4 | 5 |
|---|---|---|---|---|---|
| పద విజ్ఞానం | | √ | | | |
| పట్టు | | | | √ | |
| వాక్య నిర్మాణం | | | √ | | |
| భావ ప్రకటన | | | | | √ |

నీ పట్టికలో 5వ సంఖ్య అద్భుతమైన పనితనము మరియు 3వ సంఖ్య సగటు రెండు మరియు క్రింది ఏదైనా పిల్లలు భాషా సామర్థ్యములు సాధించవలెనంటే మరింత అవకాశములను కల్పించవలసిన అవసరముందని సూచిస్తుంది.

### 10.5.3 లిఖిత పరీక్ష

లిఖిత పరీక్ష యందు ముఖ్యముగా మనము ప్రశ్నాపత్రము మీద దృష్టి పెట్టుటం జరుగును. ఈ ప్రశ్నా పత్రము పఠన – అవగాహనను అంచనా వేయునది గాను, ఊహా, సృజనాత్మకతను మదింపు చేయగల్గునట్లుగాను వుండవలెను స్వేచ్ఛా వ్యక్తీకరణ వాదనా సామర్థ్యము, సంక్షిప్తముగా వ్రాయు సామర్థ్యం సరిపోల్చు సామర్థ్యము, బేధాలను అవగాహన చేసుకొనగల్గుట వంటి విషయములను కూడా కల్గి వుండవలెను. ఈ ప్రశ్న పత్రము జ్ఞాపక ముంచు అంశముల కన్నా సామర్థ్యములను పరీక్షించేటట్లు వుండవలెను. అంతేకాక క్లిష్టమైన ప్రతిబింబ సామర్థ్యంను పరీక్షించే అంశాలను కూడా తప్పనిసరిగా కల్గివుండవలెను. ప్రశ్నలు అభ్యాసకునికి వారి భావాలను స్వేచ్ఛగా వ్యక్తపరచుటకు దోహదపడునట్లు వుండలెను. విశ్లేషణ సామర్థ్యము అభివృద్ధి పరుచుకొను ప్రశ్నలను కూడా కల్గివుండవలెను మరియు వారి స్వంత పదజాలమును ఉపయోగించేటట్లు ఉద్ఘాటించవలెను అంతేకాని పాఠ్య పుస్తకములో భాషను పునరుత్పత్తి చేయనవసరము లేదు.

### డిక్టేషన్ / చెప్పి వ్రాయించుట / ఉక్తలేఖనము

భాషా సామర్థ్యమును మదింపు చేయుటకు డిక్టేషన్‌ను కూడా ఒక ఉపకరణముగావాడుదురు. మాట్లాడుట, వినుట వంటి సమర్థ్యములను మదింపు చేయుటకు ఉపయోగించు ఒక ముఖ్య సాధనం ఈ డిక్టేషన్ చేయుటకు ఏమైనప్పటికి సాంప్రదాయక డిక్టేషన్ కన్నా భిన్నంగా వుండవలెను ప్రస్తుత పరిస్థితులలో డిక్టేషన్ పిల్లల సామర్థ్యం కోసం ఒక పరీక్షవలె లేదు కాని భాషాను అభ్యసన యందు ఒక ఉపకరణములగా వుపయోగపడును. లిఖిత గ్రహణ శక్తి మరియు వ్రాత సామర్థ్యాన్ని అంచనా వేయుటలో డిక్టేషన్ సహాయపడుతుంది. అభ్యాసకుల స్థాయిని బట్టి ఒక సామర్థ్యభ్యవనం కోసం ఒక ప్రణాళికను రూపొందించుటకు దోహదపడును.

డిక్టేషన్‌ను 3వ తరగతి నుంచి ఒక సాధన పరికరంవలె ఉపయోగించవచ్చు. దీనికోసం పేరాగ్రాఫ్‌ల ఎంపికలలో చాలా శ్రద్ధ తీసుకోవాలి పేరాగ్రాఫ్ ఎన్నిక సంపూర్ణముగాను పిల్లలకు అర్థవంతముగాను వుండవలెను. పేరాగ్రాఫ్ పిల్లస్థాయి కన్నా ఒక స్థాయి ఎక్కువగాను అర్థవంతమైన సందర్భానికి సంబంధించినది గాను వుండవలెను. ఈ విధానము వలన పిల్లలు తరగతి గదిలోను మరియు తదుపరి ఏమి నేర్చుకొన్నారు అనే విషయమును మదింపు చేయటకు దోహదపడును. డిక్టెషన్ ఇచ్చుట అనే మొత్తము పక్రియ సరియైన పద్ధతిలో వ్యవస్థీకరించబడి వుండి నియమిత కలు వ్యవధిలో నిర్వహించబడవలెను. డిక్టేషన్ పక్రియ మొత్తము ఈ క్రింద విధములైన సోపానములను కల్గి వుండును.

నోట్స్

**సోపానము 1:** ఉపాధ్యాయుడు ఎంచుకున్న పాఠ్యాంశము సరియైన ప్రవాహముతో చదువ వలెను మరియు ఉన్నత భావ వ్యక్తీకరణ సరియైన పద్ధతిలో సామాన్యమైన వేగముతో నుండవలెను. ఈ సమయములో అభ్యాసకు కేవలము వినుటకు మాత్రమే ప్రాధాన్యత నివ్వవలెను ఏమి వ్రాయకూడదు. ఈవిధముగా చేయుట వలన పేరాగ్రాఫ్ యొక్క విషయము అవగాహన చేసుకొని తదుపరి సోపనమునకు మానసికంగా సిద్ధమగుదురు.

**సోపానము – 2 :** ఈ విధముగా చదివిన తరువాత ఉపాధ్యాయుడు మరి కొంత నెమ్మదిగా పేరాగ్రాఫ్‌ను చదువుట వలన అభ్యాసకుడు ఆ విషయములను తేలికగా వ్రాయగలడు.

**సోపానము – 3:** ఉపాధ్యాయుడు ఆ పేరా గ్రాఫ్‌ను మరల నెమ్మదిగా బిగ్గరగా చదువవలెను. దీనివలన పిల్లలు ఏమయిన తప్పులు చేసినట్లయినచో లేదా ఏమయైన ఖాళీలు వున్నచో వాటిని అనగా తప్పులను లేదా ఖాళీలను వారంతట వారే సరిదిద్దుకొనుటకు అవకాశము కల్గును.

ప్రతి ఉదయం 6 – 8 నిమిషాల ఖాళీ తరువాత ఉండాలి. ఈ విధమైన డిక్టేషన్ వలన అభ్యాసకుడు తన తప్పులను తెలుసుకొని తనంతట తానే సరిదిద్దుకొనే అవకాశము కలదు. అంతేకాక అభ్యసకుడు తన తప్పులనుంచి లేదా లోపాల నుంచి తన సొంత నిర్ణాయలతో తన అభ్యసన సామర్థ్యమును అభివృద్ధి చేసుకొనును. అభ్యాసకుడు అతని/ఆమె నోటు పుస్తకములోని సొంత తప్పులను తనంతట తానే సరిదిద్దుకొని ఉపాధ్యాయునికి సహాయపడును. డిక్టేషన్‌లోని తప్పులు 'సరిదిద్దేటప్పుడు సామాన్యంగా పిల్లలు చేసే ప్రధాన తప్పులను ఉపాధ్యాయుడు గుర్తించి భవిష్యత్ ప్రణాళిక కోసం వాటిని ఉపయోగించుట జరుగును. కాబట్టి ఈ డిక్టేషన్ విధానము వలన పిల్లలు నేర్చుకొనే విషయము నందే కాకుండా ఉపాధ్యాయులకు కూడా పిల్ల యొక్క స్థాయిని గుర్తించి భవిష్యత్ ప్రణాళికను సిద్ధము చేయుటకు ఉపాధ్యాయునికి సమాయపడుతుంది.

**మీ అభివృద్ధిని పరీక్షించండి – 5**

1) వినుట – మాట్లాడుటను మందింపుచేయుటకు ఉపయోగించే ముఖ్యమైన మార్గం

1) మాట్లాడుతూ 2) వినడం 3) రెండు మాట్లాడం, వినడం డి) డిక్టేషన్

2) మౌఖిక పరీక్ష ద్వారా ఏ విధమైన సామర్థ్యములను మదింపు చేయవచ్చును?

..........................................................................................

..........................................................................................

..........................................................................................

3) ఒక ఉపాధ్యాయ శిక్షకుడు తన స్నేహితునితో పిల్లవాడు వ్రాసిన అంశము పూర్తిగా సరియైనదిగా వున్నది కాని నేను ఇచ్చిన పదముల కంటే భిన్నమైన పదములను ఉపయోగించెను నేను

ఏమి చేయవలెను? అతనికి మార్కులు తగ్గించాలా? వద్దా అని సంభాషించెను. అప్పుడు మీరు ఆ ఉపాధ్యాయునికి ఏమని సమాధానం చెప్పుదురు?

.....................................................................................

.....................................................................................

.....................................................................................

4) మీరు డిక్టేషన్ ఉపయోగించుట ద్వారా ఏమి నా కొత్త విషయము నేర్చుకున్నారా? చర్చించండి.

.....................................................................................

.....................................................................................

.....................................................................................

## 10.6 గద్యం, పద్యం, నాటకం మదింపు కృత్యాలు

ఇప్పటి వరకు భాషా సామర్థ్యములను అంచనా వేయుటకు ఉపయోగించబడే మార్గాలను గూర్చి మాట్లాడుట జరిగినది. ఇప్పుడు మనము గద్య, పద్య, నాటకముల యొక్క వాటికి ఇవ్వబడే మౌఖిక, వ్రాత ప్రశ్నలు ఏవిధముగా ఉండాలి, ఎటువంటి కృత్యములను నిర్వహించవలెను వంటి అంశములకు ఇవ్వబడు ఉదాహరణలను పరిగణలోకి తీసుకొనవచ్చును అన్న విషయమును ఈ క్రింది ఉదాహరణల ద్వారా పరిశీలించెదము.

### 10.6.1 పేరా

#### వివృత పరీక్ష / క్లోజ్ పరీక్ష

వివృత పరీక్ష భాషా నైపుణ్యమును అంచనా వేయుటకు దోహదపడు ఒక మంచి మార్గము. భాషా సామర్థ్యముల స్థాయిలన్నింటిని మాపనము చేయుటకు దీనిని ఉపయోగించుట జరుగును. ఈ పరీక్ష విధానమున పిల్లలకు ముందుగా ఒక పాఠ్యాంశమును పునరావృతము కాబడిన పదములతో వెంట వెంటనే గల కాల నియములో నుంచి తొలగించబడిన, ఖాళీలు గల పాఠ్యాంశమును జోడించి ఇచ్చుట జరుగును.

#### వివృత పరీక్ష తయారీ విధానము

వివృత పరీక్ష కోసము ఎంచుకోబడిన పాఠ్యాంశము పేరా స్పష్టముగాను సందర్భమునకు తగినట్లుగాను, సంపూర్ణముగాను వుండవలెను. ఈ విధముగా ఎన్నిక వేయబడిన పాఠ్యాంశము ఆసక్తికరమైనది గాను, సవాలుగాను ఉండాలి. ఈ పాఠ్యంశములోని మొదటి పక్తిని అదే విధముగా నుంచి తదుపరి పంక్తి నుంచి, 5వ, 6వ, 9వ పదాలను తోలగించవలెను. చివరి పక్తిని మాత్రము

చెక్కు చెదరకుండా అదే విధముగా నుంచవలెను. ఎన్నిక చేయబడిన ప్రతి పాఠ్యాంశములో కనీసముగా 20 ఖాళీ లైనవుండవలెను. వేరొక విధమైన మార్గములో ఎన్నిక చేయబడిన పదాలు తొలగించబడును. ఈ విధముగా తొలగించు పదములు ఒక ప్రత్యేక వర్గమునకు చెందినవిగా వుండును. ఉదాహరణకు కొన్ని క్రియా పదములు నామవాచకములు, విభక్తులు మొదలైనవి. వీటిని మార్పు చేయబడిన వివృత పద్ధతితో తొలగించుదురు. దీనివలన విద్యార్థులు ఒక ప్రత్యేకమైన అంశమునందు కల్గి వున్న సామర్థ్యమును రాబట్టుటకు దోహదపడుటయే కాక బోధనా వ్యూహమును ఎర్పరుచుకొనుటకు సహాయపడును.

ముందుగా పిల్లలకు ఇచ్చిన పాఠ్యాంశమును జాగ్రత్తగా సృష్టముగా రెండు, మూడు మార్లు చదవిన తదుపరి క్రిందనివ్వబడి ఖాళీలను పూరించమని స్పష్టమైన సలహానివ్వవలెను.

ఒక్కొక్క ఖాళీని ఒకొక్క పదముతో మాత్రమే పూరించవలెనని స్పష్టమైన ఆదేశము నివ్వవలెను. ఈ విధమైన పరీక్షను 3వ తరగతి విద్యార్థుల నుంచి ప్రారంభించవచ్చును. ఉపాధ్యాయుడు ఈ విధమైన పరీక్షా విధానమునకు తగినన్ని సార్లు అభ్యాసము నిచ్చిన తదుపరి కఠిన స్థాయిని పెంచుతూ పరీక్షలను నిర్వహించవలెను.

వివృత పరీక్షా విధానము రెండు రకములుగా వుండును. మొదటి విధానము నందు పాఠ్యాంశమునందు గల పదము లతో సరిపోయి పదములను మాత్రమే వినియోగించుట. రెండవ విధానము నందు పదములను ఊహించి తొలగించిన పాఠ్యాంశము నందు పదములను సరిపోవు పదములనుపయోగించవచ్చును.

**వివృత పరీక్షకు ఒక ఉదాహరణ**

ఒక కొలనులో ఒక తాబేలు దగ్గర గుహలోనున్న నక్క మంచి స్నేమితులు. ఒకసారి వారుతో ఈ విషయము ఆ విషయము గురించి మాట్లాడుకుంటుండగా ఒక చిరుత దృశ్యములోకి వచ్చింది. అ సమయమున నక్క భయముతో పారిపోగా పాపం పేద తాబేలు తప్పించుకొనిఉటకు వేగముగా పరిగెత్తలేకపోయెను. అ చిరుత ఒక్క గెందుతో ఆ తాబేలును తన నోటితో పట్టుకొని దానిని తన ఆహారముగా ఉపయోగించుటకు ఒక వృక్షము క్రింద స్థిరపడెను. కాని ఆ తాబేలు యొక్క గట్టి కవచమును తన పళ్ళతో గాని నకములతోగాని చీల్చ లేకపోయెను. ఈ విషయమురె గుహ నుంచి చూస్తున్న నక్క తాబేలును రక్షించుటకు ఆలోచించిప సాగెను. సరియైన ఉపాయములో అమాయకంగా చిరుతను సమీపించి తాబెలు కవచము తేలిక ఏ విధముగా చీల్చవచ్చునను విషయము తనకు తెలుసనని చెప్పెను. నీవు ఈ తాబేలును నీటిలో విసిరిన తాబేలు కవచము నీటిలోనాని, ఆ నీటి మూలమున తాబేలు గట్టి కవచము మెత్త బడును ఒకసారి ప్రయత్నించు అని చెప్పెను.

అప్పుడు ఆ తెలివితక్కువ చిరుత నిజమేకదా నేనెప్పుడు ఈ విధముగా ఆలోచించలేదు నిజంగా ఇది చాలా మంచి ఆలోచన అని ఆ తాబేలుని కోలనులోనికి విసిరివేసెను. ఇంతకన్నా తాబేలు కోరుకునేదెమున్నది?

నోట్స్

### వివృత పరీక్ష

ఒక కొలనులో ఒక తాబేలు మరియు దగ్గర గుహలో నున్న నక్క మంచి స్నేహితులు. ఒకసారి ఎప్పుడు వారు చెరువు దగ్గర (1) .................. మరియు ఈ విషయము మాట్లాడుకుంటుండగా ఒక (2) .................. ఆ సన్నివేశం దగ్గరికి వచ్చెను. నక్క (3) ..................తో గుహలోనికి పారిపోయెను. పాపం పేద తాబేలు (4) .................. తగినంత వేగంగా పెరిగెత్తలేకపోయెను లేదా (5) .................. ఒక్క గెంతుతో (6) ..................ను తన నోటిలోను, నఖములతోను పట్టుకొనెను. మరియు ఒక చెట్టు (7) .................. స్థిరపడెను. ఆ తాబేలు (8) .................. ఆహారముగా భావించెను. కాని తన పళ్ళతో గాని (9) .................. పంజాలుగాని తాబేలు గట్టి కవచమును చీల్చుటకు (10) .................. ప్రయత్నించుటను ఆ (11) .................. చిరుత యొక్క (12) .................. ను గ్రహించి గమనించెను మరియు తాబేలును రోఇంచుటకు ఒక (13) ..................ను ఆలోచించెను. కాబట్టి నక్క గుహ (14) .................. చిరుత వద్దకు మర్యాదగా, (15) .................. వచ్చి అన్నాడు నాకు ఒక సులభమైన (16) .................. ద్వారా ఈ తాబెలు యొక్క (17) .................. చీల్చవచ్చు బెచెప్పను అని అడుగగా బిరుద చెప్పమనగా నీవు ఈ తాబెలును నీటిలో నెట్టు అప్పుడు (18) .................. నీటిలో నానుట వలన ఆ (19) .................. మెత్తబడును అప్పుడు కొద్ది నిముషములలో (20) .................. మొత్తపడును. ఈ విధముగా ప్రయత్నించు అని చెప్పెను.

ఆ తెలివి తక్కువ చిరుత (21) .................. ఈ విధముగా ఎప్పుడు ఆలోచించలేదు అబ్బో ఎటువంటి (22) .................. ఆలోచన అని తాబెలును (23) .................. లోనికి త్రీసి వేసెను అంత కన్నా తాబేలుకు కావలసినదేమున్నది.

**పేరాగ్రాఫ్‌ను మదింపు చేయుటకు చేయవలసిన కృత్యములు**

- మీ మాతృభాషలో సొంతంగా ఒక కథను వ్రాయండి.
- కథ కోసం ఒక మంచి శీర్షికను సూచించండి.

ఈ కృత్య సమయమున ఉపాధ్యాయుడు విద్యార్థులతో మాట్లాడుతూ ఈ ప్రత్యేకమైన శీర్షికను సూచించుటకు గల కారణమేమిటని అడుగవచ్చును.

• ప్రశ్నలను తయారు చేయుట.

ఈ పనిని వ్యక్తిగతముగా గాని సమూహముతోగాని చేయవచ్చును. ఇతరులు వాటికి జవాబులని య్యవలెను. ఈ క్రింది ప్రశ్నలను ఉదాహరణగా నిచ్చుట జరిగింది.

1) నక్క భయముతో ఎందుకు గెంతెను?

2) తాబేలు నీటిలో విసిరి వేయమని నక్క చిరుతకు ఎందుకు సూచించెను.

3) చిరుత తాబేలు ఎందుకు పట్టుకొనెను?

4) ఈ పాఠ్యాంశమున చిరుతను ఎందుకు తెలివి తక్కువది అని అనుట జరిగెను?

5) చిరుతకు నక్కకు జరిగిన సంభాషణను మీ సొంత వాక్యములలో తెలపండి.

6) ఈ కథలోని సామెతలను జాతీయలను గుర్తించి వాటిని కొత్త వాక్యములో ఉపయోగించండి.

7) ఈ కథను మొత్తము ఒక సంభాషణగా మార్చండి.

పిల్లలను సమూహములుగా ఏర్పరిచిన కథలోని సన్నివేశాలను గురించి వ్రాయమని అడగవచ్చు.

### 10.6.2 పద్యము

**ప్రత్యేక స్నేహితుడు**

పైన మరియు క్రింద మరియు చుట్టూ
అక్కడ నా నీడ నేలపై వుంది.
నేనేది చేస్తే అదే చెస్తుంది.
ఒకటికి బదులు, అతను నన్ను రెండుగా చేసాడు.
నేనే బీచ్ వెంట పెరిగెత్తుతుంటే
అక్కడ కూడా అతను నేను చేరుకొనే దూరంలో
నేను ఇసుకతో అందమైన కోటను నిర్మించేటప్పుడు
అక్కడ కూడా అతను నాకు కుడి వైపున
నేను చెట్టును అధిక ఎత్తుకి ఎక్కినప్పుడు
ఇంక నన్ను అనుసరిస్తాని ప్రయత్నిస్తునే వుండను
నేను అతనిని చీకటిలో కోల్పోతాను
అతను భయ పడ్డాడా?

– మేపేన్స్కోన్

ఈ కవిత ఈ క్రింది ప్రశ్నల ద్వారా చేయవచ్చును.

1) రాజేష్ యొక్క ప్రత్యేకమైన స్నేమితుడు ఎవరు?

2) రాత్రి సమయములో రాజేష్ స్నేహితుడు ఎక్కడ వున్నాడు.

3) అటువంటి స్నేహితుని నీవు వదలి పెట్టగలవా?

నోట్స్

4) మీ నీడ మీరు ఏమి చేస్తే అది చేస్తుందా?

సరియైన జవాబుని టిక్ చేయండి.

1) రాజేష్ నీడ / ఛాయ ఎప్పుడు ఏర్పడును

ఎ) వర్షం అతని మీద పడినప్పుడు బి) కాంతి అతని మీద పడినప్పుడు

సి) చీకటిగా ఉన్నప్పుడు డి) పైవేవికావు

2) రాజేష్ ఛాయను ఎప్పుడు కోల్పోవును

ఎ) బీచ్‌వద్ద బి) పొలంలో సి) తోటలో 4) చీకటి సమయములో

3) తరగతిలో నటించండి.

ఎ) ఎక్కడ అనగాపైకి ఎక్కి క్రిందికి జారుట ఈ ఎక్కుడను మీరు ఏ విధంగా నటిస్తారు?

బి) నీడ కాంతి ప్రసారమునసరించి ఏ విధముగా ప్రవర్తించును అన్న విషయము నటించుము.

4) నీడ చేయు పనులను వివరించుటకు ఉపయోగించిన పదములు ఏవి?

5) నీట కృత్యములు

మీకు నీడలు ఎలా ఏర్పడుతయో తెలుసా?

కాంతి ప్రసారము ఒక వస్తువుచే అడ్డుకోబడినప్పుడు. దీనిని మీరు ప్రయత్నించి చూడండి.

1. చీకటి గదిలో ఒక గోడకు ఎదురుగా నిల్చోండి.
2. ఎవరినైన అడిగి టార్చిలైట్ యొక్క కాంతిని మీద ప్రసరింప చేయమనండి.
3. మీ నీడ గోడమీద ఏర్పడును.
4. ఇప్పుడు మీ చేతి వ్రేళ్ళతో ఆసక్తికరమైన నీడ బొమ్మలను తయారుచేయండి.



బి) మీరు మీ నీడ ఎలా వుంటుందో తెలుసుకోవాలనుకున్నారా? మీ నీడను చిత్రించండి.

1. ఒక ఖాళీ పేపరును తీసుకొని గోడకు అంటించండి.

2. గోడ ముందు నిలబడింది.

3. ఎవరినైనా అడిగి టార్చ్‌లైట్ యొక్క కాంతిని మీ మీద ప్రసరించేటట్లు చూడండి.

4. వేరొక వ్యక్తిని మీ నీడ యొక్క అవుట్‌లైను చిత్రించమని అడగండి.



**10.6.3 నాటకము**

మనము నటించవచ్చు లేదా ఏదైన నాటకము లేదా రూపకమును రచించివచ్చు అతును లేక ఆమెను గ్రౌడ్స్ ఇచ్చుట అనునది అతను / ఆమె వ్రాసిన స్క్రిప్ట్ మరియు అతను నటించవలసిన సమయమున ప్రదర్శించిన హావ భావ ప్రకటనల మీద ఆధారపడి వుండును అంతేకాక అభ్యాసకుడు తన భావాలను వివరించే సామర్థ్యం కల్గి వున్నాడా అన్న విషయమును కూడా పరిశీలించవలెను. మరియు పాఠ్యాంశము నందు ఉపయోగించిన పదము లే కాక ఏర్పడిన స్వంత పదములు ఉపయోగించి కలిగిన సామర్థ్యమును కూడా పరిగణనలోకి తీసుకొనివలెను. నాటకములోని సంభాషణలు సరళమైనవా? క్లిష్టమైనవా? ఆసక్తికరమైనవా? అన్న విషయము పరిశీలించివలెను. ముఖ్యంగా నాటకం మందిపుకుపై విషయములను పరిగణలోకి తీసుకుందురు.

**పాత్రలు :**

ఎ) రాము – గాయకుడు

బి) మాధురి – రాము యొక్క బార్య

సి) ఇరుగు పొరుగు

రాము : హర్మోనియం ముందు కూర్చుని పాటను పాడుతూ వుంటాడు.

డు, రి, మి, ఫా, సో, లా, టీ, డు

1వ పొరుగువారు : రాము భార్యతో “మాధురి మీ వారిని పాట పాడటం ఆపమని చెప్పు. నాకు ఆ పాటవింటే విపరీతమైన తలనొప్పివస్తుంది.

2వ పొరుగువారు : అతను తాను మంచి గాయకుడనని అనుకుంటాడు, కానీ, అతని పాట చాలా కర్ణకఠోరంగా వుంటుంది.

3వ పొరుగువారు : అతను చాలా ఘోరంగా పాడుతున్నాడు. అతని పాట కప్ప బెకబెక లాడినట్లుంది.

4వ పొరుగువారు : అతను తన పాట ద్వారా చలా విసుగును కల్గిస్తున్నాడు

పొరుగువారు వెళ్ళిపోయారు.

రాము : తన పాటను పాడుతూనే వుండును.

డీ, ఎడీర్, ఎ ఫి మేల్ డీర్

రే – ఎడ్రాప్ ఆఫ్ గోల్డెన్ సన్

మీ – ఎనేమ్ ఐ కాల్ మైసెల్ఫ్

మొదటి పొరుగు : మన అభ్యర్థనలన్ని చెవిటివాని ముందు శంఖం వూదినట్లున్నవి.

రెండవ పొరుగు : అతనికి మనము సరియైన గుణపాఠం చెప్పాలి

మూడవ పొరుగు : అతను మొండివాడు, కంచర గాడిద

నాల్గవ పొరుగు : అతనిపై చెప్పు విసిరెను

రాము : ఈ గ్రామములో నా ప్రతిభను ఎవ్వరు గుర్తించుట లేదు.

మాధురి : (వంటిగది నుంచి భయటకు వచ్చి) భయపడకండి మీరు పాడుతూనే వుండండి. ఆతను మీరు రెండవ చెప్పను కూడా విసిరివేయును. అప్పుడు మనవద్ద చెప్పల జత వుండును.

(1) ఏ ఇతర శీర్షికను ఈ నాటకముకు పెట్టుటకు ఇష్టపడుదురు?

(2) ఈ నాటకములోని ఏ పాత్రను మీరు ఎక్కువగా ప్రశంసిస్తారు ఎందువలన?

(3) (ఎ) రాము భార్య పేరేమి?

(బి) మాధురి రాము పాట పాడుటకు ఆనందిస్తుందా?

(4) 4వ పొరుగు వారు చెప్పను రాము మీద విసిరినచో అది అతని మొఖంనకు తగినచో వెంటనే ఏమి జరిగివుండేది? (ఈ నాటకమును పైన పేర్కొన విధముగానే పైన చెప్పిన సంఘటనతో పూర్తి చేయండి.

(5) మీరు మీ స్నేమితుడు ఆడే ఒకే రకమైన ఆటను గురించి మీ మధ్య జరిగే సంభాషనకు గురించి వ్రాయండి.

## మదింపు

(6) మీ రోజు వారి కార్యక్రమములో యాంత్రికంగా జరుగు కార్యక్రమములకు జరుగు అంతరాయములను గూర్చి వ్రాయండి. మీరు ఈ సమస్యను శాంతివంతముగా ఎలా పరిష్కరిస్తారు అను విషయమును వివరించండి.

(7) సమూహంగా ఈ నాటకంను నటించండి.

తెలివిగల భోలా:

భోలా – గ్రామస్తుడు

దియా – భోలా భార్య

బోలా పిల్లలు

డబ్బు – దొంగ

వర్ణించువాడు : ఒక రోజు భోలా పనిమీద దగ్గర గ్రామమునకు వెళ్తున్నాడు. ఆ గ్రామమునకు వెళ్ళే దారిలో ఒక అడవి వుంది. ఆడవి గుండా వెళ్తుంటే భోలాకి అకస్మాత్తుగా వినిపించుట ఒక స్వరం వినించుట వలన ఆగిపోయాడు.

డబ్బు : ఆగు, ఆగు, నేను చెప్తున్నాను నీవు ఆగకపోతే నిన్ను కాల్చివేస్తాను.

దియా : మేము చాలా బీదవారం, ఆనకు ఇవ్వటానికి మా దగ్గర ఏమీలేదు.

డబ్బు! నాన్సెన్స్! అందరూ అలానే చెప్తారు. మీ దగ్గర ఏది వుంటే అదే నాకివ్వండి లేదా మిమ్మల్నందరిని చంపుతాను.

భోలా : వద్దు, వద్దు, మిమ్మలందరిని వదిలివేయు నేను నా పర్స్‌ను నీకు ఇస్తాను.

డబ్బు: : హా! హా! హా! చూడు నేను నిన్నుఎలా బోల్తా కొట్టించానో ఈ తుపాకిలో గుండ్లే లేవు హాహాహా

భోలా : హా! హా! హా! హా హా

డబ్బు : ఏమిటి ఎందుకు నవ్వుతున్నావు? ఏమిటి? చిరాకు పుట్టించేనవ్వు.

భోలా : నేను కూడా నిన్ను అమాయకుడిని చేసాను ఈ పర్స్‌లో డబ్బులు లేవు.

డబ్బు : ఏమిటి!

భోలా : నీవను కుంటున్నావు. నీవు ఎలా తెలివి గల వాడినవి హా! హా! హా!

1) ఏ ఇతర శీర్షికను ఈ నాటికకు పెట్టవచ్చు?

2) నీవే భోలాలైనచో ఆ పరిస్థితులలో ఏమి చేసేవాడివి?

నోట్స్

3) ఎ) డబ్బు తనలో ఏమి మోస్తున్నాడు? ఎందుకు

బి) దియ దొంగతో తాము చాలా బీదవారమని ఎందుకు చెప్పింది?

4) డబ్బు భోలా ముందు కొన్ను తుపాకి గుండ్లు తీసినట్లయేతే ఏమయ్యేది ఈ నాటకమును పై పేర్కొన్న సంభాషణ రీతిలోపై సంఘటనతో పూర్తి చేయండి.

5) ఈ నాటకమును కథా రూపమున వ్రాయండి.

6) ఈ నాటకమును సమూహముతో ప్రదర్శించండి.

**మీ అభివృద్ధిని పరీక్షించుకోండి - 6**

1. అభ్యాసకుని యొక్క భాషా సామర్థ్యయము మాపనమునకు ఉపయోగించు మార్గము ఏది?

ఎ) వ్యాసాలు వ్రాయండి బి) కథలు వ్రాయుట

సి) వివృత పరీక్ష డి) ఉక్త లేఖనము

2. వివృత పరీక్షను గుర్తించి మీకు ఏమర్థమయినదో వ్రాయండి.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

3. వివృత పరీక్షాంశాలు తయారు చేయునపుడు దృష్టిలో వుంచుకోవలసిన అంశాలు ఏమిటి?

..........................................................................................

..........................................................................................

..........................................................................................

4. 5వ తరగతి పాఠ్య పుస్తకము నుంచి ఒక పాఠ్యాంశమును ఎన్నుకొని ఒక విన్నత పరీక్షను తయారు చేయండి దానిని తరగతి గదిలో ఉపయోగించి భాషాసామర్థ్యాన్ని కనుగొనండి.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

5) పిల్లలను సమూహంగా ఒక నాటకంలో ఒక అంకమును ప్రదర్శించమని, ఒక నిర్ధారణ మాపనిని వినియోగించి, వారి ఆత్మ స్థైర్యమును, భావ ప్రకటనను మాపనము చేసి వారిని ఆ ప్రకారము విభజించండి.

నోట్స్

..........................................................................................

..........................................................................................

..........................................................................................

## 10.7 సారాంశము

మనము ఈ యూనిట్‌ని చదివన తరుపరి ప్రస్తుత విద్యా పరిశ్రమ వాటి యొక్క మదింపు ప్రక్రియలలో మార్పు యొక్క ఆవశ్యకతను తెలుసుకొనవచ్చును మదింపు అనగా పాఠ్య పుస్తకములోని పాఠ్యాంశములనే కాక ఇతర విభాగాలను కూడా మదింపు చేయవలెనని అవగాహన అగును. ఇది అభినందన మరియు సామర్థ్యముల అవగాహన వాటి అభివృద్ధి విధానమును చూపించే విధానమున వుండవలెను. మదింపు ప్రక్రియ నిరంతరముగా సమావేశ కాలము మొత్తం కొనసాగుతూ అనేక వివిధములైన వివిధ రకములైన దశలను కల్గివుండవలెను. మదింపు విధి విధానములను తప్పక రికార్డు చేయవలెను మరియు అభ్యాసకులకు వారు నేర్చుకోవుటకు భిన్నమైన అంశాలపై పూర్వ విషయ జ్ఞానమును వారి యొక్క ప్రత్యేక అవసరాలను దృష్టిలో వుంచుకొని తగినన్ని అభ్యాసన అవకాశాలను కల్పించవలెను. ఈ భాగంలో ఏవో కొన్ని సూచనలు మాత్రము కింద నీయ్యబడినవి. మీ అనుభవాలు దృష్టిలో నుంచుకొని మరిన్ని సూచనలు ఇవ్వవచ్చును.

1. మదింపు అనునది సామర్థ్యములను మదింపు చేయవలెను కాని పాఠ్యాంశములను కాదు.
2. ప్రాథమిక స్థాయిలో ఖచ్చితత్వము కంటే ధారళతకు ఎక్కువ ప్రాథన్యతనివ్వవలెను.
3. వివిధ రకములైన సామర్థ్యములను మాపనము చేయుటకు వివిధ కృత్యములను నిర్వహించుట కంటే ఒక కృత్యమునుపయోగించి అనేక సామర్థ్యములను మాపనము చేయవచ్చును.
4. సమావేశ కాలమొత్తము మదింపు ప్రక్రియ కొనసాగతూ పిల్లవాని యొక్క అన్ని రకములైన నిష్పాదన సామర్థ్యములను పరిగణనలోకి తీసుకొనవలెను! వీనినే మనము నిరంతర సమగ్ర మూల్యాంకనము అంటాము.

## 10.8 సంప్రదింపు గ్రంథాలు


1. NCERT. 2009. Manual for Assessment. NCERT, New Delhi.
2. NCERT. 2008. Understanding of Reading. NCERT, New Delhi.
3. Vidya Bhawan Society. 2009. Kites Series: Books for Classes 1 to 8. New Delhi: Macmillan.

నోట్స్

## 10.9 భాగాంతపు అభ్యాసం

1. ప్రస్తుత మదింపు విధానము వలన తల్లి దండ్రుల అభ్యాసకులు ఉపాధ్యాయులుఎదుర్కొంటున్న సమస్యలను గూర్చి వ్రాయండి.

2. మదింపు ఉపాధ్యాయునకు తన బోధనాఉహ్యామునకు ప్రణాళికను తయారు చేయుటకు ఏ విధముగా ఉపయోగపడును ? స్పష్టపరుచుము.

3. ఒక విద్యార్థి యొక్క ప్రగతిని వేరొక విద్యార్థి యొక్క ప్రగతితో ఎందుకు సరిపోల్చకూడదు.

4. ప్రాథమిక స్థాయిలో ఖచ్చిత ఎక్కువ ప్రాధన్యత్వానికి లేక ధారళతకా? ఖచ్చితత్వమునకా ఇవ్వవలసినది? ఎందుకు.

5. మదింపులో ఉపయోగించు ముఖ్య అంశాలు ఏమిటి? వాటి ఏదైనా ఒక దానిని గురించి వివరముగా వివరించండి.

**నియోజనము**

- 3వ తరగతి పాఠ్య పుస్తకము నుంచి ఒక గద్యము, పద్యము, నాటకము నుంచి మదింపుకు అనుకూలమైన ప్రశ్నలను తయారు చేయుము.